సూర్య 18వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 238

శుక్రవారం | 20 జూన్ 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, జ్యేష్ఠ బహుళ నవమి ఉ. 6.34, రేవతి రా.7.13 వర్జ్యం ఉ.7.57 నుంచి 9.27 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.56 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.16 వరకు

## పరిశోధన, ఆవిష్కరణ
# మా ప్రయత్నం

● పర్యావరణ వ్యవస్థ మరింతగా పెంచడానికి కట్టుబడి ఉన్నాం ● క్యూ ఎస్ ర్యాంకింగ్స్ 2026పై ప్రధాని మోడీ స్పందన ● భారతీయ విశ్వ విద్యాలయాలు విద్యాసంస్థలకు ట్వీట్లు ● గత దశాబ్ద కాలంలో ప్రవేశపెట్టిన పరివర్తనాత్మక విద్యా సంస్కరణలకు ఈ ప్రగతి నిదర్శనం ● తన సామాజిక మాధ్యమంలో పలు ప్రశంసలతో ట్వీట్లు

*క్యూ ఎస్ వరల్డ్ యూనివర్సిటీ 2026 ర్యాంకింగ్స్‌లో భారతదేశం పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు, ఇది విద్యకు సానుకూల వార్తలను తీసుకువస్తుందని మరియు ప్రభుత్వం యువతకు ప్రయోజనాలను అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు.*



6లో

## క్రొయేషియా ప్రధానికి
# మోడీ అరుదైన గిఫ్ట్



6లో

● రాజస్థాన్ వెండి కొవ్వొత్తి స్టాండ్ బహుకరణ
● ఇజ్రాయేల్ నుంచి భారతీయుల తరలింపుకు సహకరిస్తామన్న ఈజిప్ట్

## నష్టాల్లో స్టాక్
# మార్కెట్లు



5లో

● దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాలు ● ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల ప్రభావం ● యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను మార్చకపోవడం మరో కారణం ● డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై ఆందోళనలు కూడా తోడు

## నడా కేంద్రంగా
# భారత్‌పై ఉగ్ర కుట్రలు



● కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్తా జా నివేది ● హింసాత్మక కార్యకలాపాలు, నిధుల సేకరణ, ప్రణాళికలు రచిస్తున్నారని వెల్ల ● భారతదేశం ఎప్పటినుంచో లేవనెత్తుతున్న ఆందోళనలను ధృవీకరిస్తున్న పాక్

## ఎయిర్ ఇండియా అంతర్జాతీయ
# సర్వీసులు తగ్గింపు

### అహ్మదాబాద్ ఘటనపై ఎయిర్ఇండియా క్షమాపణలు

జులై మధ్య వరకు అంతర్జాతీయ విమాన సర్వీసులను 15 శాతం తగ్గించనున్నట్లు ఎయిరిండియా వెల్లడించింది. ఈ వైడ్బాడీ బోయింగ్ 777 విమానాల్లో మరింతగా తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొంది.



6లో

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గు పడే
# రోజు రానుంది

● అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేదు
● మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తక ఆవిష్కరణ
● కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

*విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు.*

వివరాలు-6లో



## జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా సొమ్ము నిజమే

### ముగ్గురు న్యాయమూర్తుల విచారణ కమిటీ నివేదిక

6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# బనకచర్లను అడ్డుకోండి

● తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన ● జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ ● గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి ● పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి ● ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం ● జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి

*తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్ను తిరస్కరించాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.*



2లో

## యోగా దినోత్సవ
# ఏర్పాట్లు పరిశీలన



*అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో జూన్ 20న ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్న నేపథ్యంలో, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఎల్బీ స్టేడియాన్ని సందర్శించి,*

వివరాలు-2లో

## తెలంగాణ రైజింగ్ విజన్
# అత్యుత్తమం

● టోనీ బ్లెయిర్ ప్రశంస ● రైతులు, యువత, మహిళల అభివృద్ధే ముఖ్య లక్ష్యం ● మానవ అభివృద్ధికి ప్రాధాన్యం : సీఎం రేవంత్ ● టోనీ బ్లెయిర్‌తో గంటపాటు చర్చలు ● ఉద్దేశ పత్రం మార్పిడి పరస్పర సహకారానికి ప్రాతిపదిక



వివరాలు-3లో

## అంతా ఇంతే!




మళ్లీ రింగు తిప్పుతారేమో సార్

# రికార్డు వేగంతో రైతు భరోసా..



3లో

● నాలుగు రోజుల్లోనే రూ.6405 కోట్లు.. ● 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది.

# కమిషన్ త్వరగా పూర్తి చేయాలి

● అవినీతి నిగ్గు తేల్చాలి ● బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది ● బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

వివరాలు-2లో



## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి
# రాహుల్ జన్మదిన వేడుకలు



2లో

*మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజాభవన్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుభకాంక్షల వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఖైరతాబాద్ జోన్కు చెందిన జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులతో కలసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనడం విశేషంగా నిలిచింది. వారి వెంట రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ సీనియర్ నాయకుడు డాక్టర్ పి. వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.*

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
# ఇవ్వాల్సిందే

● బీసీ బిల్లుకు న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
● జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్

*త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రులు శాసనసభ సభ్యులు ప్రకటనలు జారీ చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఒక సంవత్సరం నుంచి వాయిదా పడుతున్న ఎన్నికల ఈ సమస్య తేల్చకుండా ఎలా చేస్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రశ్నించారు.*



7లో

సూర్య
హైదరాబాద్
శుక్రవారం
20 జూన్ 2025





# వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న సాంకేతికతను, ముఖ్యంగా ఏఐ వినియోగాన్ని వ్యవసాయరంగానికి అన్వయించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. నెదర్లాండ్స్ చెందిన సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో సమావేశమై రైతులకు తక్షణ సమాచార సహకారం, మొబైల్ కెమెరా ద్వారా చీడపీడల గుర్తింపు వంటి సాంకేతికతను రాష్ట్రంలో ప్రవేశపెట్టే అవకాశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సూచనలతో వ్యవసాయశాఖ అధికారులు అధ్యయనానికి దిగారు. ఈ భేటీలో శాఖ ముఖ్యకార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు. మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణకు గాను రూ.104 కోట్లతో కార్యాచరణను ప్రారంభించాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన పరికరాలను నియోజకవర్గాల వారీగా సరఫరా చేయాలని సూచించడంతో పాటు, మహిళ సంఘాలకు నమో డ్రోన్ దీదీ పథకం కింద 381 డ్రోన్లను అందజేయనున్నట్టు వెల్లడించారు. రాష్ట్రానికి కేంద్రం అందజేసే ఎరువుల వివరాలపై సమీక్ష నిర్వహించి, అవసరమైన నిల్వలను జూలై వరకూ కల్పించామని, ఆగస్టు అవసరాలను తీర్చేందుకు ఇప్పటికే చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర మంత్రికి లేఖ రాసిన విషయాన్ని గుర్తు చేశారు. పొద్దుతిరుగుడు, జొన్న కొనుగోలు, చెల్లింపుల విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని స్థాయిలో పనిచేస్తోందని వివరించారు. ఈ ఏడాది 1.55 లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలను మార్క్‌ఫెడ్ సేకరించగా, ఇందులో 91 వేల మెట్రిక్ టన్నులకు గాను రూ.302 కోట్లు రైతులకు చెల్లించారని, అదే విధంగా 4,333 టన్నుల పొద్దుతిరుగుడు కొనుగోలు చేసి రూ.31 కోట్లు రైతులకు చెల్లించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గరిష్ఠంగా 35 వేల మెట్రిక్ టన్నుల జొన్నలే కొనుగోలు కాగా, ప్రస్తుత ప్రభుత్వం మూడింతలు అధికంగా సేకరించిందని పేర్కొన్నారు. రేపు హైదరాబాద్‌లో జరగనున్న వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్ దక్షిణ ప్రాంతీయ సమావేశంలో పాల్గొననున్న ప్రభుత్వ ప్రతినిధులు, రైతులు మద్దతు ధరలు పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

# బనకచర్లను అడ్డుకోండి

● తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన ● జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్ ● గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్వోసీ ఇవ్వండి ● పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండి ● మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించండి ● ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానంపై చర్చకు సిద్ధం.. ● జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినతి ● రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టీకరణ...



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్ను తిరస్కరించాలని జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్లో జల్శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు.

గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతర్జాతీయ యోగా దినోత్సవం-2025 ను పురస్కరించుకుని ఎల్బీ స్టేడియంలో ఉక్కు బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో జూన్ 20న ఉదయం 5:30 గంటలకు ప్రారంభమయ్యే 24 గంటల కౌంట్డౌన్ వేడుకలకు భారీ ఏర్పాట్లు సాగుతున్న నేపథ్యంలో, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఎల్బీ స్టేడియాన్ని సందర్శించి, ఏర్పాట్లను సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణ, భద్రత, బహిరంగ సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై అవసరమైన సూచనలు చేశారు.

### ఘనంగా గాంధీ భవన్‌లో

## రాహుల్ జన్మదిన వేడుకలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గాంధీ భవన్ ప్రాంగణం బుధవారం ఉదయం నుంచే రాహుల్ గాంధీ జన్మదినోత్సవ శుభాకాంక్షలతో సందడి చేసింది. రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రాహుల్ గాంధీ కటౌట్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాబోయే తరాలకు రాహుల్ గాంధీ దిక్సూచి లాంటి నేత అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కులగణనకు గెజిట్ విడుదల చేయడానికి కారణం రాహుల్ గాంధీ పోరాటమేనన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కులగణన చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనేక మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ప్రభుత్వ సొమ్ముతో భోజనం చేసి అబద్ధపు హామీలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రి గ్రామంలో ప్రభుత్వ సొమ్ముతో భోజనం చేసి, గ్రామస్తులకు అబద్ధపు హామీలు ఇచ్చి, తన స్వార్ధ రాజకీయంతో గ్రామస్తులు అందరిని మోసం చేసి వాసాలమర్రిని ఆగం ఆగం చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రికి ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గతంలో మాజీ సీఎం కేసీఆర్ తో కలిసి భోజనం చేసిన ఆకుల ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి మొదటి ప్రొసీడింగ్ పత్రాన్ని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఆమెకు ఇంటిని నిర్మించుకోవడానికి లక్ష రూపాయలను స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 6న సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ దత్తత తీసుకుని ఆగం చేసిన వాసాలమర్రిని అభివృద్ధి చేద్దామని రేవంత్ రెడ్డి చెప్పినట్టు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే వాసాలమర్రి గ్రామంలో పేదోడి చిరకాల కోరిక అయిన సొంతింటి కల సాకారం చేశామన్నారు. కేసీఆర్ ఆగం చేసిన వాసాలమర్రిని రేవంత్ ఆదుకుంటున్నాడని చెప్పారు. ఆగవ్వకు అన్నం పెట్టి వాసాలమర్రిని రోల్ మోడల్ గా చేస్తా అని కేసీఆర్ మాటిచ్చి ఆగం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మలు చూపించుకుని ఓట్లు వేయించుకున్నాడే తప్ప ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ రూ. 8.19 లక్షల కోట్లు అప్పు చేశాడని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రూ. 6500 కోట్లు అసలు, వడ్డీ కడుతుందని చెప్పారు. ఆర్థిక భారం మీద పడుతున్న భరిస్తూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ పోతున్నామన్నారు. గ్యాస్, కరెంటు, ఉచిత ఆర్టీసీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, పేదోడికి సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఎందుకు ఇవన్నీ చేయలేకపోయాడని ప్రశ్నించారు. ఇందిరమ్మ ప్రభుత్వమంటేనే ఇందిరమ్మ ఇండ్లని, పేదోడి కలను నిజం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామన్నారు. రూ.22 వేల 500 కోట్లతో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా పేదోడి కలను నెరవేర్చుతున్నామని చెప్పారు. ధరణితో ఇబ్బంది పడ్డ రైతులను ఆదుకోవడం కోసం భూభారతి చట్టం తెచ్చామని అన్నారు. ధరణి తెచ్చిన కేసీఆర్ భూములను ఖతం చేసిండని చెప్పారు. భూసమస్యల పరిష్కారం కోసం అధికారులే ఊర్లలోకి వచ్చి సమస్యలు తీర్చుతున్నామని, భూభారతి చట్టం ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తుందన్నారు. ఆగస్టు లోపు భూసమస్యలు మొత్తం పరిష్కరిస్తామని, పేదోడి కష్టాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని, ఆలస్యమైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. తప్పును ఒప్పుగా.. ఒప్పును తప్పుగా చేసి పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన కేసీఆర్.. మళ్లీ ప్రజలకు నమ్మించి మోసం చేయడానికి పన్నాగాలు పన్నుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో సర్వేయర్ల వ్యవస్థను భలోపేతం చేయడానికి లైసెన్స్ డ్ ఆరు వెల సర్వేయర్లను తీసుకువస్తున్నామన్నారు.

**కేసీఆర్ వల్లకాడు చేసిన వాసాలమర్రిని బాగు చేస్తాం.. బీర్ల అయిలయ్య**

కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రిని ఆయన వల్లకాడు చేశాడని, ఆ గ్రామాన్ని బాగు చేస్తామని బీర్ల అయిలయ్య అన్నారు. వాసాలమర్రి ప్రజలకు కేసీఆర్ చేసిన గాయాలకు సీఎం రేవంత్ రెడ్డి అయింట్ మెంట్ పెడుతున్నారని, ఫాం హౌస్ కు రోడ్డు కోసం వాసాలమర్రిని కేసీఆర్ వల్లకాడు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. వాసాలమర్రి మాదిరిగానే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేశాడని, వాసాలమర్రిని ఆదుకుంటానని తిర్మలాపూర్ కు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇవాళ నిజం చేశాడని చెప్పారు. కేసీఆర్ తెచ్చిన ధరణితో రైతులు ఆగమయ్యారని, అందుకే భూభారతి చట్టాన్ని తెచ్చి రైతులకు చుట్టంగా మార్చిన ఘనుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. వాసాలమర్రికి వచ్చిన కేసీఆర్ ఆకుల ఆగవ్వను ఆగం చేశాడని, ఫాం హౌస్ కు వాసాలమర్రి మీది నుంచే వెళ్తున్న కేసీఆర్ ఎందుకు వాసాలమర్రి వైపు చూడట్లేదని అన్నారు. వాసాలమర్రిలో 450 మందికి ఇండ్ల పట్టాలిచ్చిన కేసీఆర్ ఒక్క ఇల్లు కూడా ఎందుకు కట్టలేదని, కేసీఆర్ పేపర్లకే పరిమితం అయితే రేవంత్ పని చేసి చూపిస్తున్నడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల తరపున కొట్లాడకుండా బీఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించినా బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు రాలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేతగాక శవ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ డెవల్ప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ బండ్రు శోభారాణి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎమ్మార్వో దేశ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కమీషన్ త్వరగా పూర్తి చేయాలి

● అవినీతి నిగ్గు తేల్చాలి ● బీజేపీ అయితే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తుంది ● బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి ప్రాజెక్టు కట్టడానికి వ్యతిరేకం భారతీయ జనతా పార్టీ వ్యతిరేకం కాదని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు.ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నాం అని అన్నారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఎంపీ ఈటల రాజేందర్ సమాధానం ఇచ్చారు. క్యాబినెట్ ఆమోదం లేకుండా ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతుందా. ఆధారాలు అన్నీ ఇస్తాం. బట్ట కాల్చి మీద వేస్తున్నారు.ప్రతి నిర్ణయం క్యాబినెట్ రాటిఫికేషన్ జరుగుతుంది.కాళేశ్వరం అన్ని డాక్యుమెంట్స్ మీకు పంపిస్తా అని స్పష్టం చేశారు. మీ డిపార్ట్మెంటో ఏ నిర్ణయం తీసుకోవాలి అనుకున్నా క్యాబినెట్ లో పెట్టండి అని కెసిఆర్ చెప్పే వారు ఇది నిజం కాదంటే తాను దేనికైనా సిద్ధం అని ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మించడం, అవినీతి వేరువేరుగా చూడాలి. ప్రాజెక్ట్ నిర్మించాలి కానీ వాటిని అడ్డం పెట్టుకొని సంపాదించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుంది. తెలంగాణ ఉద్యమం నీళ్ల నిధులు నియామకాల కోసం సాగింది. నేను జైళ్లకు పోయిన, నా రక్తం చిందిది, పెట్రోల్ మంటల్లో యువత కాలిపోయింది. ఫలితంగా వచ్చిన తెలంగాణలో ప్రాజెక్ట్ కట్టాలా వద్దా ? అనేక ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే మొదలు పెట్టారు కానీ పూర్తిచేయలేదు. జలయజ్ఞంలో ప్రాణహిత చేవెళ్ల 5 ఏళ్లలో పూర్తి చేసే ప్రాజెక్ట్ నా కదా ? ఎందుకు చేయలేదు. బిజెపి ప్రాజెక్టు కట్టడానికి వ్యతిరేకం కాదు. అధికారం అడ్డం పెట్టుకొని టెండర్ లేకుండా పనులు పంచుకోవడం తప్పు.ఎటిఎంగా మార్చుకున్న కల్చర్ ను తప్పు పడుతున్నాం. దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకో కుంగి పిల్లర్లు రిపేరు చేసి నీళ్లు ఇవ్వు. అవినీతి చేసిన వారిని వదలపెట్టవద్దు. బణకచర్లలో కూడా నన్ను బంధనం చేయాలని చూస్తున్నారు.పోతిరెడ్డి పేరుతో అన్యాయంగా మన నీళ్లను తీసుకుని పోతుంటే దుర్మార్గం అని చెప్పి పులిబిడ్డలా కొట్లాడింది నేను. రాజశేఖర్ రెడ్డితో కొట్లాడి జెండాకు ఎక్కింది నేను. అవి ఎక్కడికీ పోవు.. ఇప్పుడు బదనం చేయాలని చూస్తే ప్రజలు నమ్మరని అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్న ఉప ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజాభవన్లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శుభకాంక్షల వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో ఖైరతాబాద్ జోన్కు చెందిన జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులతో కలసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొనడం విశేషంగా నిలిచింది. వారి వెంట రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ సీనియర్ నాయకుడు డాక్టర్ పి. వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన కేక్ను కార్మికులతో కలిసి కట్ చేసి వారిని గౌరవించడమే కాకుండా, స్వయంగా కేక్ను తినిపించడం మానవీయతకు నిదర్శనంగా నిలిచింది. అనంతరం ఉప ముఖ్యమంత్రి కార్మికులతో కలసి వసహపంక్తిలో భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

వీధులు శుభ్రం చేసే చేతులే దేశవు నాయకుడికి ఆశీర్వాదాల వర్షం కురిపించాయి. రాహుల్ గాంధీ దేశానికి తమ తాత ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్ గాంధీల మాదిరిగా సేవలందించాలని కోరుతూ కార్మికులు తన్మయతతో ఆశీస్సులు పలికారు.

# గోసంరక్షణ విషయంలో సీఎం నిర్ణయానికి స్వాగతం

● కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణలో చూపించాలి ● గోసంరక్షణకు విరివిగా నిధులు కేటాయించాలి ● నాగపూర్ లో గల దేవులపార్ గోవిజ్ఞాన కేంద్రాన్ని అధికారుల బృందం సందర్శించాలి ● విశ్వహిందూ పరిషత్ డిమాండ్ మేరకు వేములవాడ గోశాలకు 100 ఎకరాలు కేటాయించడం శుభ పరిణామం ● ప్రఖ్యాతిగాంచిన ప్రతి దేవాలయానికి గోశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి ● విశ్వ హిందూ పరిషత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: భారతీయ సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం గుర్తిస్తూ.. హిందువుల మనోభావాలను గౌరవిస్తూ..గో సంరక్షణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని విశ్వహిందూ పరిషత్ స్వాగతిస్తోంది. గో సంపతి కాపాడేందుకు, గో సంరక్షణకు ఎంత ఖర్చైనా వెనకాడేది లేదని సీఎం పేర్కొనడంతో హర్షం వ్యక్తం చేసింది. విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష విభాగం ప్రాంత ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న, సహ ప్రముఖ్ రమేష్ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గో సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. అందుకు తగ్గ విధివిధానాలను రూపొందించేందుకు ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించడం గొప్ప విషయం అన్నారు. అయితే ఇది మాటలకే పరిమితం కాకుండా ఆచరణ రూపం దాల్చాలని సూచించారు. గో సంరక్షణ కోసం పరితపిస్తున్న గో ప్రేమికులతో రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం కావాలన్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గోసంరక్షణ ప్రక్రియను అధ్యయనం చేయాలని సూచించారు. ముఖ్యంగా మహారాష్ట్రలోని నాగపూర్ లో గల దేవులపారులోని గో విజ్ఞాన కేంద్రం సందర్శించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రఖ్యాతిగాంచిన వేములవాడ రాజన్న గోశాలకు వంద ఎకరాలు కేటాయించాలని ఇటీవల విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసిందని.. ఆ డిమాండ్ ఆధారంగా ముఖ్యమంత్రి 100 ఎకరాలు తగ్గకుండా వేములవాడ గోశాలకు స్థలం కేటాయించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. అదేవిధంగా కేవలం బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ప్రతినిత్యం గోరక్ష చట్టాలు అమలు చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదే విషయంలో ఇటీవల తాము రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిని కలిసి గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, అగ్రికల్చర్ యూనివర్సిటీ లో ప్రత్యేకంగా నాలుగు అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా ఏర్పాటు చేసే గోషాలలకు విరివిగా నిధులు కేటాయించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దేవాలయాల భూముల్లో గోశాలలో ఏర్పాటు చేసేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి మండల, తాలూకా, జిల్లా స్థాయిలలో పేరు మోసిన దేవాలయాలు ఉన్నాయని.. వాటికి అనుసంధానంగా గోశాలలను నిర్మించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గో ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తే.. కుటీర పరిశ్రమ, గ్రామీణ రైతాంగం ఆర్థికంగా నిలబడతారని సూచించారు. వ్యవసాయానికి, గ్రామీణ భారతానికి గోవు వెన్నెముకని.. అదేవిధంగా హిందువుల ఆరాధ్య దైవం అని అన్నారు. గోవును కాపాడడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు.

### ఆర్టీసీ తొలి ఉమెన్ డ్రైవర్ సరిత

## ఎంతోమందికి ఆదర్శం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్గా చేరిన సరిత, ఈ దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గురువారం డ్రైవర్ సరిత, మంత్రి సురేఖను వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని మంత్రి అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించగా, ఆమె మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఆన్ లైన్ బాలికల అశ్లీల నేరాల్లో 15 మంది అరెస్ట్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించిన షీల్డ్ 2025 సైబర్ భద్రతా మహాసభలోనే జనవరి 2025లో ఏర్పాటు చేసిన తెలంగాణ సైబర్ భద్రతా విభాగంలోని బాలల రక్షణ విభాగం ఏర్పాటు చేసిన ప్రత్యేక దళం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బాలికల అశ్లీల చిత్రాలను ఇంటర్నెట్ ద్వారా పంచుతున్న పాత నేరస్తులపై జూన్ 18న ఉదయం నుంచే భారీ స్థాయిలో ఆకస్మిక దాడులు జరిపి ఒకరోజులో 15మందిని అరెస్ట్ చేయగా ఈ దాడుల్లో 57 సైబర్ టిప్లైన్ ఫిర్యాదుల ఆధారంగా 34 కేసులు నమోదు చేసి బాలికల అశ్లీల చిత్రాలను డిజిటల్ద్వారా ప్రసారం చేయడంలో పాల్గొన్న 15 మంది సాంకేతిక ఆధారాలతో పాటు వారి ఇంటి వద్ద భద్రపరచిన ఎల్క్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వెల్లడించింది. వీరు గతంలోనూ ఇటువంటి చర్యలకు పాల్పడినవారిగా గుర్తించబడగా చిన్నారులకు వ్యతిరేకంగా నిర్వహించే అంతర్జాల నేరాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారుల చురుకైన నిఘా, సాంకేతిక విశ్లేషణ, నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్ప్లోయిటెడ్ చిల్డ్రన్ వంటి జాతీయ-అంతర్జాతీయ సంస్థల సహకారంతో కీలక సమాచారాన్ని సేకరించి ఓ రోజు వ్యవధిలో హైదరాబాదు, యాదాద్రి, కరీంనగర్, జగిత్యాల, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో అరెస్టులు జరగగా వీరంతా పని వర్గాలు, మధ్యతరగతికి చెందినవారిగా, వీరి చేతుల్లో ఉన్న అశ్లీల చిత్రాల్లో 6 నుంచి 14 ఏళ్ల బాలికలవి గా ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది ఈ ఆపరేషన్ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోడైరెక్టర్ శిఖా గోయల్ ఐపీఎస్ నేతృత్వంలో ఎస్పీ హర్షవర్ధన్ ఐపీఎస్, డీఎస్పీలు ఎన్. వాసు, కె.వి. సూర్యప్రకాశ్, కె.వి.ఎం. ప్రసాద్, వై. వెంకటేశ్వర్లు, నర్సింహారెడ్డి తదితర అధికారులు ఈ ఆపరేషన్ను సమర్థంగా నిర్వహించారు.అరెస్టైన నిందితులు మిర్ జాకిర్ మోహియుద్దీన్ అలీఖాన్ (24) చార్మినార్, ప్రసాద్ కుమార్ (30) సికింద్రాబాద్, సయ్యద్ ఫహీమ్ముద్దీన్ (23) చార్మినార్, గురమ్మ మహేష్ (23) అత్తమకూరు, మొహమ్మద్ బసీర్ అహ్మద్ ఖురేషీ (25) మల్లేపల్లి, షేక్ అమీర్ (29) ఆర్మూర్, సిల్మల మార్టిన్ (25) న్యావండి, పలంచా సందీప్ (31) ధర్పల్లి, బత్తుల అంజనేయులు (50) మణకొండూరు, ఏ. సిబా దోరా (29) గంగాధర, మొహమ్మద్ జలాల్ఉద్దీన్ (28) కరీంనగర్, ఇమ్రాన్ మొహమ్మద్ (30) హనుమకొండ, సిద్ధార్థ (19) కోరుట్ల, ఎర్రోలా శివ (20) సరూర్ నగర్, ఆబేద్ ఆలం ఖాన్ (19) కుత్బుల్లాపూర్.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం పరికిపండ్ల నరహరి ఐఎఎస్ తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థంగా బసంత్ నగర్లో జూన్ 19న వాలీబాల్ టోర్నమెంట్ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధు, మాజీ ఎమ్మెల్యే కొరుకంటి చందర్, బీఆర్ఎస్ నాయకులు కౌశిక్ హరి, బీజేపీ నాయకురాలు కందుల సంధ్య రాణి, బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా, అల్ట్రా టెక్ ప్లాంట్ హెడ్ శ్రీనివాస్ రెడ్డి, ఏవిపి హెచ్ ఆర్ పార్థసారథి అతిథులుగా పాల్గొనీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

### పరికిపండ్ల సత్యనారాయణ స్మారక వాలీబాల్ పోటీల ప్రారంభం

వారు యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.
మూడు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్లో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల నుండి వాలీబాల్ జట్లు పాల్గొంటున్నాయి. క్రీడల ప్రోత్సాహం కోసం ఈ పోటీలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని నిర్వాహకులు తెలియజేశారు. పోటీలో పాల్గొంటున్న ప్రతి జట్టుకూ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములవ్వాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ రమేశ్ బాబు , అడిషనల్ సీఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, డిప్యూటీ సీఈఓ కీర్తి నాగార్జున, ఫౌండేషన్ సభ్యులు పరికిపండ్ల రాము, పరికిపండ్ల లక్ష్మణ్,వుప్పాల దయానంద్, రామస్వామి,సోము శ్రీనివాస్, జాగిరి శ్రీకాంత్, కన్నం వెంకటేష్ టోర్నమెంట్ నిర్వహకులు కమలాకర్ రెడ్డి, రాజయ్య మరియు తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్,పెద్దపల్లి వాలీబాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ అత్యుత్తమం

● టోనీ బ్లెయిర్ ప్రశంస ● రైతులు, యువత, మహిళల అభివృద్ధే ముఖ్య లక్ష్యం
● మానవ అభివృద్ధికి ప్రాధాన్యం : సీఎం రేవంత్ ● టోనీ బ్లెయిర్తో గంటపాటు చర్చలు
● ఉద్దేశ పత్రం మార్పిడి పరస్పర సహకారానికి ప్రాతిపదిక

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అభివృద్ధి దిశగా సిద్ధం చేస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళిక అద్భుతంగా ఉందని యూకే మాజీ ప్రధానమంత్రి టోనీ బ్లెయిర్ ప్రశంసలు కురిపించారు. సామాజిక, ఆర్థిక రంగాల్లో సమగ్ర అభివృద్ధికి గల స్పష్టమైన దృక్పథంతో సీఎం ఏ. రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని కొనియాడారు.
భారత పర్యటనలో ఉన్న టోనీ బ్లెయిర్తో గురువారం ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రైతులు, యువత, మహిళలు తదితర వర్గాల అభివృద్ధిపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సీఎం వివరించారు. మానవాభివృద్ధి సూచికల్లో రాష్ట్రాన్ని ముందుకు నడిపించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.
పట్టణాలు, పట్టణ శివార్లు, గ్రామీణ ప్రాంతాలవారీగా సుసూక్ష్మ ప్రణాళిక రూపొందించి అమలు చేయనున్నట్లు వెల్లడించారు. వచ్చే డిసెంబర్ 9న రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవంలో ఈ తెలంగాణ రైజింగ్ 2047 విజన్ను ప్రజలకు అధికారికంగా వెల్లడించనున్నట్లు చెప్పారు.
టోనీ బ్లెయిర్ స్థాపించిన టోనీ బ్లెయిర్ గ్లోబల్ చేంజ్ సంస్థ (టీబీఐజీసీ) రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఉత్సాహం చూపింది. భారత్ ఫ్యూచర్ సిటీ, యువ భారత నైపుణ్య విశ్వవిద్యాలయం, యువ భారత క్రీడల విశ్వవిద్యాలయం వంటి ప్రతిపాదనలపై బ్లెయిర్ ఆసక్తిని వ్యక్తం చేశారు.
ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లురవి, రఘువీర్ రెడ్డి, ప్రత్యేక కార్యదర్శి ఏ.పి.జితేందర్ రెడ్డి, పెట్టుబడుల శాఖ సీఈవో జయేశ్ రంజన్, పారిశ్రామిక శాఖ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, టీబీఐజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశానంతరం తెలంగాణ ప్రభుత్వంటీబీఐజీసీ మధ్య



ఉద్దేశపత్రం పరస్పర మార్పిడి జరిగింది. ఈ విధంగా రాష్ట్రం సుస్థిర అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు వేసింది.

### హైదరాబాద్ మెట్రో ఫేజ్కు కేంద్ర అనుమతులు మంజూరు
## చేయాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

నగర అభివృద్ధికి మెట్రో విస్తరణ కీలకమని
ఢిల్లీలో కేంద్ర మంత్రి ఖట్టర్ను కోరిన సీఎం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మెట్రో ఫేజ్– ప్రాజెక్టుకు కేంద్రం తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్లాల్ ఖట్టర్కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలోని మంత్రి నివాసంలో ఆయనను కలిసిన ముఖ్యమంత్రి, 76.4 కి.మీ. పొడవైన మెట్రో విస్తరణ ప్రాజెక్టు హైదరాబాద్ నగర భవిష్యత్కు కీలకమని వివరించారు.
రూ.24,269 కోట్ల అంచనాతో ఉద్దేశించిన ఈ ప్రాజెక్టును కేంద్రంతో కలిసి ఉమ్మడి ప్రాజెక్టుగా అమలు చేయడానికి తెలంగాణ సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఫేజ్–ప్రారంభమైతే రాకపోకలు వేగంగా సాగుతాయని, ట్రాఫిక్ భారాన్ని తగ్గించడంతో పాటు సుస్థిరాభివృద్ధికి దోహదపడుతుందని ఖట్టర్ దృష్టికి తెచ్చారు.
కేంద్ర పట్టణ శాఖ సూచనల మేరకు ప్రాజెక్టు డీపీఆర్లో అవసరమైన సవరణలు చేసి మళ్లీ సమర్పించినట్లు సీఎం తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించి ఇతర శాఖల నుంచి అనుమతులు ఇప్పించాలని కూడా కోరారు. ఈ భేటీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి, మెట్రో ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్పై కొండా మురళి కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్ష గట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని కొండా మురళి హామీ ఇచ్చారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయకులను చంపుతోందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఆరోపించారు.
ఆపరేషన్ కగార్ని నిలిపివేయాలని కోరారు. ఓ బీసీ ఉద్యమకారుడిని ఎన్కౌంటర్ చేయడం బాధాకరమని అన్నారు. ఆపరేషన్ కగార్ని నిలిపివేయాలని ఆందోళనలు చేస్తామంటే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇవాళ(గురువారం) వరంగల్ జిల్లాలోని పోచమ్మ మైదాన్ జంక్షన్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేశారు. అనంతరం కొండా మురళి మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు.
తాను ఉన్నంత వరకు కార్యకర్తలను కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీసీ నాయకుడిని అయినందుకే తనపై కక్షగట్టి అసత్య ప్రచారాలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరకాల నియోజకవర్గంలో త్వరలోనే కొండా సుస్మిత పటేల్ రంగ ప్రవేశం చేస్తారని తెలిపారు. కొండా సురేఖ మంత్రి పదవి పోతుందని కొంతమంది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కొండా సురేఖ మంత్రి పదవి ఎక్కడికి పోదని స్పష్టం చేశారు. తమ వెంట సీఎం రేవంతడ్డి, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్గాంధీ, సోనియాగాంధీ ఉన్నారని కొండా మురళి పేర్కొన్నారు.

### బీసీ జెండాల ఆవిష్కరణకు
## పార్టీలకతీతంగా మద్దతు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ ఉద్యమంలో భాగంగా అన్ని రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలు కలిసి వస్తున్నారు. మన ఆలోచన సాధన సమితి (మాస్) బీసీ ఉద్యమ నేపథ్యానికి మరింత బలోపేతం చేయడానికి ప్రారంభించారు. సామాజిక కార్యక్రమాల్లో ప్రజలకు సేవలు అందిస్తూ విద్యావేత్తగా ఎంతో మందికి నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి కృషిచేసిన కటకం నర్సింగ రావు మన ఆలోచన సాధన సమితిని ప్రారంభించారు. ఇప్పటి నుండి గ్రామస్థాయిలో బీసీ ఉద్యమం బలోపేతం అయితే పట్టణాల్లో సైతం బలోపేతమవుతుందన్న ఉద్దేశంతో నిరంతరం గ్రామాల్లో పర్యటించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ఒకేరోజు 137 గ్రామాల్లో జండా కార్యక్రమాన్ని చేపట్టగా గ్రామంలో పార్టీలకతీతంగా బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలన్న సదుద్దేశంతో మన ఆలోచన సాధన సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గతంలో మరెన్నో లేని విధంగా తెలంగాణ ఉద్యమంలో పార్టీలకతీతంగా పాల్గొన్న విషయం విధితమే.మన ఆలోచన సాధన సమితి గ్రామం నుండి ఇద్దరు చొప్పున ఇద్దరు మరో నలుగురు ఆ నలుగురు మరో ఎనిమిది మంది ఆ ఎనిమిది మంది మరో పదహారు మంది అనే విధంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఊహించిన స్థాయి కంటే ప్రజల నుండి స్పందన రావడంతో భవిష్యత్తులో బీసీ ఉద్యమానికి మన ఆలోచన సాధన సమితి దిక్సూచిగా మారింది.

# రికార్డు వేగంతో రైతు భరోసా..

● నాలుగు రోజుల్లోనే రూ.6405 కోట్లు.. ● 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వానాకాలం పంటల పెట్టుబడి సాయంగా అందిస్తున్న రైతు భరోసాను రికార్డు వేగంతో పంపిణీ చేస్తోంది. కేవలం తొమ్మిది రోజుల్లో రూ. 9 వేల కోట్లు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మేరకు ఆర్థిక శాఖ ఏ రోజుకారోజు నిధులను విడుదల చేస్తుంది. వ్యవసాయ శాఖ అందించిన జాబితాల ప్రకారం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది. అయితే, 16వ తేదీన రైతు నేస్తం వేదికగా స్వయంగా సీఎం రైతు భరోసా చెల్లింపులను ప్రారంభించారు. నాలుగు రోజుల్లోనే రికార్డు వేగంతో 6,405 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ప్రకటించింది. గురువారం సాయంత్రం నాటి వరకు రాష్ట్రంలో ఐదు ఎకరాల్లోపు భూములున్న రైతులందరి ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమయ్యాయి.
ఇక, ఇప్పటి వరకు మొత్తం 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమైనట్లు వ్యవసాయ శాఖ ప్రకటించింది. మొత్తం ఒక కోటి ఆరు లక్షల (1.06 కోట్లు) ఎకరాల భూములకు పెట్టుబడి సాయం అందింది. ఒక ఎకరంలోపు 24.22 లక్షల మంది రైతులు, రెండెకరాల లోపు 17.02 లక్షల మంది, మూడు ఎకరాల లోపు 10.45 లక్షల మంది, 4 ఎకరాల లోపు 6.33 లక్షల మంది, 5 ఎకరాల లోపు 4.43 లక్షల మంది ఇప్పటి వరకు రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి పొందారు. వానాకాలం



పంటలకు సరైన అదునులో ఎకరానికి రూ.6 వేల చొప్పున పెట్టుబడి సాయం తమ ఖాతాల్లో జమ కావటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా నిధులను వేగంగా చెల్లింపులు చేస్తున్న తీరు కొత్త రికార్డు నెలకొల్పింది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్..

● ఈ ఏడాది ఇంజనీరింగ్ కాలేజీల్లో ఫీజుల పెంపు లేనట్లే..! ● పాత ఫీజులనే కొనసాగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం..
● కాలేజీల్లో వసతుల అధ్యయనానికి సబ్ కమిటీ వేయాలని ఏఎఫ్ఆర్సి నిర్ణయం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఈ విద్యా సంవత్సరం 202-26 ఇంజనీరింగ్ కాలేజ్ ల ఫీజు పెంపు లేనట్టే.. పాత ఫీజులనే కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఫీజుల పెంపు విషయంలో కాలేజీలు ఇచ్చిన రిపోర్టులు, కాలేజీల్లో ఉన్న వసతులై అధ్యయనం చేసేందుకు సబ్ కమిటీ వేయాలని ఏ ఎఫ్ ఆర్ సి నిర్ణయం తీసుకుంది. గతంలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఇచ్చిన రిపోర్టును స్టడీ చేయాలని ప్లాన్ చేస్తుంది. అన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తరవాతే ఫీజుల పెంపుపై సహేతుకంగా ముందుకు వెళ్లాలని డిసైడ్ అయింది.
ఇక, అధ్యయనం చేసి ఫీజులు ఖరారు చేసేందుకు టైమ్ పడుతుంది.. ఆగస్టు 14వ తేదీలోపు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించాల్సి ఉన్న నేపథ్యం లో.. పాత ఫీజులతోనే ప్రస్తుతం ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. అయితే, ఇంజనీరింగ్ కాలేజీలో ఫీజుల నిర్ధారణ హేతుబద్ధంగా ఉండాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అప్పటి వరకు ప్రస్తుతం ఉన్నా ఫీజులను కొనసాగించాలని పేర్కొనింది. ఇతర రాష్ట్రాల్లో ఫీజులు ఎలా ఉన్నాయో అనే దానిపై సర్కార్ అధ్యయనం చేయనుంది. ఇతర రాష్ట్రాలకు బృందాలను పంపనుంది. అక్కడ ఫీజుల నిర్ధారణ ఎక్స్ పర్ట్ టీమ్స్ అనుసరిస్తున్న విధానాలను పరిశీలించనున్నాయి.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC
మల్కాజిగిరి సర్కిల్-28
కొటేషన్ నోటీసు
**కొటేషన్ నోటీసు నెం.02/EE-28/SBZ/GHMC/2025-26,** **తేది: 18-06-2025**
**పని పేరు:** దీర్ఘచతురస్రాకార ఆకారంలో ఉన్న తెలుపు రంగు యాక్రిలిక్ షీట్ విండోస్ గేట్ కోసం అన్బ్రేకబుల్ వాడకం. **క్వాంటిటీ: 1 చ॥ అడుగు. బిడ్స్ సమర్పించుటకు ప్రారంభ తేది మరియు సమయం :** 18-06-2025 ఉ॥ 11.30 గం॥లకు. **బిడ్స్ సమర్పించుటకు ముగింపు తేది మరియు సమయం:** 23-06-2025 ఉ॥ 11.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెల్: 9154796465. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్మెంట్ అనగా https://www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్ నెం. 28. GHMC
**DIPR.RO.No.3825-PP/CL/Advt/1/2025-26 , Dt: 19-06-2025**

**తెలంగాణ ప్రభుత్వం**
ప్రజారోగ్యం మరియు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం
**టెండరు ప్రకటన**
**నిట్ నెం. 09/EE PH/SRD/2025-26,** **తేది: 18-06-2025**
బొల్లారం మునిసిపాలిటీలో 1 పని కొరకు TUIFDC లోన్ అసిస్టెన్స్ కింద అభివృద్ధి పనుల కోసం టెండర్ నోటీసు ఆహ్వానించబడింది. సంఖ్య (CC రోడ్) నిట్ నం. 14 /EE PH/SRD/బొల్లారం/TUFIDC/ ఫుట్పాత్ మరియు జంక్షన్/DB /T1/2025-26 రూ. 0.5 కోట్ల వ్యయంతో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH), సంగారెడ్డి డివిజన్, హైదరాబాద్. 25.06.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి 02.0/2025 సా॥ 5.00 గం॥ల వరకు టెండర్లు షెడ్యూల్ చేయబడ్డాయి వివరాల కోసం https://tender.telangana.gov.in ని సందర్శించండి.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పిహెచ్) పబ్లిక్ హెల్త్, డివిజన్ సంగారెడ్డి
**DIPR.RO.No.3850-DP/CL/Advt/1/2025-26 , Dt: 19-06-2025**

# కేటీఆర్ వ్యవహారంపై కోర్టును ఆశ్రయించనున్న ఏసీబీ..?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫార్ములా ఈ కార్ రేస్ కేసు ఇప్పుడు సెల్ ఫోన్ చుట్టూనే తిరుగుతుంది.. కేటీఆర్ సెల్ఫోనే ఏసీబీ అధికారులకు కీలకంగా మారింది.. సెల్ఫోను ఇచ్చేది లేదని కేటీఆర్ ఏసీబీకి కరాకండిగా తేల్చి చెప్పారు.. గతంలో వాడిన సెల్ ఫోను ఇప్పుడు తన దగ్గర లేదని, ఇప్పుడు కొత్త ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. ఇందుకు సంబంధించి లిఖిత పూర్వకంగా ఏసీబీ అధికారులకు కేటీఆర్ సమాధానం పంపాడు.. అయితే సెల్ఫోన్ ఇవ్వకపోతే తదుపరి చర్యలకు తాము సిద్ధమని ఏసీబీ అధికారులు అంటున్నారు.. ఎలాంటి చర్యలు తీసుకుంటారనీ ఏసీబీ మాత్రం చెప్పడం లేదు. మరోవైపు వ్యక్తిగత గోప్యత భంగం కలిగించే విధంగా సెల్ఫోన్ అడగడం చట్ట వ్యతిరేకమని కేటీఆర్ వాదిస్తున్నాడు.. సెల్ఫోన్ సంబంధించిన వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని, దాని ప్రకారం ఎవరు కూడా వ్యక్తిగత సమాచారం సెల్ఫోన్ లాంటివి అడగవద్దని అంటున్నారు..
అంతే కాదు.. అసలు తన సెల్ ఫోన్ ఏసీబీ వాళ్లకు ఎందుకు అవసరం ఉందో అనే విషయాన్ని చెప్పడం లేదని అంటున్నారు.. దానికి తోడు తన సెల్ ఫోన్తో వాళ్లకు ఏమీ పని అని ప్రశ్నిస్తున్నారు.. ఏది ఏమైనా తాను మాత్రం సెల్ఫోన్ ఇచ్చేది లేదని అంటూనే, మరొకవైపు ఈ ఏడాది నుంచి తాను కొత్త సెల్ ఫోన్ వాడుతున్నట్లు తెలిపారు.. 2021–2023 మధ్యకాలంలో కేటీఆర్ వాడిన సెల్ఫోన్ ఇవ్వాలని ఏసీబీ అధికారులు ఆదేశించారు.. అయితే ఆ కాలంలో వాడిన సెల్ ఫోన్ తన దగ్గర లేదని ఇప్పుడు కొత్త సెల్ ఫోన్ వాడుతున్నానని చెప్పారు.. సెల్ ఫోన్ ఇవ్వడానికి అసలు కేటీఆర్ ఎందుకు వెనుక ముందు ఆడుతున్నాడో అర్థం కావడం లేదని ఏసీబీ అధికారులు చెవుతున్నారు.. సెల్ఫోన్ ఇస్తే తమకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామని వాళ్లు వాదిస్తున్నారు.. సెల్ఫోన్తోనే ఫార్ములా ఈ కార్ రేస్ సంబంధించిన వ్యవహారాలు అన్నీ కూడా జరిగాయని కాబట్టి సెల్ఫోన్ ఒక సాక్ష్యంగా తమకు ఉపయోగపడుతుందని తప్పనిసరిగా కేటీఆర్ సెల్ఫోన్ తెచ్చి ఇవ్వాల్సిందేనని అధికారులు వాదిస్తున్నారు.. ఈ సెల్ ఫోన్ ద్వారానే ఫార్ములా ఈ కార్ రేస్ అధికారులతో సంప్రదింపులు జరిపారని, అంతే కాకుండా డబ్బులు మొత్తం కూడా ట్రాన్స్ఫర్ వ్యవహారం సంబంధించిందానే జరిగిందని, హెచ్ఎండిఏ అధికారులు కూడా ఈ సెల్ఫోన్ ద్వారానే ఆదేశాలు ఇచ్చారని, కాబట్టి ఈ సెల్ ఫోన్లో కొంత సమాచారం దొరుకుతుందని కావున సెల్ఫోన్ మాకు ఇవ్వాలని ఏసిబి పట్టు పడుతుంది.. కేటీఆర్ ఇచ్చిన సమాధానంతో ఏసీబీ ఏం చేయాలో ఇప్పుడు లీగల్టీమ్తో సమావేశమైంది ..లీగల్ టీం ఇచ్చే సూచన సలహాలతోటి ఏసీబీ ముందుకు వెళుతుంది.. అంతేకాదు ఎవిడెన్స్ అడిగితే ఇవ్వకపోతే దానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకునే అవకాశం కూడా ఉంటుంది .. మరోవైపు ఈ కేసులో ఏసీబీకి పూర్తిస్థాయిలో సహకరించాలని విచారణ ఎదుర్కోవాలని ఇప్పటికే హైకోర్టు చెప్పింది. కాబట్టి విచారణ సమయంలో ఏసీబీ అధికారులు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పవలసి ఉంటుంది.. అంతేకాదు వాళ్లు అడిగిన సాక్ష్యాలను కూడా అందజేయవలసి ఉంటుంది.. కానీ ఇప్పుడు కేటీఆర్ ను అడిగిన సెల్ఫోన్లు లేవని చెప్పడంతో తదుపరిగా ఏసీబీ ఏం చేస్తుందనేది అందరూ ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. రెండు సార్లు ఏసీబీ అధికారులు కేటీఆర్ ను విచారించారు.. అయితే ఈ సమయంలో తమకు సహకరించలేదని ఏసీబీ అధికారులు కోర్టుని ఆశ్రయించే అవకాశం ఉంది.. అంతేకాదు మేము అడిగిన ఎవిడెన్స్ ఇవ్వడానికి కేటీఆర్ నిరాకరిస్తున్నాడని, ఈ నేపథ్యంలో తదుపరి చర్యలకు అవకాశం ఇవ్వాలని కోర్టుని ఏసీబీ కోరే అవకాశం ఉంటది.. ఏది ఏమైనా పనికి కూడా ఇప్పుడు సెల్ ఫోన్స్ చుట్టూనే ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారం నడుస్తుంది.

### పోలీసులమని బురిడీ కొట్టించి..
## కోటి రూపాయలు కొట్టేసిన కేటుగాళ్లు..



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సికింద్రాబాద్ లోని మోండా మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్వోటీ పోలీసుల పేరుతో కొందరు కేటుగాళ్లు నగల వ్యాపారిని మోసగించి కోటి రూపాయలు కాజేశారు. తక్కువ ధరకే బంగారం ఇప్పిస్తామని చెప్పి ఓ గ్యాంగ్ బంగారు దుకాణం యజమాని నుంచి కోటి రూపాయలు కాజేసింది. సికింద్రాబాద్ పరిధిలోని ఆర్కే జ్యువెలరీ యజమానిని ఆరుగురు సభ్యుల ముఠా ఎస్వోటీ పోలీసుల పేరుతో మోసం చేసింది. ముందుగా పోలీసు వేషంలో జ్యువెలరీ వ్యాపారి దగ్గరికి వెళ్లిన ఈ గ్యాంగ్.. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే బంగారం విక్రయిస్తామని నమ్మబలికి జ్యువెలరీ షాప్ యజమానితో కోటి రూపాయల బేరం కుదుర్చుకుంది. కానీ, అనుమానం రావడంతో నగలు చూపించాలని వ్యాపారి ముఠా సభ్యులను అడిగాడు. ముఠా సభ్యులు బంగారాన్ని చూపించడంతో నిజమని నమ్మాడు. ప్లాన్ ప్రకారం నకిలీ పోలీసులు కూడా కోటి రూపాయన నగదు చూపించాలని వ్యాపారిని కోరారు. దీంతో డీల్ ప్రకారం, ఆర్కే జ్యువెలరీ యజమాని కోటి రూపాయల నగదు తెచ్చేందుకు సెకండ్ బజార్ లో ఉన్న తన కార్యాలయానికి వెళ్లాడు.
నగదు తీసుకొస్తుండగా దార్లో ముగ్గురు వ్యక్తులు ఎస్వోటీ పోలీసుల పేరుతో ఎంట్రీ ఇచ్చారు. వ్యాపారిని బెదిరించి డబ్బు సీజ్ చేస్తున్నామని చెప్పి కారులో పరారయ్యారు. ముఠా చేతిలో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు వెంటనే క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు జూబ్లీ బస్ స్టాప్ వద్ద ముఠాలోని ఐదుగురిని అరెస్టు చేశారు. కాగా, నిందితుల్లో కీలక సూత్రధారిగా ఉన్న 8 వ బెటాలియన్ కు చెందిన కేశవ్ అనే కానిస్టేబుల్ కొట్టేసిన డబ్బుతో పరారయ్యాడు. ప్రస్తుతం పోలీసులు అతడి కోసం గాలిస్తున్నారు.

DBS

**వేలం ప్రకటన**

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యువెల్ లోన్ కస్టమర్లు మా రిమైండర్లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **25.06.2025**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **25.06.2025**న **ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్ఫారమ్లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | Customer Name | Branch Name | Gross weight | Net weight |
|---|---|---|---|---|
| 97138082 | కల్లెం విక్రమ్ రెడ్డి | NEW GADDIANNARAM, HYDERABAD | 41.00 | 37.00 |
| 94236209 | బుక్యా నరేష్ | KESAMADURAM | 24.60 | 24.60 |
| 94233093 | మసడి శ్రీనివాస్ | KESAMADURAM | 275.20 | 262.80 |
| 34432097 | దెండి రాఘవేందర్ రెడ్డి | JADCHERLA | 39.60 | 34.60 |
| 34435149 | గంటె రాజేష్ | JADCHERLA | 49.00 | 49.00 |
| 34432325 | కొర్రవత్ రాజు | JADCHERLA | 30.00 | 30.00 |
| 34432404 | మంద సునీత | JADCHERLA | 36.30 | 32.50 |
| 34432316 | P వెంకట రమణ | JADCHERLA | 57.10 | 57.10 |
| 96239810 | బాలరాజు బ్యాగరి | MAHABUBNAGAR | 42.40 | 41.90 |
| 96238365 | మొహమ్మద్ అబ్దుల్ వాహెద్ | MAHABUBNAGAR | 389.20 | 359.40 |
| 13931750 | అనిల్ కుమార్ కాసర్ల | ALWAL, SECUNDERABAD | 34.36 | 27.50 |
| 13931671 | బూర్ల రాకేష్ కుమార్ | ALWAL, SECUNDERABAD | 49.09 | 44.00 |
| 13931486 | వడ్ల కనక చారి | ALWAL, SECUNDERABAD | 147.23 | 128.50 |
| 29935357 | భరద్వాజ్ పెద్దింటి శ్రీమత్ తిరుమల | HABSIGUDA, HYDERABAD | 68.30 | 68.00 |
| 46431103 | రమావత్ దస్రు | MIRYALAGUDA | 40.20 | 39.00 |
| 68033624 | వెంకటేశ్వర్ రావు అల్లంనేని | SURYAPET | 115.10 | 107.50 |

**తేది :18.06.2025**
**స్థలం : చెన్నై**
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ

# అజ్ఞానం తెరపైకి.. బనకచర్లపై సీఎం వ్యాఖ్యలపై హరీష్ రావు తీవ్రంగా మండిపాటు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో కీలకమైన నీటి పంచాయితీ అయిన బనకచర్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అపవిత్రమైన అజ్ఞానానికి పరాకాష్టగా నిలిచాయని, దేశం ముందు పరువు పోయేలా మాట్లాడారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. తెలంగాణ భవన్లో జరిగిన మీడియా సమావేశంలో సీఎం ప్రసంగాన్ని తీవ్రంగా వ్యంగ్యించారు.
బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ఏడాది నుంచే కేంద్రాన్ని కోరుతున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రమంగా పనులు కొనసాగిస్తుండగా తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం బనకచర్ల ఏ బేసిన్లో ఉందని అమాయకంగా అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.
బాగులపై నాలెడ్జ్ ఉన్నట్టుంది గానీ బేసిన్లపై కాదు. పిపిటి చూపించి, తమ అజ్ఞానాన్ని ప్రజల ముందు ప్రదర్శించారు. ముఖ్యమంత్రి, నీటిపారుదల మంత్రి ఇద్దరూ బేసిక్ అవగాహన లేకుండా మాట్లాడడం తెలంగాణ ప్రజల దురదృష్టం అని హరీష్ రావు వ్యాఖ్యానించారు.
బనకచర్ల ఆంధ్రప్రదేశ్లోనే కాదు, తెలంగాణ హక్కులను కాపాడే విషయంలో సీఎం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కేంద్రానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిన లేఖలు, నివేదికలు స్పష్టంగా తేల్చుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వివరించారు.
రాష్ట్రానికి వెన్నుపోటు పొడుస్తూ, ఏపీకి వత్తాసు పలుకుతున్న సీఎం, తెలంగాణ ఉద్యమం గురించి మాట్లాడే అర్హత లేదు. నల్లమల్ల బిడ్డ అంటూ మాట్లాడే వ్యక్తికి అవగాహన కూడా లేదు అని మండిపడ్డారు.
చంద్రబాబుకు దాసోహం అనే ధోరణితో వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి, నీటి విషయాల్లో కేసీఆర్ చేసిన పోరాటాన్ని అవమానపరిచేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గోదావరిలో 968 టీఎంసీలు, కృష్ణాలో 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని సుప్రీం కోర్టు ముందు అఫిడవిట్ దాఖలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.
కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేస్తూ, కేవలం పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు పెరిగిందని వివరించారు. ఇక ఇప్పటి వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెక్డ్యామ్ కూడా నిర్మించలేదని ఆరోపించారు.
బేసిక్ నాలెడ్జ్ లేకుండా మాట్లాడే వ్యక్తి రాష్ట్రానికి ముప్పుగా మారుతున్నాడు. బనకచర్లపై అసలు చర్చను తప్పుదోవ పట్టించి, అబద్ధాలను వెదజల్లే పనిలో ఉన్నాడు. రేవంత్ రెడ్డి మాట్లాడే ప్రతి మాట వెనుక ఏపీ ప్రయోజనం కనిపిస్తుంది. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించాల్సిన బాధ్యతను మరిచి, వ్యక్తిగత విమర్శలతో అసలు సమస్యను మసకబారుస్తున్నారు అని హరీష్ రావు పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసిన హరీష్ రావు, తెలంగాణ ప్రజలు ఈ ద్రోహాన్ని గుర్తించి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.



# పర్యటనలు కొత్త గెలుపు దారులు!

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ  ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి అయిన తర్వాత సైప్రస్ మరియు క్రొయేషియా పర్యటనలు జరిపి భారతదేశం యొక్క వ్యూహాత్మక దౌత్య విధానంలో ఓ కొత్త అధ్యాయం ప్రారంభించారు. ఈ పర్యటనలు భారతదేశానికి కేవలం అధికారిక పరంగా కాకుండా, అంతర్జాతీయ రాజకీయ, భద్రతా, ఆర్థిక రంగాల్లో కీలకమైన మద్దతు, భాగస్వామ్యాలను సంపాదించుకునేందుకు తీసుకున్న వ్యూహాత్మక చర్యలు. భారతదేశం ప్రస్తుతం గ్లోబల్ వ్యూహాల్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవడమే కాక, సమకాలీన భద్రతా సవాళ్లను ఎదుర్కొనడంలో సుస్థిరమైన మైత్రి బంధాలను నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తోంది.ఒక పక్క ఆపరేషన్ సిందూర్ సమయంలో టర్కీ భారత్ కి కాకుండా పాకిస్తాన్ కి మద్దతు ఇచ్చింది.దానికి బదులిచ్చే ప్రయత్నంలో భాగంగా కూడా ఈ పర్యటనలను చూడొచ్చు.

భారతదేశం మరియు సైప్రస్ మధ్య సుదీర్ఘకాలపు స్నేహ సంబంధాలు ఉన్నాయి. 1960లో సైప్రస్ స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి భారతదేశం ఈ దేశానికి అన్ని అంతర్జాతీయ వేదికలలో మద్దతు అందించింది. సైప్రస్‌లో భారత సైనికులు యునైటెడ్ నేషన్స్ శాంతి దళాల్లో కీలక పాత్ర పోషించారు. ఈ బంధాలు భారతదేశం మరియు సైప్రస్ మధ్య రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక అనుబంధాలను పటిష్టం చేశాయి. ముఖ్యంగా 1970ల, 1980ల కాలంలో ఇందిరా గాంధీ  నేతృత్వంలో భారతదేశం మధ్య తూర్పు మరియు యూరోప్ ప్రాంతాలతో సంబంధాలను విస్తరించేందుకు ఎక్కువ శ్రద్ధ పెట్టింది. ఇందిరా గాంధీ బహుముఖ  ప్రపంచ వ్యూహంలో భారతదేశం భాగస్వామ్య స్థానాన్ని కుదిర్చుకోవడంలో సైప్రస్ వంటి దేశాలతో సన్నిహిత  సంబంధాలపై దృష్టిపెట్టారు.

తరువాత అటల్ బిహారీ వాజ్‌పేయి  తన విదేశీ విధానంలో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత గౌరవప్రదమైన, వ్యూహాత్మక శక్తిగా ఎదగించే ప్రయత్నం చేశారు. ఆయన సమయానిక తగిన విధానాలతో యూరోప్, మధ్య తూర్పు దేశాలతో వ్యాపార, భద్రత, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేశారు. ఈ దశలో సైప్రస్ మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశం సంబంధాలు మరింత సుస్థిరం అయ్యాయి. వాజ్‌పేయి గారి నాయకత్వంలో భారత్ యూరోపియన్ యూనియన్‌తో వ్యవహరించే విధానాలను మరింత శక్తివంతం చేసింది.

ఇప్పుడు ప్రధాన మంత్రి మోదీ గారి నాయకత్వంలో ఈ బంధాలు మరింత బలంగా పెరుగుతున్నాయి. సైప్రస్ 2026లో యూరోపియన్ యూనియన్ అధ్యక్షత్వం చేపట్టబోతున్న నేపథ్యంలో, మోదీ  పర్యటన మరింత వ్యూహాత్మక విలువను పొందింది. భారతదేశం మరియు సైప్రస్ మధ్య పన్నుల ద్వంద్వ నివారణ, కస్టమ్స్ సులభతరం, పోర్టు ఆధునీకరణ వంటి అనేక ఒప్పందాలు గడిపాయి. దీనివల్ల భారత వాణిజ్య సరఫరా గొలుసును మరింత వేగవంతం చేయడమే కాక, వ్యాపార సంబంధాలను కూడా పెంచుకోవడం సాధ్యం అయింది.

ముఖ్యంగా ఇండియా%-%మిడిల్ ఈస్ట్%-%యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎం ఈ సి ) ప్రాజెక్ట్ ద్వారా భారతదేశం తన వ్యాపార మార్గాలను విస్తరించడం, సముద్ర మార్గాల్లో ఖర్చులను తగ్గించడం, యూరోప్ మార్కెట్లలో త్వరగా మెరుగుదల సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది. సైప్రస్ ఈ మార్గంలో కీలక కేంద్రంగా మారి, భారతదేశానికి యూరోప్‌లో ఒక కొత్త గేట్‌వేగా పనిచేస్తుంది.

రక్షణ రంగంలో కూడా భారతదేశం మరియు సైప్రస్ మధ్య సహకారం పెరుగుతోంది. భారత నౌకలు సైప్రస్ పోర్టులకు ప్రవేశం పొందడం, కలసి శిక్షణలు, సముద్ర రక్షణ రంగంలో సాంకేతిక మార్పిడి జరగడం ద్వారా సముద్ర భద్రత మరింత బలపడి, భారత నేవీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు విస్తరిస్తున్నాయి. సైబర్ భద్రత, ఉగ్రవాద వ్యతిరేక సహకారాలు కూడా ఈ భాగస్వామ్యంలో ముఖ్యంగా నిలిచాయి.

క్రొయేషియా పర్యటన కూడా వ్యూహాత్మకంగా అత్యంత ప్రాముఖ్యత కలిగింది. బాల్కన్ ప్రాంతంలో ఉన్న క్రొయేషియా పోర్టులు భారత%-%యూరోప్ వాణిజ్య మార్గాలలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ దేశంతో భారతదేశం ఐఎం ఈ సి ప్రాజెక్టు మార్గాలను మరింత బలోపేతం చేస్తూ, ట్రియెస్టే, పిరియస్ వంటి పోర్టులతో అనుసంధానం పెంచుతోంది. దీనివల్ల భారత వస్తువులు తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో యూరోపియన్ మార్కెట్లకు చేరతాయి. ఈ విధంగా భారతదేశం ఆర్థికంగా మరింత స్వతంత్రతను, భద్రతా పరంగా బలోపేతం పొందుతుంది.

ఇందిరా గాంధీ నుండి అటల్ బిహారీ వాజ్‌పేయి వరకు భారత ప్రధమంత్రులు దౌత్య  వ్యూహంలో భాగస్వామ్యాలను పెంచడం, భద్రతా, ఆర్థిక సంబంధాలను విస్తరించడం ద్వారా భారతదేశానికి బలమైన స్థానం కల్పించారు. ప్రస్తుతం మోదీ  నేతృత్వంలో ఈ ప్రయత్నాలు మరింత ప్రబలమవుతున్నాయి. సైప్రస్, క్రొయేషియా పర్యటనలు భారతదేశానికి భద్రతా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో గట్టి మద్దతును సొంతం చేసుకోవడానికి, భారతదేశాన్ని ప్రపంచ వ్యూహరంగంలో మరింత ప్రభావవంతంగా నిలబెట్టడానికి సాయం చేస్తున్నాయి. ఈ పర్యటనలు భారతదేశం భవిష్యత్తులో ఏర్పడనున్న అంతర్జాతీయ సవాళ్ళను ఎదుర్కోవడానికి, తన వ్యూహాలను ఖచ్చితత్వంతో అమలు చేసుకునేందుకు బలమైన పునాదులను వేస్తున్నాయి. ఐఎంఈసి  ప్రాజెక్టు ఆధారంగా భారతదేశం మిడిల్ ఈస్ట్, యూరోప్ మధ్య వాణిజ్య, రక్షణ సంబంధాలను మరింత పటిష్టం చేసుకుంటూ, ప్రపంచ వ్యూహరంగంలో ఒక కీలక శక్తిగా ఎదుగుతుంది. ఈ విధంగా భారత్ తన ఆర్థిక, భద్రతా ప్రయోజనాలకై సుస్థిరమైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి,త్వరలోనే ఒక శక్తివంతమైన దేశంగా ఎదగబోతుందన్నది కాదనలేని సత్యం!

ఆపరేషన్ సిందూర్  అనంతరం భారతదేశం తన వ్యూహాత్మక సంబంధాలను బలపరిచే దిశగా తీసుకున్న ఈ నిర్ణయాత్మక చర్యలు భవిష్యత్‌లో భారతదేశం యొక్క అంతర్జాతీయ స్థాయి లో స్థానాన్ని మరింత మెరుగుపరిచే అవకాశం కల్పిస్తున్నాయి. సైప్రస్ 2026లో యూరోపియన్ యూనియన్ అధ్యక్షత చేపట్టబోతుండటం, ఐ ఎం ఈ సి  వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల రూపంలో కొత్త ఆర్థిక మార్గాలు ఏర్పడటం, రక్షణ, భద్రత రంగాల్లో సహకారాలు పెరగడం వంటి అంశాలు భారతదేశానికి వ్యూహాత్మక లాభాలను అందిస్తున్నాయి.

భారతదేశం సుదీర్ఘకాలం సాగిన మైత్రి సంబంధాల పై ఆధారపడుతూ, సమకాలీన సవాళ్ళను అధిగమిస్తూ, మరింత బలమైన, సమర్థవంతమైన అంతర్జాతీయ భాగస్వామ్యాల నిర్మాణం ద్వారా భవిష్యత్ ప్రపంచంలో ఒక ప్రధాన శక్తిగా ఎదుగుతుందని ఈ పర్యటనలు స్పష్టం చేస్తున్నాయి. ఇవి కేవలం రెండు దేశాల సందర్శనలు కాక, భారతదేశం కోసం కొత్త ప్రాధాన్యతలను, కొత్త అవకాశాలను సృష్టించిన వ్యూహాత్మక యాత్రలు అని చెప్పాలి.మొత్తానికి, ఈ పర్యటనలు భారతదేశానికి ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ప్రభావవంతమైన స్థానాన్ని సొంతం చేసుకునే, భద్రతా, ఆర్థిక, రాజకీయంగా సుస్థిరమైన భవిష్యత్తు నిర్మించుకునే పునాది వేస్తున్నాయన్నది స్పష్టమౌతూ ఉంది.

# అండమాన్ తో గ్లోబల్ ఎనర్జీ లీడర్ గా భారత్ !

తేజస్వి
హైదరాబాద్

■ పలు ప్రాంతాల్లో పెట్రోలియం, సహజ వాయువు వనరుల వెలికి తీత ■ నౌకా మార్గాల భద్రత పై తదేక దృష్టి ■ బాక్సైట్, బొగ్గు, సహజ వాయువు వనరుల పరంగా  ఉన్నత స్థాయిలో గినియా ■ చమురు నిల్వల స్థాపన ద్వారా, చైనా మీద వ్యూహాత్మక ఒత్తిడి ■ వాజపేయి హయాంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి అవకాశం

భారతదేశం తన ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు, ఇంధన రంగంలో స్వయం సమృద్ధిని సాధించడం అత్యంత అవసరం. పెరుగుతున్న జనాభా, పరిశ్రమల విస్తరణ, వాహనాల వినియోగం వంటి అనేక అంశాల కారణంగా దేశంలో ఇంధన వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా  ఆయిల్ కు సంబంధించిన అవసరాల్లో భారతదేశం ఇప్పటికీ 85% పైగా విదేశాలపై ఆధారపడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అండమాన్ దీవుల్లో ఇటీవల కనుగొనబడిన నూనె వనరులు భారతదేశానికి ఒక అద్భుతమైన వరంగా మారాయి.

అండమాన్ సముద్ర ప్రాంతంలో ఇటీవల నిర్వహించిన తవ్వకాల్లో పలు ప్రాంతాల్లో పెట్రోలియం, సహజ వాయువు వనరుల స్థితిని గుర్తించారు. ఇది తూర్పు తీరంలోని ఇతర నౌకాశ్రయాలతో పాటు, నౌకా మార్గాల భద్రతకూ మరియు వ్యూహాత్మక ప్రయోజనాలకూ కీలకం కానుంది. ఈ వనరులు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందినట్లయితే, భారతదేశం తన ముడి నూనె దిగుమతులపై ఉండే ఆధారాన్ని గణనీయంగా తగ్గించుకోగలదు.

పెట్రోలియం శాఖా మంత్రి హరదీప్ సింగ్ పూరి ఇటీవల చేసిన ప్రకటనలో అండమాన్ లో కనుగొనబడిన వనరులను గినియా దేశంలోని వనరులతో పోల్చారు. గినియా ఒక చిన్న దేశమైనప్పటికీ, సహజ వనరుల విషయంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించగలిగింది. ముఖ్యంగా బాక్సైట్, బొగ్గు, సహజ వాయువు వనరుల పరంగా గినియా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉంది. గినియా ఈ వనరుల ఆధారంగా తన ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసుకుంది. అలాగే భారత్ కూడా ఆండమాన్ నూనె వనరుల ఆధారంగా ఇంధన రంగంలో స్వావలంబిగా మారగలదని, ఇది దేశ ఆర్థిక ప్రగతికి మరింత బలాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.

పెట్రోలియం మంత్రి చేసిన ఈ వ్యాఖ్య భారతదేశానికి ఉన్న అవకాశాలను, పోటీతత్వాన్ని, మరియు అంతర్జాతీయంగా ఎదగాలన్న దారిని సూచిస్తుంది. గినియా వలె భారత్ కూడా తన వనరులను సమ-ర్థంగా వినియోగించుకుంటే, ప్రపంచ ఇంధన మార్కెట్ లో ఒక శక్తివంతమైన స్థానాన్ని సంపాదించగలదు. భారత్ ఇప్పటికే ప్రపంచంలో మూడవ అతిపెద్ద ముడి నూనె వినియోగ దేశం. ఇది రోజుకు సగటున 50 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వినియోగిస్తోంది. ఇందులో 85% దిగుమతులపై ఆధారపడుతోంది. ఈ తరహా అధిక వాడకాన్ని దేశీయ వనరులతో తీరుస్తే, భారత్‌కు రాజకీయ, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా అపార లాభాలు కలుగుతాయి.

అండమాన్  నూనె వనరుల ప్రాజెక్ట్ ద్వారా దేశానికి లభించే ప్రధాన లాభాలలో ఒకటి – వ్యూహాత్మక ప్రాధాన్యత. ఆండమాన్ మరియు



నికోబార్ దీవులు సముద్ర మార్గాల మధ్యలో ఉండటం వల్ల, మలక్కా జలసంధికి అత్యంత సమీపంగా ఉన్నాయి. ఈ మార్గం ప్రపంచ సరుకు రవాణా వ్యవస్థలో ముఖ్యమైన స్థానం. చైనా తన వ్యాపార అవసరాల కోసం ఈ మార్గాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. అలాంటి సమయంలో భారతదేశం ఈ ప్రాంతంలో నౌకాశ్రయాల అభివృద్ధి, చమురు నిల్వల స్థాపన ద్వారా, చైనా మీద వ్యూహాత్మక ఒత్తిడిని సృష్టించగలదు.

ఇంకా ముఖ్యమైన అంశం – విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం. భారత ప్రభుత్వం ఈ వనరుల అభివృద్ధిలో విదేశీ సంస్థల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అనేక ప్రోత్సాహక పథకాలను రూపొందించగలదు. తక్కువ పన్నులు, భూముల కేటాయింపు, మౌలిక వసతుల మద్దతు వంటి అంశాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చమురు పరిశ్రమల్లో భారత ప్రాజెక్ట్ పై దృష్టి పెట్టేలా చేయవచ్చు. దీని ద్వారా దేశానికి నూతన టెక్నాలజీలు, నిపుణుల శిక్షణ, మరియు విశ్వవ్యాప్త అనుభవం లభిస్తుంది.

ఆర్థిక పరంగా చూస్తే, చమురు దిగుమతులపై వృథా అయ్యే వందలాది కోట్ల రూపాయలను ఆదా చేయవచ్చు. ఈ మొత్తాన్ని దేశాభివృద్ధికి, ఆరోగ్య, విద్య, పరిశ్రమలకు వెచ్చించవచ్చు. అంతేకాక, దేశంలోని రిఫైనరీలు స్థానికంగా ఉత్పత్తి అయ్యే ముడి చమురుతో పనిచేసే అవకాశం వృద్ధి చెందుతుంది. ఇది ఆయిల్ మార్కెట్ లో స్థిరతను తీసుకురావడంలో కీలకం.

ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు అనేకం సృష్టించబడతాయి. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంచవచ్చు. సముద్ర సంబంధిత పరిశ్రమలు, రవాణా సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, విద్యాసంస్థలు అన్నీ ఆ ప్రాంతంలో అభివృద్ధి చెందతాయి. ఇది ఆండమాన్ మరియు నికోబార్ దీవులకు చారిత్రాత్మక ఆర్థిక పురోగతిని తీసుకురాగలదు.

ఇండియా ఎనర్జీ పాలిసీలను చూస్తే, గతంలో ప్రధాని ఇందిరా గాంధీ 1970లలో చమురు ధరల పెరుగుదల నేపథ్యంలో దేశీయ నూనె వనరుల పై పరిశోధనలు ప్రారంభించారు.

తర్వాత అటల్ బిహారీ వాజపేయి హయాంలో ప్రైవేటు రంగ ప్రవేశానికి అవకాశం ఇచ్చి, గ్యాస్ పైప్ లైన్ల విస్తరణకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుత ప్రధాని మోదీ హయాంలో మాత్రం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంగా సహజ వనరుల అన్వేషణ, వాడకం మీద ప్రత్యేక దృష్టి పెట్టారు.

పెట్రోలియం మంత్రిత్వ శాఖ కేవలం వనరుల ఉత్పత్తి మీద కాకుండా, వాటి వినియోగంలో పర్యావరణ ప్రమాణాలు పాటించడంపైనా దృష్టి పెట్టుతోంది. సముద్ర జీవవ్యవస్థకు హాని కలగకుండా తవ్వకాలు చేయడానికి అవసరమైన టెక్నాలజీలను ఉపయోగించడం అనివార్యం. ఈ ప్రక్రియలో సముద్రపరిశోధకులు, పర్యావరణ శాస్త్రవేత్తలు భాగస్వాములుగా ఉండాలి.

గ్లోబల్ పవర్ గా భారత్ ఎలా ఎదగగలదన్న దానికోసం చూస్తే, దేశం ఆర్థికంగా, సాంకేతికంగా, వ్యూహాత్మకంగా స్వావలంబంగా మారాల్సి ఉంటుంది. ఈ నూనె వనరులు దేశానికి ఆ స్వావలంబనను అందించడంలో కీలకం. చమురు వనరులు ఉన్న దేశాలైన రష్యా, సౌదీ అరేబియా, ఇరాన్ వంటి దేశాలు ప్రపంచ రాజకీయాలలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

భారత్ కూడా ఇంధన రంగంలో శక్తివంతంగా ఎదిగితే, ఆర్థికంగా గట్టి బలంతో పాటు, ప్రపంచ వేదికల్లో  తన స్వరాన్ని వినిపించగలదు.

ఇన్ని లాభాల మధ్య, ఇది చక్కగా అమలవ్వాలంటే పాలసీ స్థాయిలో స్పష్టత, సమన్వయం, పారదర్శకత అవసరం. స్థానిక ప్రజల అభిప్రాయాలు, పర్యావరణ పరిరక్షణ, వ్యూహాత్మక భద్రతా అంశాలు అన్నింటినీ సమతుల్యంగా పరిగణించాలి. అండమాన్ ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలను పెంచడమే నిజమైన అభివృద్ధికి సంకేతం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో, ప్రైవేటు సంస్థల సహకారంతో, ఈ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా తీర్చిదిద్దవచ్చు. ఈ విధంగా చూస్తే, అండమాన్ నూనె వనరులు భారతదేశానికి కేవలం ఓ ఇంధన వనరుగా కాకుండా, ఒక దేశ భవిష్యత్తును మార్చే శక్తిగా పరిణమించగలవు. ఇది భారత్‌ను ఆత్మనిర్భర్ దేశంగా మాత్రమే కాక, గ్లోబల్ ఎనర్జీ లీడర్ గా మార్చగలదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# బిసిల అస్తిత్వానికి మూలం ఆత్మ గౌరవం

టీ.చిరంజీవులు, రిటైర్డ్ ఐఏఎస్
9849058266

■ రాచరికం చేతిలో బహుజనులు బానిసలుగా మారారు ■ బీసీలు విలువ లేని శ్రామికులు గా మారిపోయారు ■ అగ్రవర్ణ పేదలు కళ్ళు తెరిచి కలిసి రావాలి ■ ఐదు వేళ్లు కలిస్తేనే బలమైన పడికిలి ■ దేశ విభజన జరిగిన తర్వాత కూడా బీసీలకు అన్యాయం

పుట్టుకతో మనిషి స్వేచ్ఛా జీవి ,కానీ ప్రతి అడుగులో అతను సంకెళ్లతో బంధించబడ్డాడు అని ఫ్రెంచ్ విప్లవ కవి మరియు తత్వ వేత్త“రూసో “ఈ మాటలు చెప్పినప్పుడు అతను వర్ణ వ్యవస్థలొ బానిసతనం చవి చూసిన భారతీయులను ఊహించి ఉండక పోవచ్చు. కాని ఆయన మాటలు ఈ దేశంలోని కోట్లాది బహుజనుల జీవన గాథల ను అక్షరాల వర్ణించాయి.

భారతదేశంలో పుట్టుకే పాపమై, కులమే శాపంగా మారిపోయిన వారు శూద్రులు ,అతి శూద్రులు.మానవ హక్కుల నుంచి దూరం చేయబడి దాస్య శృంఖలా ల్లో బంధించబడి వేల ఏళ్లుగా “సేవ చేయడమే నీ ధర్మం “అనే జెండా కింద అణచివేయబడ్డారు. మనుధర్మ శాస్త్రము ,బ్రాహ్మణ ధర్మ వ్యవస్థ ,రాజరికల చేతిలో బహుజనులు కేవలం ఒక విలువలేని శ్రామికులుగా మిగిలిపోయారు. భారతీయ సామాజిక వ్యవస్థ వేల సంవత్సరాలుగా మనుషుల్ని వర్ణము ,కులము పేరుతో విడదీసి అగ్రవర్ణాల చేతిలో శూద్రులను  అతిశూద్రులను అతి క్రూరంగా అణచి వేసి వారికి మానవ హక్కులు లేకుండా చేసి నిర్దాక్షిణ్యముగా దోపిడీకి గురిచేసింది. మను ధర్మ శాస్త్రం శూద్రులను మిగతా మూడు వర్ణాల కు సేవకులుగా పేర్కొంది. అలాగే స్త్రీ స్వాతంత్ర మర్హతే  అంటె స్త్రీకి స్వాతంత్ర్యం అవసరం లేదు అని వ్యాఖ్యనించింది. శూద్రులను, మహిళలను బానిసలుగా మార్చింది. ఋగ్వేదంలోని పురుష సూక్తంలో ప్రజాపతి (బ్రహ్మ) నోటి నుంచి నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు, ఊరువులనుంచి వైశ్యులు, పాదాలనుంచి శూద్రులు పుట్టినట్లు పేర్కొనడం జరిగింది. ఈ వర్ణ వ్యవస్థలో “అతి శూద్రులకు “స్థానం లేకుండా చేసారు. నిజంగా భగవంతుడు మానవాళిని సృష్టించినవాడే అయితే, ఒక్కరిని ఎక్కువగా, ఒక్కరిని తక్కువగా ఎందుకు సృష్టిస్తాడని మహానేత “మహాత్మా పూలే “గారు ప్రశ్నించారు. అంతేగాక, ఇలా వివక్షతో సృష్టించే దేవుడు ,దేవుడే కాదని, ఆ దైవత్వాన్ని కూడా సూటిగా ప్రశ్నించారు. వాస్తవానికి భగవంతుని దృష్టిలో అందరూ సమానులే కానీ కొందరు తమకు జ్ఞానానికి, వనరులను నియంత్రణ లొ పెట్టుకొని అబద్ధపు సిద్ధాంతాలను మత గ్రంథాల లొ చొప్పించి వర్ణవ్యవస్థను శాశ్వతం చేశారు.కేవలం తమ సామాజిక ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అనేక రకాల కుటిల విధానాలను, సిద్ధాంతాలను



దుష్ప్రచారములను రూపొందించి అమలు చేశారు.వాటిలో ముఖ్యమైనది కర్మ సిద్ధాంతం .ఈ సిద్ధాంతం గతజన్మలొ చేసిన కర్మలు (పాపాల) వల్లే కొందరు నిమ్నకులాలలో పుడతారని నమ్మబలికి, శూద్రులు అతి శూద్రులను బానిసలుగా మార్చారు .హైందవ ధర్మశాస్త్రాలు శూద్రులకు విద్యను నిషేధించాయి. తద్వారా ఏర్పడిన అవిద్య, అజ్ఞానము వలన శూద్రులు ఈ నమ్మకాలను నిజమేనని విశ్వసించి దాస్య జీవితాన్ని అనివార్యంగా కొనసాగించారు.ఈ కర్మ ,పునర్జన్మ నమ్మకాలు నేటికీ శూద్రుల మనసుల్లోనుండి పోవడం లేదు. ఇవే వారిని ఎదగకుండా అడ్డుపడుతున్నాయి. శూద్ర కులాలు ఈ మత చాందస వాదాల నుంచి బయటపడినప్పుడే తమకు న్యాయంగ చెందాల్సిన హక్కులను సాధించగలుగుతారు. అప్పుడే సామాజిక న్యాయం వారి కి చేర-ంవవుతుంది. అలాగే, బ్రాహ్మణీయ మతం తెచ్చిన ఇంకో వాదన చేతి వేల్లు అన్నీ సమానం కావు, అందువల్ల మనుషులందరూ సమానం కారు” అన్న వితండవాదం. ఇదే నిజమైతే, మరి మనుషులందరి రక్తం ఎరుపు రంగులో ఎందుకు ఉంటుంది? బ్రాహ్మణులకు ఏదైనా ప్రత్యేకమైన రక్తరంగు ఉందా? శాస్త్ర పరంగా రక్తం నాలుగు గ్రూపులు ం ఏబి, ఏబి, ఓ ంలుగా ఉంటుంది. ఈ రక్తగ్రూపులన్నీ బ్రాహ్మణుల్లోనూ, ఇతర కులాల్లోనూ ఒకేలా కనిపిస్తాయి. అంతేకాకుండా, బ్రాహ్మణులూ ఇతరుల్లాగే మాతృగర్భం నుంచే పుడతారు. వారేమీ నోటి నుంచి పుట్టరు .వారికున్న శరీర అవయవాలు ఇతరులకున్న లాగానే ఉంటాయి. పుట్టడం అనేది బయోలాజికల్ ప్రక్రియబీ కానీ కులం మాత్రం అగ్రవర్ణాలు సృష్టించిన కృత్రిమ నిర్మాణం. ఈ రెండింటికి పొంతన ఉండదు. ఐదు వేళ్లూ కలిస్తేనే బలంమైన పిడికిలి. అలాగే సమాజము లొ అన్ని వర్గాలూ సమానత్వం తొ కలిసి మెలిసి ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. కానీ ఈ వివక్షత,వితండవాదాలతో, మత అహంకారంతో అనేక దురాచారాలు, ఘోర సంఘటనలు జరిగాయి ం చివరికి అన్యమతాల చేతిలో ఓటమి, పరాయి పాలన మతమార్పిడులు, దేశ విభజన కూడా! ఇంకా ఈ రోజు కు కూడా ఈ చిచ్చు చల్లార లేదు. ఇప్పటికైనా అగ్రవర్ణ పెద్దలు కళ్లు తెరిచి, ఈ దేశ సమగ్రతను దృష్టిలో ఉంచుకుంటూ, వేల సంవత్సరాలుగా అణచివేయబడుతున్న ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభా ప్రాతిపదికన సముచితమైన రిజర్వేషన్లు అన్ని రంగాలలో కల్పించాలి.వారితో సమానము గా ఎదిగే అవకాశాలు, సామాజిక న్యాయం కల్పించాలి. అదే ఈ దేశానికి నిజమైన ఆధునికత, నిజమైన మానవత్వం. ఆత్మగౌరవం లేని జీవితం %-% మృత్యువుతో సమానం ఆత్మగౌరవం అంటే ఏమిటి? ఆత్మగౌరవం అంటే వ్యక్తి తన మీద తనకు గౌరవం ఉండడం, స్వాభిమానం కల్గి ఉండడం ,ఇంకొకరికి గులాము గిరి చేయకుండా యాచించకుండా గౌరవ ప్రదం గా ,హుందా గా బ్రతకడం .ఆత్మగౌరవం ఉంటేనే ఎదుటివాడు గౌరవిస్తాడు లేనట్లయితే మనిషిగా కూడా గుర్తించడు.అతనికి అస్తిత్వం ,విలువ ఉండదు. ఇతరుల వద్ద బానిసలుగా బ్రతకాలి. ఆత్మగౌరవం అనేది మానవుని జీవన హక్కుల్లో అత్యంత ప్రాథమికమైనది. అది భౌతిక సంపదతో కొలవలేం. అది పదవులతో రాదు. అది “యాచనచే రాదు పోరాటానికి ఫలంగా వస్తుంది.” తన నిర్ణయాలను తానే తీసుకోవడం, తన ప్రతినిధిని తానే ఎంచుకోవడం, తన గొంతును తానే వినిపించడం %-% ఇవే ఆత్మగౌరవం సంకేతాలు.

– తరువాయి భాగం రేపటి సంచికలో

# క్రమంగా పెరుగుతున్న శరణార్థుల జనాభా !

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

యుద్ధాలు, సంక్షోభాలు, హింసలు, పీడించడం, వాతావరణ ప్రతికూల మార్పులు, జాతి వివక్షలు, మత విద్వేషాలు, జాతీయత, కొన్ని సామాజిక లేదా రాజకీయ సంఘాల్లో సభ్యత్వాల కారణంగా ప్రాణ భయంతో మరో దేశానికి వెళ్లి శరణు కోరి ప్రాణాలు కాపాడుకునే ప్రత్యేక వ్యక్తులు లేదా సమూహాలను శరణార్థులుగా నిర్వచిస్తాం. నేరుగా మరో దేశంలో శరణార్థులుగా చేరే వారు, ఆశ్రమం పొందే వారు, అంతర్గతంగా స్థానభ్రంశం పొందిన వారు, ఏ దేశానికి చెందని వారు, అనేక ఏళ్ల తర్వాత తిరిగి తమ దేశానికి చేరి వారందరూ శరణార్థుల జాబితాలో వస్తారు. శరణార్థులు, వారి పిల్లలు పడుతున్న అమానవీయ వేదనలను గుర్తించి ఐరాస తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 20 జూన్ రోజున “ప్రపంచ శరణార్థి దినం (వరల్డ్ రెఫ్యూజీ డే)”ను 2001 నుంచి పాటించడం జరుగుతోంది.మరో దేశం నుంచి ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వచ్చిన శరణార్థులు కూడా సాధారణ మానవులే అని, వారికి కూడా కనీస మానవ హక్కులు వర్తిస్తాయని, వారితో ధైర్యాన్ని నింపడం, వారి పిల్లలకు విద్య వసతులు విస్తరించాలని, ఆకలి చావుల కోరల్లో చిక్కకుండా చూసుకోవాలని ప్రపంచ దేశాలకు అవగాహన పరచడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 ప్రపంచ శరణార్థి దినం ఇతివృత్తంగా “శరణార్థులకు సంఘీభావం ఉందాం” అనే అంశాన్ని నిర్ణయించారు. 2025 శరణార్థి వారం ఇతివృత్తంగా “సూపర్ పవర్‌గా పౌర సమాజం” అనే అంశాన్ని తీసుకున్నారు. శరణార్థులను కూడా సాధారణ పౌరులుగా చూడాలని, శత్రువులుగా భావించ వద్దని ఐరాస సూచిస్తున్నది. శరణార్థుల పట్ల సహానుభూతి చూపడం, కనీస మానవ హక్కులను కల్పించడం, వారికి సంఘీభావంగా ప్రచారాలు నిర్వహించడం, వారి జీవిత కథలను వినడం, వారి అనుభవాలను అర్థం చేసుకోవడం, వారి పట్ల రాజకీయ ఏకీకరణ జరగడం, వారి అభ్యున్నతికి నిధులు కేటాయించడం, వారి మనోభావాలను అర్థం చేసుకోవడం లాంటివి నిత్యం కొనసాగాలి.

**భారత్‌లో శరణార్థుల సమస్యలు:**

భారత్‌లోకి శ్రీలంక, మియాన్మార్, అఫ్ఘనిస్థాన్, టిబెట్, బంగ్లాదేశ్ లాంటి ఇరుగు పొరుగు దేశాల నుంచి వేల మంది శరణార్థులు భారత భూభాగంలోకి శరణార్థులుగా చేరడం కొనసాగుతున్నది. శ్రీలంకన్ తమిళులు, రెహింగ్యాలు, టిబెటన్లు, చక్మా-హజోంగ్‌లు, జూయిష్ వర్గాలు అధిక సంఖ్యలో భారత్‌కు రావడం, శరణార్థులుగా జీవితాలను కొనసాగించుకోవడం జరుగుతూ కొన్ని సార్లు మన దేశంలో శాంతి భద్రతల సమస్యలకు కూడా కారణం అవుతున్నారని కూడా భావించడంతో జరుగుతోంది. 2022 వివరాల ప్రకారం భారత్‌లో 46,000 మంది, అందులో 22,509 మంది రొహింగ్యాలు కూడా శరణార్థులు నమోదు అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. భారత్‌లో చేరిన శరణార్థులు అధిక శాతం పట్టణ ప్రాంతాల్లో స్థిరపడి అసంఘటిత పనుల్లో నిమగ్నం అవుతున్నారు. శరణార్థి కుటుంబాలకు చెందిన పిల్లలు 7 శాతం మాత్రమే విద్య కొనసాగిస్తున్నారని, 87 శాతం శరణార్థులు అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే జీవిస్తున్నారని తెలుసుకోవాలి. ప్రపంచ శరణార్థి దినం వేదికగా నిజమైన శరణార్థులను గుర్తించి వారికి కనీస వసతులను కల్పించడం, దురుద్దేశంతో భారత్‌లోకి చేరిన శరణార్థులను ఏరిపారేయడం నిరంతరం జరగాలి. నిస్సహాయ స్థితుల్లో శరణార్థులుగా చేరిన వారి కుటుంబాలకు కనీస అవసరాలు తీర్చడం, సహానుభూతితో వారికి గొడుగు పట్టడం, వారి పిల్లలకు చదువుకునే అవకాశాలు కల్పించడం, మానవీయ కోణంలో అక్కున చేర్చుకోవడం, వారికి వైద్య ఆరోగ్య వసతులు కల్పించం, వారిని మానవులుగా గౌరవించడం, సమానత్వ భావనలను ఆచరించడం, కనీస సహకారాలను అందించడం కొనసాగాలి.

ఊహించని సందర్భాల్లో పరాయి దేశంలోకి చేరిన శరణార్థులకు మానవ హక్కుల గొడుగు పడదాం, వారి శ్రేయస్సుకు పాటు పడదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఐబీరియాలో డిజిటల్ ఓవర్‌హాల్ కోసం హెచ్‌సిఎల్‌టెక్ తో అసిసా ఒప్పందం

భారతదేశం, జూన్ 2025– స్పెయిన్‌లోని ప్రముఖ ఆరోగ్య బీమా సంస్థ అయిన అసిసా, గ్లోబల్ టెక్ లీడర్ హెచ్‌సిఎల్‌టెక్ ను తన వ్యూహాత్మక ఐటి భాగస్వామిగా ఎంచుకుంది, ఇది డిజిటల్ పరివర్తనను నడిపించడానికి మరియు ఐబీరియన్ ప్రాంతంలో వ్యాపార విస్తరణకు మద్దతు ఇస్తుంది. ఈ సహకారం అసిసా యొక్క 2.2 మిలియన్ల క్లయింట్‌లకు కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడం మరియు కంపెనీ ఆవిష్కరణ సామర్థ్యాలను పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. హెచ్‌సిఎల్‌టెక్ అసిసా యొక్క ఐటి ప్లాట్‌ఫారమ్‌ల ఆధునీకరణకు నాయకత్వం వహిస్తుంది, కార్యాచరణ సామర్థ్యం మరియు చురుకుదనాన్ని మెరుగుపరచడానికి ఏఐ – ఆధారిత పరిష్కారాలను ఏకీకృతం చేస్తుంది. ఇందులో సౌకర్యవంతమైన, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడానికి సమగ్ర మెయిన్‌ఫ్రేమ్ ఆధునీకరణ ఉంటుంది. "ఈ భాగస్వామ్యం మా పరివర్తన ప్రయాణంలో కీలకమైన మైలురాయి" అని అసిసా యొక్క సిటిఓ జోస్ పెరీరా అన్నారు. "హెచ్‌సిఎల్‌టెక్ యొక్క నైపుణ్యంతో మా వ్యవస్థలను ఆధునీకరించడం వలన సేవా డెలివరీ మరియు స్కేలబిలిటీ మెరుగుపడుతుంది."
హెచ్‌సిఎల్‌టెక్ ఎగ్జిక్యూటివ్ వీపీ సుదీప్ లాహిరి మాట్లాడుతూ, " అసిసా యొక్క వ్యూహాత్మక లక్ష్యాలకు మద్దతు ఇవ్వడం మాకు గర్వకారణం. ఈ భాగస్వామ్యం ఐబీరియా పట్ల మా నిబద్ధతను మరియు వృద్ధి మరియు ఆవిష్కరణలకు ఆజ్యం పోసే ప్రభావవంతమైన ఐటి పరిష్కారాలను అందించడంపై పునరుద్ఘాటిస్తుంది" అని అన్నారు. ఈ సహకారం యూరప్‌లో, ముఖ్యంగా ఐబీరియన్ ద్వీపకల్పంలో హెచ్‌సిఎల్‌టెక్ యొక్క పెరుగుతున్న ఉనికిని నొక్కి చెబుతుంది మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ హెల్త్‌కేర్ ల్యాండ్‌స్కేప్‌లో ముందుండాలనే అసిసా దార్శనికతను ప్రతిబింబిస్తుంది. లోతైన డొమైన్ నైపుణ్యాన్ని తదుపరి తరం సాంకేతికతలతో కలపడం ద్వారా, అసిసా యొక్క ప్రస్తుత కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడమే కాకుండా కస్టమర్ నిశ్చితార్థం, డేటా భద్రత మరియు సేవా డెలివరీలో భవిష్యత్ ఆవిష్కరణలను కూడా ప్రారంభించే స్థితిస్థాపక ఐటి వెన్నెముకను సృష్టించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం.

## కోటక్ స్టాక్‌శాలను ప్రారంభించిన కోటక్ సెక్యూరిటీస్

ముంబై –దేశవ్యాప్తంగా ఇన్వెస్టర్లు, వ్యాపారులకు క్యాపిటల్ మార్కెట్ విద్యను అందించే ఉచిత బహుభాషా అభ్యాస వేదిక అయిన కోటక్ స్టాక్‌శాలను ప్రారంభించినట్లు భారతదేశ ప్రముఖ బ్రోకరేజ్ హౌస్‌లలో ఒకటైన కోటక్ సెక్యూరిటీస్ ప్రకటించింది. కోటక్ నియో యాప్ ద్వారా కూడా అందుబాటులో ఉన్న ఈ వేదిక రెండు ఫార్మాట్లలో అభ్యాసాన్ని అందిస్తుంది:
1. వీడియో ఆధారిత కోర్సులు: ప్రాథమిక, అధునాతన భావనలను కవర్ చేసే చిన్న, తేలిగ్గా అర్థం కాగల అధ్యాయాలను కలిగి ఉన్న మూడు నిర్మాణాత్మక కోర్సులు. ఇవి ప్రస్తుతం హింగ్లీష్‌లో అందుబాటులో ఉన్నాయి. త్వరలో ఆంగ్లంలో ప్రారంభించబడతాయి.
2. పాఠ్య ఆధారిత కోర్సులు: ఇంగ్లీష్, హిందీలో అందుబాటులో ఉన్న 200 కంటే ఎక్కువ సులభంగా అర్థం చేసుకోగల అధ్యాయాలుగా విభజించబడిన ఐదు సమగ్ర కోర్సులు. అదనపు ప్రాంతీయ భాషలు త్వరలో ప్రవేశపెట్టబడతాయి.
మార్చి 2025 నాటికి భారతదేశంలో 4.92 కోట్లకు పైగా యాక్టివ్ డీమ్యాట్ ఖాతాలున్నాయి. దీంతో నిర్మాణాత్మక, ఆచరణాత్మక అభ్యాస ఉత్పాదనల అవసరం పెరుగుతోంది. భారతదేశంలోని విభిన్న నేపథ్యాలకు చెంది, మార్కెట్‌లో పాల్గొనేవారికి ఆర్థిక అక్షరాస్యత, క్యాపిటల్ మార్కెట్లపై అధికనాణ్యత, ప్రాప్యత చేయగల కంటెంట్‌ను అందించడం ద్వారా కోటక్ స్టాక్‌శాల ఈ అవసరాన్ని తీరుస్తుంది.
వినూత్న అభ్యాస వేదిక ప్రారంభం గురించి కోటక్ సెక్యూరిటీస్ ఎండీ, సీఈఓ శ్రీపాల్ షా, "కోటక్ సెక్యూరిటీస్‌లో, ఆర్థిక సాధికారత జ్ఞానంతో ప్రారంభమవుతుందని మేం నమ్ముతున్నాం. అని అన్నారు.

## డెట్టాల్ కొత్త ఫ్రెష్ సోప్స్: 12 గంటల తాజాదనంతో 'ఆల్వేజ్ రెడీ'




న్యూఢిల్లీ, జూన్ 17, 2025: డెట్టాల్, వ్యక్తిగత పరిశుభ్రతలో పేరొందిన బ్రాండ్, ఇప్పుడు కోలోన్ ఫ్రెష్ మరియు లైమ్ ఫ్రెష్ సోప్స్‌తో 12 గంటల తాజాదనాన్ని అందిస్తున్న కొత్త ఆఫరింగ్‌ను భారత మార్కెట్‌కు పరిచయం చేసింది. దీని ప్రధాన ఉద్దేశ్యం %–% దుర్వాసనతో కలిగే అసౌకర్యాలను తొలగించి, ప్రజలలో రోజంతా తాజా అనుభూతిని కలిగించడం ద్వారా వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే.
ఆత్మవిశ్వాసానికి తాజాదనం కీలకం
ప్రయాణాలు, సమావేశాలు లేదా పెద్ద కార్యక్రమాల సమయంలో వచ్చిన దుర్వాసన అనేక మందికి అసౌకర్యాన్ని కలిగించగలదు. డెట్టాల్ ఫ్రెష్ 99.9% క్రిములను తొలగించడంతోపాటు 12 గంటల పాటు తాజాదనాన్ని ఇస్తుంది. దీంతో వినియోగదారులు ఎప్పుడైనా "ఆల్వేజ్ రెడీ"గా ఉండగలుగుతారు.
వినూత్న పరిమళాల ఎంపిక
కోలోన్ ఫ్రెష్ పూజనీయమైన, ఆకర్షణీయమైన సువాసనతో శరీరాన్ని తాజాగా ఉంచుతుంది. లైమ్ ఫ్రెష్凹 ఉల్లాసభరితమైన నిమ్మ పరిమళంతో పండుగలూ, రోజూ ఉపయోగించడానికి సరైన ఎంపికగా నిలుస్తుంది. ఈ ప్రొడక్ట్స్ వినియోగదారుల దైనందిన జీవితాన్ని సునాయాసంగా చేస్తాయని డెట్టాల్ నమ్ముతోంది.
రెకిట్ దక్షిణాసియా మార్కెటింగ్ డైరెక్టర్ స్పందన
రెక్కిట్ హెల్త్ దక్షిణాసియా మార్కెటింగ్ డైరెక్టర్ కనిక కల్రా మాట్లాడుతూ, "వాస్తవమైన ఆత్మవిశ్వాసం తాజాదనంతో వస్తుంది. డెట్టాల్ తాజాదనాన్ని అందించడమే కాకుండా, ప్రజలను అవకాశం ఉన్నప్పుడల్లా సిద్ధంగా ఉండేలా చేస్తోంది," అని వివరించారు. డెట్టాల్ ఈ కొత్త ఆఫరింగ్‌తో తన రక్షణ వాగ్దానాన్ని మరింత విస్తరిస్తోందని ఆమె చెప్పారు.
ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రచారం
ఈ ప్రచారంలో భాగంగా రెండు ప్రకటన ఫిల్మ్‌ను మెక్‌కాన్ వరల్డ్ గ్రూప్ రూపొందించింది. ప్రసూన్ జోషి నేతృత్వంలో రూపొందిన ఈ ప్రకటనలు %–% ఒకటి స్టార్టప్ సమర్పణ, మరొకటి నైట్ క్లబ్ ప్రదర్శన నేపథ్యాల్లో, తాజాదనం అందించే ఆత్మవిశ్వాసాన్ని హైలైట్ చేశాయి.
ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే తాజా జీవనం
డెట్టాల్ ఇప్పుడు కేవలం రక్షణను మాత్రమే కాక, వ్యక్తిగత ఆత్మవిశ్వాసాన్ని బలోపేతం చేసే తాజాదనాన్ని అందిస్తూ భారతీయుల జీవనశైలిలో భాగమవుతోంది. "మీరు తాజాగా అనిపిస్తే %–% మీరు ఉత్తమంగా ఉంటారు. మీరు ఉత్తమంగా ఉన్నప్పుడు %–% మీరు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు" అనే సందేశంతో డెట్టాల్ తన కాంపెయిన్‌ను ముందుకు తీసుకెళ్తోంది

## టాటా ఏఐఏ యులిప్ ఫండ్లు

### మార్కెట్‌ను మించిన ప్రదర్శన

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లు (యులిప్స్) మార్కెట్ బెంచ్‌మార్క్‌లను మించి రాబడులు ఇచ్చాయి. దీర్ఘకాలిక వృద్ధి మరియు జీవిత బీమా బ.ˇ(ద ˇ తˇ న ం సమన్వయంతో అందిస్తూ పాలసీదారులకు అధిక విలువను కల్పిస్తున్నాయి.
5 ఏళ్ల గమనిక (సీఏజీఆర్):
మల్టీ క్యాప్ ఫండ్: 31.40% (బెంచ్‌మార్క్: 22.70%),టాప్ 200 ఫండ్: 32.30% (బెంచ్‌మార్క్: 22.70%),ఇండియా కన్జంప్షన్ ఫండ్: 30.44% (బెంచ్‌మార్క్: 22.70%)
(2025 మే 30 నాటికి గణాంకాలు)
టాటా ఏఐఏకి 99.93% ఏయుఎం పై మార్నింగ్‌స్టార్ నుంచి 4 లేదా 5 స్టార్ రేటింగ్ ఉండగా, ప్రైవేట్ రంగ సగటు కేవలం 29% మాత్రమే. ఫండ్ మేనేజ్‌మెంట్‌లో సంస్థకు ఉన్న అనుభవం నిలకడైన రాబడులకు దోహదం చేస్తోంది.
ఇతర తాజా ఫండ్ల పనితీరు (2025 మే 30 నాటికి):
ఎమర్జింగ్ ఆపర్చునిటీస్ ఫండ్: 29.44% రాబడి,డైనమిక్ అడ్వాంటేజ్ ఫండ్: 23.56%,సస్టైనబుల్ ఈక్విటీ ఫండ్: 22.24%,స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్: 37.42%,ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్: 17.80%
టాటా ఏఐఏ సీఐవో హర్షద్ పాటిల్ మాట్లాడుతూ, కంపెనీ బాటమ్–అప్ స్టాక్ సెలెక్షన్ వ్యూహం, సమగ్ర పరిశోధన విధానం ఫండ్ ప్రదర్శనను మెరుగుపరిచిందన్నారు. పాలసీదారులకు రాబడులు మరియు రక్షణను సమర్థవంతంగా అందించడమే వారి లక్ష్యమని పేర్కొన్నారు.
2025 మే 31 నాటికి టాటా ఏఐఏ ఏయుఎం రూ.1.30 లక్షల కోట్లను దాటి, ఏటా 27.08% వృద్ధిని నమోదు చేసింది. ఇది బలమైన పెట్టుబడుల ఫలితాలతో పాటు, వ్యక్తిగత న్యూ బిజినెస్ ప్రీమియం ఆదాయంలో అభివృద్ధి కారణంగా సాధ్యమైంది.

# మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగింపు

## సెన్సెక్స్ 82 పాయింట్లు, నిఫ్టీ 18 పాయింట్లు నష్టంలో



ముంబయి: స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్లలో కనబడుతున్న బలహీన సంకేతాలు, క్రూడ్ ఆయిల్ ధరల్లో అనిశ్చితి వృద్ధి వంటి అనేక ప్రతికూల అంశాలు మార్కెట్‌పై ప్రభావం చూపించాయి. దీంతో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో సూచీలు మోస్తరు శ్రేణిలో కదలాడి చివరికి స్వల్ప నష్టాలతో ముగిశాయి.
రోజంతా ఒత్తిడిలో నడిచిన సూచీలలో బ్లూచిప్ స్టాక్స్ లిమిటెడ్ మార్పులతో కదలాడగా, మిడ్‌క్యాప్ మరియు స్మాల్క్యాప్ స్టాక్స్ మాత్రం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,403.94 వద్ద ప్రారంభమై, ఇంట్రాడేలో 81,191.04 నుంచి 81,583.94 పాయింట్ల మధ్య కదలాడింది. చివరకు 82 పాయింట్ల నష్టంతో 81,361.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 18.80 పాయింట్ల నష్టంతో 24,793.25 వద్ద స్థిరపడింది.
రూపాయి మారకం విలువ డాలరుతో పోల్చితే 86.72గా నమోదైంది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా షేర్లు నష్టాల్లో ముగియగా, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఎల్‌అండ్‌టీ, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ సుజుకీ షేర్లు లాభాల్లో కనిపించాయి.
అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76.90 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు ధర 3,392 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ట్రంప్ ప్రభుత్వం అమలు చేసిన ప్రతీకార సుంకాలపై 90 రోజుల విరామ గడువు ముగింపు సమీపిస్తున్న నేపథ్యంలో మార్కెట్లు మరింత అప్రమత్తంగా మారినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# సిప్లాడ్ లైన్ బ్రాండ్ అంబాసిడర్ గా నీనా గుప్తా




కన్స్యూమర్ హెల్త్ కేర్ లో అగ్రగామి సంస్థ అయిన సిప్లా హెల్త్ తన తాజా క్యాంపెయిన్ "సిప్లాడ్ లైన్– ఆప్కా ఫాస్ట్ ఎయిడ్ ఎక్స్‌పర్ట్"లిను ప్రముఖ నటి నీనా గుప్తా బ్రాండ్ అంబాసిడర్ గా ప్రారంభించింది. కోతలు, గాయాలు, కాలిన గాయాలు మరియు అంటువ్యాధులకు భారతదేశం యొక్క నంబర్ 1 నమ్మకమైన పరిష్కారంగా సిప్లాడ్ లైన్ స్థానాన్ని ఈ ప్రచారం బలపరుస్తుంది – ఇది చాలా అవసరమైన సమయంలో వేగంగా ప్రభావవంతమైన వైద్యం అందిస్తుంది.
ప్రతి సెకను లెక్కించబడే ప్రపంచంలో, కోతలు, కాలిన గాయాలు మరియు దెబ్బలు వంటి రోజువారీ గాయాలు కొత్త అనుభవాల వైపు ఒక వ్యక్తి యొక్క ప్రయాణానికి ఆటంకం కలిగిస్తాయి. వినియోగదారులు ఆలస్యం చేయకుండా వారి దైనందిన జీవితంలోకి తిరిగి రావడానికి శక్తినిచ్చే తొందరగా పని చేసే నమ్మదగిన పరిష్కారాన్ని కోరుకుంటారు. దాని పోవిడోన్ అయోడిన్ ) ఫార్ములా మద్దతుతో, సిప్లాడిన్ చర్మంపై ఎక్కువసేపు ఉంటుందని, లోతుగా చొచ్చుకుపోతుందని మరియు కేవలం 30 సెకన్లలో పనిచేయడం ప్రారంభిస్తుందని నిరూపించబడింది, ఇది ప్రథమ చికిత్స మాత్రమే కాదు నిజమైన ఫాస్ట్ ఎయిడ్ నిపుణుడు.
ఈ ప్రచారంపై సిప్లా హెల్త్ లిమిటెడ్ ఎండీ, సీఈఓ శివమ్ పురి మాట్లాడుతూ.. సిప్లాడ్ లైన్ చాలా కాలంగా ప్రథమ చికిత్సలో నమ్మకమైన పేరు, ఇది భారతదేశం యొక్క నంబర్ 1 యాంటీసెప్టిక్ ఆయింట్మెంట్. మా కొత్త 'ఫాస్ట్ ఎయిడ్' ప్రచారంతో, మేము సకాలంలో సంరక్షణను అందించడానికి ప్రయత్నిస్తున్నాము, చాలా అవసరమైనప్పుడు వేగంగా పని చేసే ఒక ప్రభావవంతమైన ఉపశమనాన్ని అందిస్తున్నాము. ఈ తాజా కథనం పట్టణ మరియు గ్రామీణ భారతదేశం రెండింటిలోనూ ప్రతి ఇంటికి అవసరమైన విశ్వసనీయమైన కుటుంబంలో సిప్లాడిన్ స్థిరమైన స్థానాన్ని పొందింది. ఈ సందేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడటానికి నీనా గుప్తా తన ప్రామాణికతను మరియు విస్తృత విజ్ఞప్తిని తీసుకురావడం మాకు సంతోషంగా ఉంది. అన్నారు.
నటి మరియు బ్రాండ్ అంబాసిడర్ నీనా గుప్తా, తన అసోసియేషన్ గురించి తన ఉత్సాహాన్ని పంచుకున్నారు, "జీవితాన్ని ముఖాముఖిగా ఎదుర్కోవడాన్ని నమ్మే వ్యక్తిగా, అదే పని చేసే ఉత్పత్తితో అసోసియేట్ అవ్వాలనే ఆలోచనను నేను ఇష్టపడతాను. సిప్లాడిన్ వేగంగా పని చేసే, నమ్మదగిన మరియు ఎక్కువ ఉపయోగాలు కలిగినది, ఇది నేను చేసే పాత్రలను గుర్తు చేస్తుంది. ఈ ప్రచారంలో భాగం కావడం ఒక మధురానుభూతి' అని పేర్కొన్నారు.
సుబ్రమణ్యేశ్వర్ ఎస్ గ్రూప్ సీఈఓ – ఇండియా అండ్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ – ఏపీఏసీ, ముల్లెన్ లోవ్ గ్లోబల్ మాట్లాడుతూ, సిప్లాడిన్ తన రకాలలో నాయకత్వ స్థానాన్ని చాలాకాలంగా కలిగి ఉంది, కానీ నిజమైన నాయకత్వం యథాతథ స్థితిని కొనసాగించడంలో కాదు, నిరంతరం అడ్డంకిని పెంచడంలో ఉంది. ఒక నాయకుడు మరింత విలక్షణంగా ఎలా నడిపించగలడు అని మమ్మల్ని మనం ప్రశ్నించుకున్నాం. ప్రథమ చికిత్సలో ఒక కీలకమైన అవసరం – వేగం – ఒక శక్తివంతమైన ఆలోచనలో సమాధానం ఉద్భవించింది. అప్పుడే మేము సిప్లాడిన్ ను కేవలం ఒక ఉత్పత్తిగా కాకుండా, ఒక పరిష్కారంగా పునర్నిర్మించాముఫస్ట్ ఎయిడ్ పరిష్కారాల ప్రపంచంలో ఒక ఫాస్ట్ ఎయిడ్ నిపుణుడు."
లోవే లింటాస్ ప్రెసిడెంట్ (క్రియేటివ్) సర్వేష్ రాయ్కర్ మాట్లాడుతూ.. "ప్రాబ్లమ్–సొల్యూషన్ కమ్యూనికేషన్ విధానంలో ఫస్ట్ ఎయిడ్ సొల్యూషన్స్ కేటగిరీ చాలా ఊహించదగినది. కొత్త స్వరంతో ఈ సమస్యలను ఛేదించాల్సిన అవసరం ఉంది. అల్ట్రా పనితీరుతో సమర్థవంతమైన బాస్ యొక్క ఆలోచన మరియు సమయాన్ని వృధా చేయకుండా విషయాలను చక్కదిద్దడానికి ఆమె తపన మా రిఫ్రెష్ బ్రాండ్ ఆలోచనను ప్రారంభించడానికి సరైన నేపథ్యంగా పనిచేసింది – ఫస్ట్ ఎయిడ్' నుండి 'ఫాస్ట్–ఎయిడ్' నిపుణుడికి మారడం. జాతీయ అవార్డు గ్రహీత దర్శకుడు వివేక్ దూబే దర్శకత్వం వహించిన నీనా గుప్తా, ఆమె కార్యదర్శి శశి వర్మ జీవిత చరిత్రలు అప్రయత్నంగా మా కొత్త వేగాన్ని సజీవంగా తీసుకురావడంతో పాటు ప్రేక్షకుల ముఖాల్లో చిరునవ్వును కూడా తెస్తాయి.
ఎక్కువ రీచ్ మరియు నిమగ్నతను నిర్ధారించడానికి ఈ ప్రచారం ఇప్పుడు టీవీ, డిజిటల్, ప్రింట్, ఓహెచ్ మరియు ట్రేడ్ విజిబిలిటీ ఆస్తులలో ప్రత్యక్ష ప్రసారం చేయబడింది.

# క్లీన్ ఇండియాకు తోడుగా విద్యార్థులకు ఐటీసీ వావ్ గుర్తింపు



ముఖ్య అతిథులుగా ప్రభుత్వ, సంస్థల ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల కృషికి గౌరవం
కోయంబత్తూర్‌లో జూన్ 17న ఐటీసీ లిమిటెడ్ నిర్వహించిన "వెల్‌బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్)" ఇంటర్‌స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్‌షిప్ 2024%–%25 అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు పాఠశాలలు 'క్లీన్ ఇండియా మిషన్' లక్ష్య సాధనకు చేసిన సహకారాన్ని గుర్తిస్తూ వారిని సత్కరించడం జరిగింది. ఐటీసీ యొక్క పేపర్‌బోర్డ్స్ %ฉ% స్పెషాలిటీ పేపర్స్ డివిజన్ ఆధ్వర్యంలో ది గ్రాండ్ రీజెంట్ హోటల్‌లో నిర్వహించిన ఈ వేడుకలో అనేక ప్రముఖులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి కోయంబత్తూర్ అదనపు కలెక్టర్ (అభివృద్ధి) సంకేత్ బల్వంత్ వాఘే, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఐటీసీ లిమిటెడ్ సంస్థ నుంచి హెచ్ ఆర్ %ฉ% సిఎస్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిబ్బంకర్ బంద్యోపాధ్యాయ, మిల్ ఆపరేషన్స్ యూనిట్ హెడ్ వి. మురళి, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.ఎన్.ఎన్. ఉమాకాంత్‌లు పాల్గొన్నారు. విద్యార్థులకు మెడల్స్, అవార్డులు అందజేస్తూ, వారి భాగస్వామ్యాన్ని ప్రశంసించారు.
భారీగా విద్యార్థుల స్పందన %–% ప్రేరణాత్మక భాగస్వామ్యం
2024%–%25 సంవత్సరానికి జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌కు దక్షిణ భారతదేశం మొత్తంలో నుండి అఖండ స్పందన లభించింది. 2482 పాఠశాలల నుండి 85,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 118 మెట్రిక్ టన్నుల పొడి వ్యర్థాలను రీసైక్లింగ్‌కి పంపించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో వ్యర్థాల విభజన, బాధ్యతాయుత నడవడి పట్ల అవగాహన పెంచింది. ఐసిఎస్ఇ, సిబిఎస్ఇ, ఎస్ఎస్‌సి బోర్డులకు చెందిన పాఠశాలలన్నీ ఇందులో భాగమయ్యాయి.
విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, శుద్ధతా ప్రతిజ్ఞ ప్రధాన ఆకర్షణ
ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది పాల్గొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథి నేతృత్వంలో "శుద్ధతా ప్రతిజ్ఞ" వేడుక ముఖ్యమైన ఘట్టంగా నిలిచింది. పాల్గొన్న ప్రతిఒక్కరూ పరిశుభ్రత పట్ల తమ నిబద్ధతను ప్రకటించారు.
వావ్ కార్యక్రమం ప్రభావం %ฉ% విస్తరణ
2007లో ప్రారంభమైన ఐటీసీ యొక్క వావ్ కార్యక్రమం, ఈ రోజు దక్షిణ భారతదేశం అంతటా 72 లక్షల గృహాల్లోని 2.9 కోట్ల పౌరులను చేరుకుంది. ఇది 71 లక్షల మందికి పైగా విద్యార్థులను అవగాహన కల్పించి, 17,900 కంటే ఎక్కువ వ్యర్థాల సేకరణదారులకు ఉపాధి కల్పించింది. ఏటా 67,100 మెట్రిక్ టన్నుల రీసైకిలబుల్ వ్యర్థాలు సేకరించబడుతున్నాయి. తమిళనాడులో మాత్రమే 221 వార్డుల్లో 6 లక్షల కుటుంబాలను ఈ కార్యక్రమం కవర్ చేసింది.
స్థిరత్వ లక్ష్యాలకు తోడుగా విద్యార్థుల్లో మార్పు వృత్తాకార ఆర్థిక వ్యవస్థను పురోగతిపథంలో నడిపేందుకు, ఐటీసీ వావ్ ఒక బలమైన చొరవగా నిలుస్తోంది. యువతలో పర్యావరణ బాధ్యతా భావాన్ని పెంపొందించి, స్థిరమైన అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఈ కార్యక్రమం విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ఐటీసీ, ప్రభుత్వ, పాఠశాలల సహకారంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భారతదేశం లక్ష్యానికి చేరువవుతోంది.

## స్వదేశీ జెట్ ఇంజిన్ యుఎవీ టెక్నాలజీలను ఆవిష్కరించిన వంశీ ఏరోస్పేస్ గ్రూప్




హైదరాబాద్ : భారతీయ విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయిని అధిగమించేలా.. హైదరాబాద్‌కు చెందిన, అత్యంత కచ్చితమైన విడిభాగాల తయారీలో అగ్రగామిగా ఉన్న రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ తన డిఫెన్స్, ప్రొపల్షన్ టెక్నాలజీలను 55వ అంతర్జాతీయ ప్యారిస్ ఎయిర్ షోలో ఆవిష్కరించింది. స్వదేశీ మైక్రోటర్బో ఇంజన్ల నుంచి అత్యధిక పనితీరు కనబరిచే కమికేజ్ డ్రోన్ల వరకు కంపెనీ అంతర్జాతీయ విస్తరణ వ్యూహం, రక్షణ రంగంలో భారతదేశ స్వయంసమృద్ధి సామర్థ్యాలకు నిదర్శనంగా ఉన్నాయి. "మన దేశ ఏరోస్పేస్ ప్రొపల్షన్ రంగం చారిత్రక ముందడుగు వేయడాన్ని ఈ ఇంజన్ ప్రతిబింబిస్తుంది. కొన్ని సంవత్సరాల పాటు పరిశోధన, అభివృద్ధి చేసి, అత్యంత కచ్చితత్వంతో తయారుచేసి, రక్షణ పరిజ్ఞానంలో పూర్తి స్వయం సమృద్ధిని సాధించామనడానికి ఇది నిదర్శనం" అని రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీ వికాస్ తెలిపారు.

## యాక్సిస్ బ్యాంక్- బోట్- మాస్టర్‌కార్డ్ భాగస్వామ్యం




యాక్సిస్ బ్యాంక్, భారతదేశపు ప్రముఖ వేరబుల్ బ్రాండ్ బోట్‌మరియు గ్లోబల్ పేమెంట్స్ దిగ్గజం మాస్టర్‌కార్డ్‌తో కలిసి 'వేవ్ ఫార్చ్యూన్' పేరుతో ఆధునిక ఎన్ఎఫ్‌సీ ఆధారిత స్మార్ట్‌వాచ్‌ను మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. రూ.3,299 ధరతో (ఆఫర్ ధర రూ.2,599) లభిస్తున్న ఈ స్మార్ట్‌వాచ్, యూజర్లకు సురక్షితమైన మరియు నిరాటంకమైన కాంటాక్ట్‌లెస్ చెల్లింపులను కల్పిస్తుంది. ఇది నూతన తరానికి తగిన డిజైన్, వేగవంతమైన లావాదేవీలకు అనుకూలంగా ఉండే విధంగా రూపొందించబడింది.
ఈ వాచ్ ద్వారా యాక్సిస్ బ్యాంక్ డెబిట్, క్రెడిట్ కార్డుదారులు తమ కార్డులను బోట్ యొక్క క్రెస్ట్ పే యాప్ ద్వారా టోకెనైజ్ చేసి భద్రంగా స్టోర్ చేసుకోవచ్చు. మాస్టర్‌కార్డ్ టోకెనైజేషన్ టెక్నాలజీ మరియు ట్యాపీ టెక్నాలజీస్ మద్దతుతో, కార్డ్ పిన్ లేకుండా రూ.5,000 వరకు ఒకే స్టెప్‌లో పేమెంట్ చేయడం సాధ్యమవుతుంది. ఈ భాగస్వామ్యం యూజర్లకు సౌకర్యవంతమైన పేమెంట్ అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా సాగుతోంది.
వేవ్ ఫార్చ్యూన్ ఉపయోగించే యూజర్లు తమ లింక్డ్ కార్డులకు సంబంధించిన రివార్డులు, బెనిఫిట్స్‌ను కూడా ఆస్వాదించగలుగుతారు. మాస్టర్‌కార్డ్, వీసా నెట్‌వర్క్‌లలో ఇది పూర్తిగా పని చేస్తుంది. టోకెనైజేషన్ సౌలభ్యంతో వినియోగదారులు తమ కార్డులను సురక్షితంగా వాచీ స్ట్రాప్‌లోనే వాడుకోవచ్చు, రోజువారీ లావాదేవీలను సులభతరం చేసుకోవచ్చు.
బోట్ సీఈఓ సమీర్ మెహతా మాట్లాడుతూ, "మణికట్టు ద్వారా చెల్లింపులు చేయగల సాంకేతికతను అందించడంలో బోట్ భాగస్వామిగా ఉండటం గర్వకారణం," అని అన్నారు. మాస్టర్‌కార్డ్ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ అగర్వాల్ "వేరబుల్ పేమెంట్లు భవిష్యత్ చెల్లింపుల్లో కీలక పాత్ర పోషించనున్నాయి" అని హైలైట్ చేశారు. యాక్సిస్ బ్యాంక్ ప్రెసిడెంట్ ఆర్నికా దీక్షిత్ మాట్లాడుతూ, వినూత్న డిజిటల్ బ్యాంకింగ్ పరిష్కారాల కోసం భాగస్వామ్యాలను విస్తరిస్తున్నామని చెప్పారు.
అదనంగా, ఈ వాచ్ ఫిట్‌నెస్ మోనిటరింగ్, వాచ్ ఫేస్ స్టూడియో, బ్లూటూత్ కాలింగ్, సన్‌లైట్–ఫ్రెండ్లీ 1.96" హెచ్‌డీ డిస్‌ప్లే, బోట్ కాయిన్ల ఫీచర్ లాంటి ఫంక్షన్‌లతో వస్తుంది. ఇది మణికట్టుపై ఫ్యాషన్, టెక్నాలజీ, పేమెంట్ %–% మూడు అనుభవాలను కలిపిన ఒక అద్భుతమైన పరిష్కారంగా నిలుస్తుంది.

## భారతదేశ ఆర్థిక నాయకులకు వార్టన్ సిఎఫ్ఓ ప్రోగ్రామ్

ఎమెరిటస్ సహకారంతో వార్టన్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, సీనియర్ ఫైనాన్స్ నాయకులను ప్రపంచ ఆర్థిక వ్యూహ నైపుణ్యంతో సన్నద్ధం చేయడానికి భారతదేశంలో తన ప్రతిష్టాత్మక చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సిఎఫ్ఓ) ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఈ చర్య 2027–28 నాటికి 5 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారాలనే భారతదేశ ప్రతిష్టాత్మక దార్శనికతకు అనుగుణంగా ఉంది, ఎందుకంటే సిఎఫ్ఓ ల పాత్ర వ్యూహాత్మక వ్యాపార వృద్ధికి కేంద్ర స్తంభంగా పరిణామం చెందుతుంది.
జనరేటివ్ ఏఐ వంటి సాంకేతికతలు ఆర్థిక విధులను పునర్నిర్మిస్తున్న సమయంలో ఈ కార్యక్రమం వస్తుంది. ఈయ్ టిఎఫ్ఓ సర్వే 2024 ప్రకారం, 94% భారతీయ సిఎఫ్ఓ లు జెనాఐ పన్ను కార్యకలాపాలను గణనీయంగా ప్రభావితం చేస్తుందని నమ్ముతున్నారు. ఇది భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న ఆర్థిక నాయకుల అత్యవసర అవసరాన్ని హైలైట్ చేస్తుంది.
వార్టన్ సిఎఫ్ఓ ప్రోగ్రామ్ సిఎఫ్ఓ లు, ఫైనాన్స్ వీపీలు మరియు 10–15 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉన్న ఫైనాన్షియల్ డైరెక్టర్లు వంటి సీనియర్ ఫైనాన్స్ నిపుణుల కోసం రూపొందించబడింది. ఎంఎన్‌సిలు మరియు మధ్య తరహా సంస్థలలో తమ వ్యూహాత్మక ప్రభావాన్ని పెంచుకోవాలనుకునే లేదా అగ్ర ఆర్థిక పాత్రల్లోకి మారాలని చూస్తున్న నాయకులకు ఇది అనువైనది.
ఈ 6 నెలల మిశ్రమ కార్యక్రమం సెప్టెంబర్ 2025లో ప్రారంభమవుతుంది మరియు ప్రత్యక్ష ఆన్‌లైన్ సెషన్‌లను అసమకాలిక అభ్యాసంతో మిళితం చేస్తుంది. భారతదేశంలోని రెండు ఇమ్మర్షన్ అనుభవాలు (ఒక్కొక్కటి 2 మరియు 3 రోజులు) పాల్గొనేవారు మాస్టర్‌క్లాస్‌లకు హాజరు కావడానికి, పరిశ్రమ నిపుణులతో సంభాషించడానికి మరియు వార్టన్ పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌తో నిమగ్నమవ్వడానికి అనుమతిస్తాయి.
వార్టన్ యొక్క ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాత అధ్యాపకులు – డేవిడ్ వెస్సెల్స్, మేరీ–హంటర్ మెక్‌డొన్నెల్ మరియు రాహుల్ కపూర్ – భారతీయ సందర్భానికి అనుగుణంగా వాస్తవ–ప్రపంచ కేస్ స్టడీస్ మరియు ఫ్రేమ్‌వర్క్‌లను ఉపయోగించి బోధించడం ఈ ప్రోగ్రామ్ ముఖ్యాంశాలలో ఉంది. పాఠ్యాంశాలు ఆర్థిక వ్యూహం, ఏఐ అంతరాయం, స్థిరత్వం, కార్పొరేట్ పాలన మరియు ప్రపంచ నాయకత్వంపై విస్తరించి ఉన్నాయి. కార్యక్రమాన్ని పూర్తి చేసే పాల్గొనేవారు వార్టన్ ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ సర్టిఫికేట్‌ను అందుకుంటారు మరియు ప్రత్యేకమైన నెట్‌వర్కింగ్ అవకాశాలను పొందుతారు. ఈ కోర్సు భారతీయ ఆర్థిక నాయకులకు వారి కెరీర్‌లను వేగవంతం చేయడానికి, ఆవిష్కరణలను స్వీకరించడానికి మరియు మారుతున్న ఆర్థిక దృశ్యంలో దీర్ఘకాలిక విలువ సృష్టి వైపు వారి సంస్థలను నడిపించడానికి అధికారం ఇస్తుంది.

## పాలమూరు బయోసైన్స్ మూసివేతకు డిమాండ్

భారతదేశంలోని అతిపెద్ద జంతు సంరక్షణ నెట్‌వర్క్ అయిన ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ యానిమల్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ఐఏపిఓ) ఆధ్వర్యంలో పనిచేసే 20కి పైగా జంతు హక్కుల సంస్థలు, తెలంగాణలోని మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న పాలమూరు బయోసైన్సెస్ సంస్థను తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.
ఈ సంస్థ శాస్త్రీయ ప్రయోగాల పేరుతో జంతువులపై తీవ్రమైన హింస జరుపుతోందని ఆరోపిస్తూ, కమిటీ ఫర్ ది కంట్రోల్ అండ్ సూపర్‌విజన్ ఆఫ్ ఎక్స్‌పెరిమెంట్స్ ఆన్ యానిమల్స్ (సిసిఎస్ఈఏ)కు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.
పాలమూరు బయోసైన్సెస్ సంస్థ వద్ద 800 కుక్కల సామర్థ్యం ఉన్న స్థలంలో 1,500 కుక్కలను నిర్బంధించి, జంతు సంక్షేమ చట్టాలకు విరుద్ధంగా దుర్వినియోగం చేస్తున్నారని, తగిన బ్రీడింగ్ నిబంధనలు పాటించకపోవడమే కాకుండా, కుక్కలపై హింసాత్మక ప్రయోగాలు చేస్తున్నట్లు ఫోటో, వీడియో ఆధారాల ద్వారా నిరూపణ అయిందని తెలిపారు.
ఈ ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తం చేసిన జంతు హక్కుల కార్యకర్తలు, సంస్థలపై ఉన్న అన్ని అనుమతులను రద్దు చేయాలని, ప్రస్తుతం ఉన్న ప్రయోగాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
ఎఫ్ఐఏపిఓ సీఈఓ భారతి రామచంద్రన్ మాట్లాడుతూ, శాస్త్రీయ పురోగతికి క్రూరత్వం మూల్యంగా చెల్లించకూడదని, జంతువుల బాధకు అంతు చెప్పేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే సంస్థలో ఉన్న జీవ జంతువులకు పునరావాసం కల్పించాలి అని స్పష్టం చేశారు.



# పోలవరంలో డీ వాటరింగ్ ప్రారంభం

● పూజ చేసిన జలవనరుల శాఖ , ఎంఈఐఎల్ అధికారులు ● త్వరలో గ్యాప్ 1 నిర్మాణ పనులు ప్రారంభం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం ప్రాజెక్ట్ లో కీలకమైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యామ్ (ఈ సి ఆర్ ఎఫ్) నిర్మాణ పనులు చేపట్టేందుకు అనువుగా ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల మధ్య నిల్వ ఉన్న నీటిని తోడివేసే పనిని గురువారం ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ ఈఈ డి.శ్రీనివాస్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్) జనరల్ మేనేజర్ గంగాధర్ ఈ సందర్భంగా డీ వాటరింగ్ జరిగే ప్రాంతంలో పూజలు నిర్వహించారు. ఆ తరువాత నీటి తోడకాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మోటార్ల ద్వారా ప్రారంభించారు. పోలవరం ప్రాజెక్ట్ గ్యాప్ 1 నిర్మించాలంటే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ల మధ్య నిర్మాణ ప్రాంతంలో నీటి లెవల్ తక్కువగా ఉండాలి. ప్రస్తుతం అక్కడ 16 మీటర్ల కంటే ఎక్కువ నీటి లెవల్ ఉంది. అది 15 మీటర్ల కంటే తక్కువకు చేరే వరకు నీటి తోడకాన్ని చేపడతారు. ఈ సి ఆర్ ఎఫ్ లో భాగంగా గ్యాప్ 1 నిర్మాణాన్ని ఆ వెంటనే చేపడతారు. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అనువుగా ప్రస్తుతం మట్టి తవ్వకం పనులు గ్యాప్ 1 నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్నాయి. ప్రస్తుతం నీటి నిల్వలను తగ్గించేందుకు శక్తీవంతమైన మోటార్లను వాడుతున్నారు. 80 హార్స్ పవర్ సామర్థ్యం ఉన్న మొత్తం 180 మోటార్లను నీటి తోడకానికి వినియోగించనున్నారు. ఇప్పటికే 86 మోటార్లను సిద్ధం చేశారు. తొలిరోజు 15 మోటర్లతో నీటి తోడకం ప్రారంభించారు. నీటి తోడకం పెంచేందుకు మోటర్లను క్రమక్రమంగా పెంచుకుంటూ పోతామని జలవనరుల శాఖ అధికారులు తెలిపారు.

# పరిశోధన, ఆవిష్కరణ, మా ప్రయత్నం

● పర్యావరణ వ్యవస్థ మరింతగా పెంచడానికి కట్టుబడి ఉన్నాం ● క్యూ ఎస్ ర్యాంకింగ్స్ 2026పై ప్రధాని మోడీ స్పందన ● భారతీయ విశ్వ విద్యాలయాలు విద్యాసంస్థలకు ట్వీట్లు ● గత దశాబ్ద కాలంలో ప్రవేశపెట్టిన పరివర్తనాత్మక విద్యా సంస్కరణలకు ఈ ప్రగతి నిదర్శనం ● తన సామాజిక మాధ్యమంలో పలు ప్రశంసలతో ట్వీట్లు



న్యూఢిల్లీ, జూన్ 19 క్యూ ఎస్ వరల్డ్ యూనివర్సిటీ 2026 ర్యాంకింగ్స్లో భారతదేశం పనితీరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు, ఇది విద్యకు సానుకూల వార్తలను తీసుకువస్తుందని మరియు ప్రభుత్వం యువతకు ప్రయోజనాలను అందించడానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ సోషల్ మీడియా పోస్టుకు ప్రతిస్పందిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ప్రధాని మోదీ ఎక్స్ పై తన పోస్ట్లో ఇలా రాశారు, "క్యూ ఎస్ వరల్డ్ యూనివర్సిటీ 2026 ర్యాంకింగ్స్ మన విద్యా రంగానికి గొప్ప వార్తలను తెస్తాయి. భారతదేశ యువత ప్రయోజనం కోసం పరిశోధన మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థలను మరింతగా పెంచడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది."

ఈ వార్తలను పంచుకుంటూ, విద్యా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యుత్తమమైన 54 ఉన్నత విద్యాసంస్థలు రికార్డు స్థాయిలో ఉండటంతో, భారతదేశం క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ 2026 ర్యాంకింగ్స్లో కొత్త గరిష్ట స్థాయికి చేరుకుందని అన్నారు. "2014లో కేవలం 11 విశ్వవిద్యాలయాల నుండి తాజా ర్యాంకింగ్స్లో 54కి చేరుకుంది, ఈ ఐదు రెట్లు పెరుగుదల గత దశాబ్దంలో ప్రధానమంత్రి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పరివర్తనాత్మక విద్యా సంస్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ప్రధాన్ ఎన్ఈపీ 2020ని ప్రశంసించారు, ఇది "మన విద్యా దృశ్యాన్ని మార్చడమే కాదు, దానిని విప్లవాత్మకంగా మారుస్తోంది" అని అన్నారు. భారతదేశం %+%20 దేశాలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్యా వ్యవస్థ మరియు యు ఎస్, యుకె మరియు చైనా తర్వాత నాల్గవ స్థానంలో ఉండటం చాలా గర్వకారణమని ఆయన అన్నారు.

"పరిశోధన, ఆవిష్కరణ మరియు అంతర్జాతీయీకరణపై ఎన్ ఎస్ ఈ దృష్టితో, రాబోయే కాలంలో మరిన్ని భారతీయ ఉన్నత విద్యాసంస్థలు ప్రపంచ నైపుణ్యాన్ని సాధిస్తాయని నమ్మకంగా ఉంది" అని ఆయన అన్నారు.

గురువారం విడుదలైన %ఖూ% వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో రికార్డు స్థాయిలో 54 భారతీయ సంస్థలు చోటు దక్కించుకున్నాయి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఢిల్లీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిన సంస్థగా అవతరించింది. ఐఐటి ఢిల్లీ గ్లోబల్ ర్యాంకింగ్లో గతంలో 150వ స్థానం నుండి ప్రస్తుత 123వ ర్యాంక్కు గణనీయంగా ఎగబాకింది. ఇప్పటివరకు ఆ సంస్థ సాధించిన అత్యధిక %ఖూ% వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్ కూడా ఇదే. గత సంవత్సరం ర్యాంకింగ్స్లో అగ్రస్థానంలో ఉన్న భారతీయ సంస్థ బాంబే తర్వాత ఢిల్లీ ఉంది. 2025లో 118వ స్థానంలో ఉన్న ఈ సంస్థ ఈ సంవత్సరం 129వ స్థానానికి పడిపోయింది. 2025లో 227వ స్థానంలో ఉన్న ఐఐటి మద్రాస్ 47 స్థానాలు ఎగబాకి 180వ స్థానాన్ని దక్కించుకుంది. మొదటిసారిగా, ఎనిమిది భారతీయ సంస్థలు %ఖూ% ర్యాంకింగ్స్ జాబితాలోకి ప్రవేశించాయి. ఇది ఏ దేశం నుండైనా కొత్త ఎంట్రీల సంఖ్య అత్యధికం. 2026 %ఖూ=ఖఅఎఅఅస్త్రం% తో, భారతదేశం ప్రపంచవ్యాప్తంగాయుఎస్. ఏకె మరియు చైనా తర్వాత నాల్గవ అత్యధిక ప్రాతినిధ్యం కలిగిన దేశంగా అవతరించింది.

భారతదేశంలో ర్యాంక్ పొందిన విశ్వవిద్యాలయాలలో దాదాపు 48 శాతం ఈ సంవత్సరం తమ స్థానాలను మెరుగుపరుచుకున్నాయి. ఐదు భారతీయ సంస్థలు యజమానుల ఖ్యాతి కోసం ప్రపంచ టాప్ 100లో స్థానం సంపాదించాయి.

ఐఐటి ఖరగ్పూర్ (215), ఐఐఎస్ సి బెంగళూరు (219), మరియు ఢిల్లీ విశ్వవిద్యాలయం (328) ప్రతిష్టాత్మక జాబితాలో చోటు సంపాదించిన ఇతర ప్రముఖ భారతీయ సంస్థలు. ఇందులో బిట్స్ పిలాని (668) మరియు %ప్రూ% జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ (851-900) వంటి ప్రైవేట్ సంస్థలు కూడా ఉన్నాయి. గ్లోబల్ జాబితాలో మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అగ్రస్థానంలో కొనసాగుతోంది, ఇది వరుసగా 14వ సంవత్సరం అగ్రస్థానంలో ఉంది.

**అగ్రస్థానంలో ఉన్న విశ్వవిద్యాలయాల జాబితా :**

క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026: ఎంఐటి వరుసగా 14వ సంవత్సరం అగ్రస్థానంలో ఉంది గురువారం విడుదలైన క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో 100 కంటే ఎక్కువ దేశాల నుండి 1,500 కంటే ఎక్కువ సంస్థలు ఉన్నాయి, ఇది ప్రపంచ ఉన్నత విద్య పనితీరులో మార్పులను సూచిస్తుంది. ఈ జాబితాలో అమెరికా ఆధిపత్యం కొనసాగుతుండగా, ఆసియా మరియు యూరోపియన్ దేశాలు గణనీయమైన పురోగతిని నమోదు చేస్తున్నాయి. మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి ) వరుసగా 14వ సంవత్సరం అగ్రస్థానాన్ని కలిగి ఉంది. దాని తర్వాత ఇంపీరియల్ కాలేజ్ లండన్ మరియు స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం ఉన్నాయి, ఇవి ఆరవ నుండి మూడవ స్థానానికి చేరుకున్నాయి. మొదటి పది స్థానాల్లో ఉన్న ఇతర సంస్థలలో ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయం, హార్వర్డ్ విశ్వవిద్యాలయం, కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం, ఈటిఖ జ్యూరిచ్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ యూనివర్సిటీ కాలేజ్ లండన్ మరియు కాల్టెక్ ఉన్నాయి.

టాప్ 10 ర్యాంకింగ్లు చాలావరకు స్థిరంగా ఉన్నాయి, ఉన్నత సంస్థలలో స్వల్ప మార్పుతో. జాబితాలో 192 సంస్థలు ఉన్నాయి మరియు చాలా మెరుగైన స్థానాలను చూపించడంతో %ఖూ% మొత్తం మీద అత్యధికంగా ప్రాతినిధ్యం వహిస్తున్న దేశంగా ఉంది. పరిశోధన మరియు ఆవిష్కరణలపై దృష్టి సారించి చైనా తన పెరుగుతున్న ఉనికిని కొనసాగించింది. పెకింగ్ విశ్వవిద్యాలయం తన 14వ స్థానాన్ని నిలబెట్టుకోగా, సింఘువా విశ్వవిద్యాలయం ఒక స్థానం ఎగబాకి 17వ స్థానానికి చేరుకుంది. ఫుడాన్ విశ్వవిద్యాలయం అత్యంత అద్భుతమైన లాభాలను నమోదు చేసింది, తొమ్మిది స్థానాలు ఎగబాకి 30వ స్థానాన్ని దక్కించుకుంది.

జర్మనీ తన ఇటీవలి ర్యాంకింగ్ క్షీణతను తిరగరాసింది, ఈ సంవత్సరం దాని విశ్వవిద్యాలయాలు చాలా వరకు మెరుగుపడటం లేదా పడిపోవడం జరిగింది. ఇటలీ కూడా ఒక మైలురాయిని నమోదు చేసింది, ఎందుకంటే పోలిటెక్నికో డి మిలానో మొదటిసారిగా గ్లోబల్ టాప్ 100లోకి ప్రవేశించి 98వ స్థానాన్ని పొందింది.

**ర్యాంకింగ్స్లో టాప్ 10 గ్లోబల్ విశ్వవిద్యాలయాలు 2026:**

మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటి) - యుఎస్ ఏ
ఇంపీరియల్ కాలేజ్ లండన్ - యుకె
స్టాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయం - యుఎస్ఏ
యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్ఫర్డ్ -యుకె
హార్వర్డ్ విశ్వవిద్యాలయం - యుఎస్ఏ
యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్ - యుకె
ఈటిహెచ్ జ్యూరిచ్ - స్విట్జర్లాండ్
నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ - సింగపూర్
యూనివర్సిటీ కాలేజ్ లండన్ -యుకె
కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కల్టెక్) - యుఎస్ ఏ

కొత్త అర్హత ప్రమాణాలు ప్రవేశపెట్టబడ్డాయి

2026 ఎడిషన్ కోసం క్యూఎస్ సవరించిన అర్హత అవసరాలను అమలు చేసింది. ఆసియా, యూరప్, లాటిన్ అమెరికా %ఢ% కరేబియన్, మరియు అరబ్ ప్రాంతం వంటి ప్రాంతాలలోని సంస్థలు అర్హత సాధించడానికి ఇప్పుడు వాటి సంబంధిత ప్రాంతీయ ర్యాంకింగ్లలో ర్యాంక్ పొందవలసి ఉంది. గతంలో, విశ్వవిద్యాలయాలను పరిగణించాలంటే ప్రాంతీయంగా టాప్ 50 శాతంలో ఉండాలి.

## జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా సొమ్ము నిజమే

**ముగ్గురు న్యాయమూర్తుల విచారణ కమిటీ నివేదిక**



న్యూఢిల్లీ : జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో డబ్బు బయటపడిన మాట వాస్తవమే అని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ నిర్ధరించింది. ఆయన దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తున్న వేళ అధికారిక నివాసంలో పెద్ద సంఖ్యలో కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. దీనిపై ప్యానెల్ తాజాగా 60 పేజీల నివేదిక ఇచ్చింది. ఇందులో 30 తుగ్లక్ క్రిసెంట్ రోడ్డులోని న్యాయమూర్తి అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగిన సమయంలో నోట్ల కట్టలను గుర్తించడం వాస్తవమేనని పేర్కొంది. ఆ సొమ్ములున్న స్టోరూమ్ నియంత్రణ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జస్టిస్ వర్మ లేదా అతని కుటుంబసభ్యుల ఆధీనంలోనే ఉందని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నట్లు వెల్లడించింది. అగ్నిప్రమాదంలో దగ్ధమైన నోట్లను మార్చి 15వ తేదీ తెల్లవారుజామున అక్కడినుంచి తొలగించడమే బలమైన సాక్ష్యమని వెల్లడించింది. అసలు ఈ నోట్లను జస్టిస్ వర్మ లేదా ఆయన కుటుంబసభ్యుల స్టోరూమ్లో ఉంచడం అనుమానాస్పదంగా ఉందని అభిప్రాయపడింది. కాలిపోయిన నోట్లు చిన్న నోట్లు లేదా తక్కువ మొత్తం కాదని వెల్లడించింది. తమకు లభించిన ఎలక్ట్రానిక్, ప్రత్యక్ష ఆధారాలను దృష్టిలో ఉంచుకొని సీజేఐ ఆరోపణలు నిజమేనని తేలుతోందని నివేదిక పేర్కొంది. అలహాబాద్ హైకోర్టు జస్టిస్గా ఉన్న వర్మను విధుల నుంచి తొలగించడానికి ఈ ఆధారాలు సరిపోతాయని అభిప్రాయపడింది.

**నా జీవితంలో అంత సొమ్ము చూడలేదు:** జస్టిస్ వర్మపై దర్యాప్తులో భాగంగా 10 రోజులపాటు 55 మంది సాక్షులను విచారించారు. వారి వాంగ్మూలాలను వీడియోలో చిత్రీకరించారు. ఈసందర్భంగా ఓ సాక్షి మాట్లాడుతూ "నేను ఆ గదిలోకి వెళ్లాను. అక్కడ కుడివైపు నేలపై రూ.500 నోట్ల కట్టలు భారీగా పడున్నాయి. షాకైపోయాను. నా జీవితంలో నేలపై అంత మొత్తం సొమ్ము పడి ఉండటాన్ని చూడలేదు" అని పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో జస్టిస్ వర్మ కుమార్తె దియా, ఆయన ప్రైవేటు కార్యదర్శి రాజేందర్సింగ్ కార్కి తదితరులను కూడా ప్యానెల్ విచారించింది. అగ్నిమాపక సిబ్బంది తమ నివేదికలో నోట్ల వివరాలు నమోదు చేయకుండా రాజేందర్సింగ్ అడ్డుకొన్నట్లు తెలిసింది. కానీ, ఆ ఆరోపణలను ఆయన తిరస్కరించారు.

ఈ ఏడాది మార్చి 14న దిల్లీలోని జస్టిస్ యశ్వంత్వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చోటుచేసుకోగా.. ఈ ఘటనలో భారీ మొత్తంలో కాలిన నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపింది. ఈ ఘటన అనంతరం మార్చి 28న సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ యశ్వంత్వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి.. ఆయనకు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలు అప్పగించొద్దని సూచించింది. నోట్ల కట్టల ఘటనపై సుప్రీంకోర్టు ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని నియమించింది. ఇది నిజమేనని ధ్రువీకరించిన త్రిసభ్య కమిటీ సంబంధిత నివేదికను సుప్రీంకోర్టుకు అందించింది.

# ఎయిర్ ఇండియా అంతర్జాతీయ సర్వీసులు తగ్గింపు

**అహ్మదాబాద్ ఘటనపై ఎయిర్ ఇండియా క్షమాపణలు**




న్యూఢిల్లీ : జులై మధ్య వరకు అంతర్జాతీయ విమాన సర్వీసులను 15 శాతం తగ్గించనున్నట్లు ఎయిరిండియా వెల్లడించింది. ఈ వైడ్బాడీ బోయింగ్ 777 విమానాల్లో మరింతగా తనిఖీలు చేపట్టనున్నట్లు పేర్కొంది. అలాగే ఇరానియన్ గగనతల మూసివేత కారణంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిరిండియా బుధవారం ప్రకటించింది. విదేశీ విమానాలను తాత్కాలికంగా తగ్గించడం వల్ల ప్రభావితమయ్యే ప్రయాణికులకు కూడా ఎయిరిండియా క్షమాపణలు చెప్పింది. నిర్వహణపరమైన ఇబ్బందులు కారణంగా గత ఆరు రోజుల్లో 83 అంతర్జాతీయ సర్వీసులు రద్దయ్యాయని ప్రటనలో తెలిపింది. పశ్చిమాసియాలో భౌగోళిక ఉద్రిక్తలు, యూరప్, తూర్పు ఆసియా దేశాల్లో రాత్రి సమయంలో కర్ఫ్యూ, అలాగే కొనసాగుతున్న భద్రతా తనిఖీలు కారణంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తగ్గించడానికి, సర్వీసుల స్థిరత్వం, సామర్థ్యాల కోసం వైడ్బాడీ విమానాలతో నడిచే అంతర్జాతీయ సర్వీసులను 15 శాతం తగ్గించాలని నిర్ణయించినట్లు తెలిపింది. అయితే ప్రభావితమయ్యే విమానాల సంఖ్య గురించి కచ్చితమైన వివరాలను వెంటనే నిర్ధరించలేమని చెప్పింది. ఈ తగ్గింపు జూన్ 20 నుంచి ప్రారంభమై జులై మధ్య వరకు కొనసాగుతుందని ప్రకటనలో తెలిపింది.

**క్షమాపణలు చెప్పిన ఎయిరిండియా :**

ఇదిలా ఉండగా, జూన్ 12 అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై టాటా సన్స్, ఎయిరిండియా ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ క్షమాపణలు చెప్పారు. 'ఇది చాలా క్లిష్ట పరిస్థితి. మరణించిన వారి కుటుంబాలను ఓదార్చడానికి కూడా నా దగ్గర మాటలు లేవు. టాటా నడిపే విమానయాన సంస్థలో ఈ ప్రమాదం జరిగినందుకు నేను తీవ్రంగా చింతిస్తున్నా. ఈ సమయంలో మనం చేయగలిగేది మృతుల కుటుంబాలకు సాయంగా ఉండటం' అని ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

**'దర్యాప్తు పూర్తి అయ్యే వరకు వేచి చూడాల్సిందే' :**

ఈ ప్రమాదానికి గల కారణాలు గురించి భారత్కు ఏమైనా ప్రాథమిక ఫలితాలు అందాయా అని ప్రశ్నించగా, దర్యాప్తు ముగిసే వరకు వేచి ఉండాల్సిందే అని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ప్రాథమిక ఫలితాలు రావాలంటే ఒక నెల సమయం పట్టొచ్చని అన్నారు. ఈ విమానానికి క్లీన్ హిస్టరీ ఉందని, అలాగే ఇంజిన్లో ఒకటి 2023లో, ఇంకొకటి 2025 మార్చిలో సర్వీస్ చేశారని తెలిపారు. దీని తదుపరి నిర్వహణ తనిఖీకి 2025 డిసెంబర్లో ఉందని చెప్పారు. ఇక పైలట్లకు మంచి అనుభవం ఉందని, దర్యాప్తు పూర్తి అయ్యే వరకు వేచి చూడాల్సిందే అని అన్నారు.

## జగన్ హయాంలో ఏపీలో శాంతిభద్రతలు క్షీణించాయి

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో ప్రతినిధి:

'సుపరిపాలనకు ఏడాది' పేరుతో సమగ్ర అభివృద్ధి నివేదికని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. 2019-24 వరకు నియంతృత్వ పాలకుల పాలనలో ఏపీ నలిగిపోయిందని చెప్పారు. జగన్ హయాంలో ఏపీలో అభివృద్ధి దూరమై శాంతిభద్రతలు క్షీణించాయని అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పవన్కళ్యాణ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్గా మార్చి.. దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. రానున్న నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. డిప్యూటీ సీఎంగా, వివిధశాఖలకు మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా సుపరిపాలనకు ఏడాది పేరుతో 20 పేజీలతో కూడిన 2024-2025 సమగ్ర అభివృద్ధి నివేదికను పవన్ కళ్యాణ్ ప్రకటించారు.

**వైసీపీ హయాంలో నియంతృత్వ పాలన :** ప్రగతి, పారదర్శకత, సుస్థిరత, జవాబుదారీతనం, గ్రామ స్వరాజ్యానికై ముందడుగు, హరితాంధ్ర సాధనకై మరో అడుగు అంటూ ఈ నివేదికను ప్రజలకు పవన్ కళ్యాణ్ వివరించారు. గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి అండగా నిలబడి, ఏపీని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది, అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి. యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. మహిళలకు రక్షణ కరువైందని పవన్ కళ్యాణ్ ఆరోపించారు.

**కూటమి ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి :** 'రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిన సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్ధరించేందుకు, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ దేశాన్ని ప్రపంచ నాలుగో ఆర్థిక వ్యవస్థగా నిలిపిన దార్శనికుడు, నవభారత నిర్మాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో.. నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి పోరాడి మన సమష్టి సహకారంతో ఎన్డీఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94శాతం స్ట్రైక్ రేటుతో చారిత్రాత్మక విజయం సాధించింది. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆహర్నిశలు కృషి చేస్తూ సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశాం. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్రప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో ఏపీ అన్ని రంగాల్లో సమష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2017 సాధించే దిశగా అడుగులు వేస్తోంది' అని పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**ప్రభుత్వంలో పారదర్శకత ఉండాలి :** 'రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యతగా భావిస్తూ, అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరమైన సందర్భంగా ఈరోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలు అందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలనే మా సంకల్పాన్ని గుర్తిస్తారని ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా ఏపీ అభివృద్ధికి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జలశక్తి శాఖ, పర్యావరణ అటవీశాఖ, శాస్త్ర సాంకేతిక శాఖ అలాగే ఇతర శాఖల మంత్రులకు అధికారులకు మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారుల నుంచి, క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరిని మనస్పూర్తిగా అభినందిస్తున్నాను. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా, భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. పిఠాపురం నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో చాలా అభివృద్ధి పనులు పూర్తి చేశాం. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాం' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# కెనడా కేంద్రంగా భారత్‌పై ఖలిస్థానీ ఉగ్రవాదుల కుట్రలు

● కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ తాజా నివేది ● హింసాత్మక కార్యకలాపాలు, నిధుల సేకరణ, ప్రణాళికలు రచిస్తున్నారని వెల్లడి ● భారతదేశం ఎప్పటినుంచో లేవనెత్తుతున్న ఆందోళనలను ధృవీకరిస్తున్న పాక్ ● "ఉగ్రవాదం" అనే పదాన్ని అధికారికంగా ఉపయోగించడం కెనడాకు ఇదే మొదటిసారి




న్యూఢిల్లీ: కెనడా ప్రధాన నిఘా సంస్థ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ సంచలన సమాచారం బయటపెట్టింది. ఖలిస్తానీ తీవ్రవాదులు ప్రధానంగా భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని హింసాత్మక కార్యకలాపాలను ప్రోత్సహించడానికి, నిధుల సేకరణకు, ప్రణాళిక వేయడానికి కెనడాను స్థావరంగా ఉపయోగిస్తున్నారని మొదటిసారి అధికారికంగా ధృవీకరించింది. బుధవారం విడుదల చేసిన తన వార్షిక నివేదికలో కెనడా జాతీయ భద్రతకు కొన్ని కీలక ఆందోళనలు, ముప్పులను వివరించింది.

ఖలిస్తానీలకు సంబంధించి కెనడా అధికారికంగా "ఉగ్రవాదం" అనే పదాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి. భారత వ్యతిరేక శక్తులకు కెనడా సురక్షితమైన స్వర్గధామంగా మారిందని %జూ×ూ% ధృవీకరించింది. భారతదేశం చాలా కాలంగా లేవనెత్తుతున్న ఆందోళనలను ఇది ధృవీకరిస్తోంది. కెనడా గడ్డ నుండి పనిచేస్తున్న ఖలిస్తానీ తీవ్రవాదుల గురించి భారతదేశం సంవత్సరాలుగా ఆందోళనలు లేవనెత్తుతోంది, కానీ కెనడా ఈ సమస్యను పెద్దగా పట్టించుకోలేదు.

**నివేదిక ఏం చెబుతోంది?**

1980ల మధ్యకాలం నుండి, కెనడాలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం ముప్పు ప్రధానంగా కెనడాకు చెందిన ఖలిస్తానీ తీవ్రవాదుల ద్వారా వ్యక్తమవుతోందని నివేదిక పేర్కొంది. కెనడాకు చెందిన ఖలిస్తానీ తీవ్రవాదులు భారతదేశంలోని పంజాబ్లోనే ఖలిస్తాన్ అనే స్వతంత్ర దేశాన్ని సృష్టించడానికి హింసాత్మక మార్గాలను ఉపయోగించాలని, మద్దతు ఇస్తూ ప్రణాళికలు రచిస్తున్నారని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా, కెనడా నుండి ఉద్భవిస్తున్న ఖలిస్తానీ తీవ్రవాదం భారత విదేశీ జోక్య కార్యకలాపాలను నడిపిస్తూనే ఉంది అని నివేదిక హెచ్చరించింది. ఈ తాజా వార్షిక నివేదికతో కెనడాలో విదేశీ జోక్యం, ఉగ్రవాద కార్యకలాపాల గురించి ఆందోళనలను రేకెత్తించింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇటీవలె భేటీ అయిన విషయం తెలిసిందే. జీ7 సదస్సులో భాగంగా కెనడాకు వెళ్లిన ప్రధాని మోదీ.. కెనడా నూతన ప్రధాని కార్నీతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఇరు దేశాల దౌత్యసంబంధాలపై చర్చించారు. ఒకరి రాజధానులకు ఒకరు హైకమిషనర్లను పునరుద్ధరించాలని నిర్ణయించారు. 2023లో కెనడాలో జరిగిన ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారతదేశ ప్రమేయం ఉందని కెనడా మాజీ ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించడంతో భారత్, కెనడా మధ్య ఉద్రిక్తతలు పెరిగి, దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. తాజాగా మోదీ కెనడా పర్యటనతో ఇరు దేశాల మధ్య మళ్లీ స్నేహం కుదిరింది. అయితే.. ప్రధాని మోదీ పర్యటన తర్వాత ఈ నివేదిక కావడం ఆసక్తికరంగా మారింది.

## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

● అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేదు ● మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తక ఆవిష్కరణ ● కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : విదేశీ భాషలకు సంబంధించి కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. మాజీ ఐఏఎస్ అశుతోష్ అగ్నిహోత్రి రాసిన ఓ పుస్తకాన్ని ఆవిష్కరించిన సందర్భంగా అమిత్ షా ఈ విధంగా మాట్లాడారు.

"ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం ప్రయత్నం చేయాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు.

మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఐఏఎస్ అగ్నిహోత్రి మాట్లాడుతూ.. కేంద్ర

# క్రొయేషియా దేశ ప్రధానికి ప్రధాని అరుదైన గిఫ్ట్

● రాజస్థాన్ వెండి కొవ్వొత్తి స్టాండ్ బహుకరణ ● ఇ..ఎయిల్ నుంచి భారతీయుల్ తరలింపుకు సహకరిస్తామన్న ఈజిప్ట్




న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రొయేషియా పర్యటనలో భాగంగా అధ్యక్షుడు, ప్రధానమంత్రికి విలువైన బహుమతులు అందించారు. ఒడిశా పట్టచిత్రం , రాజస్థాన్ వెండి కొవ్వొత్తి స్టాండ్ ప్రధానమంత్రికి బహుమతిగా అందజేశారు. ఈ బహుమతులు భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తాయి. సైప్రస్ అధ్యక్షునికి కాశ్మీరీ పట్టు తివాచీ కూడా బహుమతిగా ఇచ్చారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్రొయేషియా పర్యటనలో ఉన్నారు. క్రొయేషియాను సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ నిలిచారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ క్రొయేషియా అధ్యక్షుడు, ప్రధానమంత్రికి సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన విలువైన హస్తకళలను బహుమతిగా ఇచ్చారు. క్రొయేషియా అధ్యక్షుడికి ఒడిశా నుండి పట్టచిత్ర పెయింటింగ్ను బహుమతిగా ఇచ్చారు. రాజస్థాన్ నుండి వెండి కొవ్వొత్తి స్టాండ్ను ప్రధానమంత్రికి బహుమతిగా ఇచ్చారు.

**రాష్ట్రపతికి 'పట్టచిత్ర పెయింటింగ్' :**

క్రొయేషియా అధ్యక్షుడు జోరాన్ మిలనోవిక్ కు ఒడిశా నుంచి వచ్చిన సాంప్రదాయ పట్టచిత్ర పెయింటింగ్ ను ప్రధాని మోదీ బహుమతిగా ఇచ్చారు. పట్టచిత్ర అనేది ఒడిశాకు చెందిన ఒక అందమైన సాంప్రదాయ కళారూపం. ఇది వస్త్రంపై వి వ ం ణా ాత్మ క ్, రంగురంగుల చిత్రాలకు ప్రసిద్ధి చెందింది. దీని పేరు పట్ట అంటే వస్త్రం, చిత్ర అంటే చిత్రం నుండి వచ్చింది. దానిపై తయారు చేయబడిన కళాకృతులు సాధారణంగా భారతీయ పురాణాల ఆధారంగా ఉంటాయి. ఈ బొమ్మలు ముఖ్యంగా శ్రీకృష్ణుడు, జగన్నాథ సంప్రదాయానికి సంబంధించిన కథలను వర్ణిస్తాయి. కళాకారులు ఈ బొమ్మలను వస్త్రంపై రూపొందించడానికి సహజ రంగులు, చేతితో తయారు చేసిన బ్రష్ లను ఉపయోగిస్తారు. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వారం రోజుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ఈ దేశాల మధ్య వివాదం ముదురుతుందే కానీ, తగ్గడం లేదు. ఆ దేశాల్లో ఉండే వారు ప్రమాదంలో ఉన్నారు. ఈ రెండు దేశాలలో కూడా పెద్ద సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. దీంతో.. వారిని రక్షించేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ప్రభుత్వం అర్మేనియా దేశం ద్వారా ఇరాన్లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువస్తోంది. అదే సమయంలో ముస్లిం దేశం ఈజిప్ట్ ఇజ్రాయెల్ నుండి భారతీయుల తిరిగి రావడానికి భారత్కు సహాయ హస్తం అందించింది. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడంలో భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించింది. భారతదేశంలోని ఈజిప్టు రాయబారి కమెల్ గలాల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడానికి తమ దేశం భారతదేశానికి సహాయం చేస్తుందని అన్నారు.

ఇజ్రాయెల్-ఈజిప్టు భూ సరిహద్దు భారతీయులను తిరిగి తీసుకురావడానికి ఒక ఎంపిక. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్కు మద్దతు ఈజిప్టు ఇప్పుడు భారత్కు సాయం చేస్తుండటంతో మరోసారి ఈ రెండు దేశాల మధ్య స్నేహ బంధం బలపడింది. ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోవాలి అనుకునే భారతీయ పౌరులు భూ సరిహద్దును దాటే అవకాశాన్ని పొందవచ్చని టెల్ అవీవ్లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికను ఎంచుకునే భారతీయులు ఈజిప్ట్, జోర్డాన్లకు సమయాన్ని నిర్ధారించి వీసాలు పొందవలసి ఉంటుందని రాయబార కార్యాలయం తెలిపింది. 32,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఇజ్రాయెల్లో నివసిస్తున్నారు.

**ఆపరేషన్ సిందూర్ పై ప్రశ్నలు :**

ప్రస్తుతం ఈజిప్ట్ భారతదేశంతో తన సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. కానీ గత నెలలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్పై భారతదేశం తీసుకున్న చర్యలను ప్రశ్నించింది. పాకిస్థాన్కు మద్దతుగా మాట్లాడింది. అయితే, భారత సైన్యం ఆపరేషన్ తర్వాత ఎంపీల ప్రతినిధి బృందం ఈజిప్టుకు చేరుకున్నప్పుడు, దాని స్వరం మారిపోయింది. ఉగ్రవాదంపై భారతదేశం అనుసరిస్తున్న విధానాన్ని ఆ దేశం ప్రశంసించింది. ప్రతి రంగంలోనూ భారతదేశంతో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకుంటామని ఈజిప్టు స్పష్టంగా పేర్కొంది.



# మోడీ పాలన అద్భుతం

**11 ఏళ్ల పాలనపై బిజెపి విస్తృత ప్రచారం**

ఏపీ బ్యూరో ప్రతినిధి: నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు పట్టణంలో 67 వార్డులో ఆత్మకూరు అర్బన్ మండలాధ్యక్షుడు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో, జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనార్టీ మోర్చా మోమిన్ షబానా మాట్లాడుతూ,వికసిత భారత సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు అయిన సందర్భంగా భారత ప్రధాని మాన్య నరేంద్ర మోదీ పాలన గురించి వివరించడం జరిగింది. అనంతరం వార్డు లోని ప్రజలతో అవినీతి రహిత , వివక్ష లేని, సామరస్య పూర్వకమైన, సమాజాన్ని నిర్మిస్తామని , ప్రజా జీవితంలో ఎల్లప్పుడూ నిజాయితీ పారదర్శకత పాటిస్తూ జాతి ప్రయోజనాల పట్ల తిరుగులేని నిబద్ధతతో వ్యవహరిస్తామని, బాధ్యతాయుతంగా కర్తవ్య బద్ధుడనై , దేశభక్తి గల పౌరుడిగా దేశానికి సేవ చేస్తానని దేశసేవని అత్యున్నతంగా భావిస్తానని వికసిత భారత్ 2047 కలను సాకారం చేసుకోవడానికి కృషి చేస్తానని తన మన ధనముల ద్వారా మనస్ఫూర్తిగా సహకరిస్తానని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ ప్రధాన కార్యదర్శి పద్మావతి, మైనార్టీ నాయకులు అన్వర్, చిట్యాల బాలనాగిరెడ్డి, స్వచ్ఛభారత్ కన్వీనర్ చిన్న తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

- బిసిలకు 42% రిజర్వేషన్ల అమలు తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి
- బీసీ బిల్లుకు న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే
- బీసీ రిజర్వేషన్ల బిల్లుపై తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని కలవాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:
త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రులు శాసనసభ సభ్యులు ప్రకటనలు జారీ చేస్తున్నారని, బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఒక సంవత్సరం నుంచి వాయిదా పడుతున్న ఎన్నికల ఈ సమస్య తేల్చకుండా ఎలా చేస్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ప్రశ్నించారు. బుధవారం జరిగిన ఒక మీడియా సమావేశంలో గుజ్జ సత్యం మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు పోవడం లేదన్నారు, 42 శాతం కు బిసి రిజర్వేషన్ల పెంచే విషయంలో ఇంతవరకు క్లారిటీ ప్రభుత్వం ఇవ్వడం లేదని, ఒక్కొక్కసారి ఒక రకమైన ప్రచారం చేస్తున్నారు. ఒకసారి 42 శాతం రిజర్వేషన్లు పెంచనున్నట్లు ప్రకటిస్తున్నారు. ఇంకోసారి పార్టీ పరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని ప్రకటిస్తున్నారు. ఇలా వివాదాస్పదమైన ప్రకటనలు జారీ చేస్తున్నారు. పార్టీ పరంగా టికెట్లు వద్దు ఆ బిక్షం వద్దు హక్కు కావాలి. "హక్కు యుంటే అన్నీ పార్టీ టికెట్లు ఇస్తారు. పార్టీ పరంగా ఇస్తే అన్యాయం జరుగుతుంది. ఒక్కక్క పార్టీ ఒక చోట ఇస్తే అగ్రా కులాల డబ్బుతో బి.సి.లు పోటీ పడలేరు. ముక్తకంఠంతో బీసీలందరూ కోరేది ఒకటి 42 శాతం కు బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు పెంచడానికి ప్రభుత్వానికి ఎలాంటి అవరోదాలు లేవని స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73-74వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-%ఐ%6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చింది. దీని ప్రకారం అసెంబ్లీలో చట్టం చేశారు. దీని ప్రకారం జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీలో చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్ల్యూఎస్ కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోదాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తామని జి.ఓ తీసి ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రేజర్వేషన్లను

- ఇస్తామన్న ప్రధాన హామీతోనే కాంగ్రెస్‌ను గద్దెనెక్కించాం
- 42 శాతం రేజర్వేషన్లను అమలు చేయకపోతే
- కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదు..
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
తమ ప్రభుత్వ ,మంత్రుల ప్రాధాన్యతలపై అనేక మార్లు ఢిల్లీలో ప్రధానిని కలుస్తున్న రేవంత్ రెడ్డి బీసీల రేజర్వేషన్ల పెంపు అమలు కోసం అఖిలపక్షంతో ఎందుకు కలవటం లేదు.. ఇదేనా బీసీల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి. స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 18 శాతానికి తగ్గించడం వల్లనే బీసీల ఆగ్రహానికి గురయ్యి కేసీఆర్ ప్రభుత్వం పతనమయ్యింది. బీసీల రేజర్వేషన్లను 42 శాతం పెంచుతూ జీవో ఇవ్వకుండా రాజకీయ లబ్ది కోసం మెలిక పెట్టి ముందుకెళితే కాంగ్రెస్ కూ బీఆర్ఎస్ పరిస్థితే ఎదురవుద్ది. 42 శాతం రేజర్వేషన్లకు అనుగుణంగా కాంగ్రెస్ సర్కార్ జీవో జారీ చేస్తారా లేక రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్చడానికి ఢిల్లీలో పాగా వేస్తారా లేక కేంద్రంతో రాజ్యాంగ సవరణ చేయిస్తారా? విధానమేదైనా బీసీల రాజకీయ అవకాశాలు మెరుగుపరచి లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం మేరకు బీసీ రేజర్వేషన్లను పెంచి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తేనే రేవంత్ రెడ్డి సర్కార్ కు తెలంగాణాలో మనుగడ సాధ్యమయ్యేది అలా కాకపోతే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించిన కర్ణాటక సీఎం సిద్దిరామయ్యను, రాహుల్ గాంధీని , రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో నిలదీస్తాం అని అన్నారు.

# నిమ్స్ మాస్టర్ ఇన్ హాస్టల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం దరఖాస్తులకు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: నిజాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) తమ ప్రతిష్ఠాత్మక మాస్టర్ ఇన్ హాస్పిటల్ మేనేజ్ మెంట్ కోర్సు 2025 అడ్మిషన్లను కొరకై దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ రెండు సంవత్సరాల కోర్సు మరియు ఆరు నెలల ఇంటర్న్ షిప్ ఉంటుంది. కోర్సు ద్వారా హాస్పిటల్ పరిపాలనలో నైపుణ్యాలు అభివృఎద్ధి చేయడమే లక్ష్యం. 20 సీట్లకు పరిమితమైన ఈ కోర్సు వైద్య మరియు వైద్యేతర విద్యార్థులకు అనుకూలం.వృఎత్తి అవకాశాలు: ఆసుపత్రులు, ఆరోగ్య సంస్థలలో నాయకత్వ పాత్రలకు అనుకూలం.

**ముఖ్యమైన తేదీలు:**
దరఖాస్తు ప్రారంభం: జూన్ 9, 2025
ఆఖరి తేదీ: జూన్ 28, 2025 (ఆన్లైన్),
సాయంత్రం 5 గంటలకు ముందు
జూలై 2, 2025 (హార్డ్ కాపీ సమర్పణ)
సాయంత్రం 5 గంటలకు ముందు
**ఫీజు నిర్మాణం: :**
రిజిస్ట్రేషన్: 5,000 ( ఓ సి బి సి ఈ డబ్ల్యూ ఎస్), రూ.4,000 (ఎస్సీ ఎస్టీ)
ప్రవేశ రుసుము: రూ 5,000 (ఒక్కసారిగా)
డిపాజిట్: రూ 1,000 (తిరిగిచేయబడే)
ట్యూషన్ ఫీజు: ఛ26,250 (ప్రతి సెమిస్టర్కి)
**మరిన్ని వివరాలకు:**
వెబ్ సైట్: నిమ్స్ అధికారిక వెబ్ సైట్ చూడండి ..
మిగిలిన వివరాలకు : 040-23489189 సంప్రదించాలని కోరారు
6/18, 7:23

**స్థానిక సంస్థల 42% రిజర్వేషన్లకై :**
మహా దీక్ష



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ రక్షణ చర్యలకే పంపిన 42% ఓబిసి రిజర్వేషన్ చట్టం తక్షణ అమలుకై అవసరమైన యుద్ధ కార్యాచరణ చర్యలు చేపట్టాలని డిమాండ్ తో ఈ మహా దీక్ష చేపట్టామని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్య, ఉపాధి రంగాలలో ఈ రిజర్వేషన్ల అమలుకై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ కార్యాచరణ చేపట్టాలని లేకుంటే ఈ దీక్షలు రాష్ట్రవ్యాప్త దీక్షలుగా ఆమరణ నిరాహార దీక్షలు గా చేపట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. గత 18 నెలలుగా ఈ హామీ అమలులో అసాధారణ జాప్యం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రం పై ఒత్తిడి కై తథానుగున చర్యలు, అఖిలపక్షాల ద్వారా ఒత్తిడి, ఉద్యమ కార్యాచరణ మరియు తమిళనాడు వలె న్యాయపోరాటానికై చిత్తశుద్ధి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందుకై రాష్ట్రంలో బిజెపి మంత్రులను, ప్రజా ప్రతినిధులతో నిజాయితీతో కూడిన ఒత్తిడి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని బిజెపి యంత్రాంగం మరియు ప్రజా ప్రతినిధులతో రాజకీయ లబ్ది కోణంలో కాకుండా సుదీర్ఘకాల బీసీల ఈ ప్రధాన డిమాండ్ అవసరమైన చొరవ తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు ఈ అంశం కేంద్ర ప్రభుత్వ ఆమోదం కై సిద్ధమై ఉన్నందున తక్షణమే రాజ్యాంగ రక్షణ చర్యలు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి, కేంద్ర ప్రభుత్వ రాజకీయ లబ్ది వైఖరి తక్షణమే విడనాడాలని, లేని పక్షంలో తాము తీసుకునే ఉద్యమ కార్యాచరణ, ప్రజాభిప్రాయానికి బాధ్యులవుతారని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ హామీ అమలుకై జీవో ఇచ్చి స్థానిక ఎన్నికలకు పోదామని ప్రయత్నించినా, రిజర్వేషన్ల పెంపు లేకుండా పాత పద్ధతిలో ఎన్నికలకు పోదామని ప్రయత్నించినా ఈ రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. 1986లో నాటి ఎన్టీఆర్ ప్రభుత్వం జీవో ద్వారా 44 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు, విద్య, ఉద్యోగ రంగాలలో ఇచ్చినా కోర్టులు కొట్టివేసిన ఉదాంతాన్ని ఆయన గుర్తు చేశారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి న్యాయబద్ధతతో కూడిన తమిళనాడు కూడిన (టి డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల అమలు తరహాలో) చట్టం చేయించి (రాజ మార్గంలో) తమ నిజాయితీని చూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలకు రాష్ట్రంలోని వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు ఎంతోమంది పాల్గొన్నారు.

### దత్తత చెప్పి మోసం చేసిన కేసీఆర్ ఇళ్ల హామీ నెరవేర్చిన

# ఇందిరమ్మ ప్రభుత్వం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకున్నట్టు చెప్పి అభివృఎద్ధికి గాలికొట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో గ్రామస్తులకు ఇచ్చిన హామీలను విస్మరించిన కేసీఆర్ ఇప్పుడు పచ్చి మోసంగా నిరూపితమయ్యాడని మండిపడ్డారు. గురువారం వాసాలమర్రిలో జరిగిన కార్యక్రమంలో 205 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ మాటలు నమ్మిన ఆగవ్వకే నేడు కన్నీరు వస్తోంది. ఇంటి వాగ్దానం చేయడమే కాకుండా పక్కనే కూర్చొని భోజనం చేసిన వృఎద్ధురాలిని మోసం చేశాడంటే... మనిషిగా తలదించుకోవాల్సిన స్థితి కేసీఆర్ది, అని వ్యాఖ్యానించారు. అటు కాంగ్రెస్ నేతృఎత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం మాట తప్పక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల మంజూరుతో భరోసా ఇస్తుందని తెలిపారు. ఇక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆగవ్వకు తక్షణంగా లక్ష రూపాయలు అందజేసి, వెంటనే ముగ్గు వేసి పనులు ప్రారంభించాలని సూచించిన దృఎక్పథాన్ని మంత్రి పొంగులేటి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బంద్రు శోభారాణి, జిల్లా కలెక్టర్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిత్రపురి బిగ్ స్కామ్

**ఫిల్మ్ ఛాంబర్ ధర్నా**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చిత్రపురి కాలనీ లో అసలు లబ్ధిదారులకు ఇల్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయాలంటే డిమాండ్ చేస్తూ ఫిలిం ఛాంబర్ ఎదుట ధర్నాకు పూనుకున్నారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీ నిబంధనలను అతిక్రమించి కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్లను సైతం పట్టించుకోవడంలేదని పెద్దపెట్టన నినాదాలు చేశారు. వెనక పంపించడం ఇది కేవలం కాలయాపన చేస్తూ, ప్రస్తుత గవర్నింగ్ బాడీకి అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అవకాశాలు ఇస్తున్నారనీ అసలైన లబ్ధిదారుల ఆరోపించారు.
సొసైటీ ఖాతాల నుండి గత మరియు ప్రస్తుతం గవర్నింగ్ బాడీ మరియు వారి కుటుంబ సభ్యులు వారి సహచరుల కు నేరుగా సొసైటీ ఫండ్స్ ట్రాన్స్ఫర్ అయ్యాయి అదేవిధంగా 21 కోట్ల అమౌంట్లు ప్రస్తుత మరి గత గవర్నింగ్ బాడీ సభ్యులకు చేరాయి, ఈ విషయమై సొసైటీ అధికారులకు సంబంధిత మంత్రి శాఖలకు ఆధారలతో సహా లేఖలు సమర్పించిన ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు. 2005, 2010, 2015, 2020 ఇయర్ ఓటర్ లిస్ట్ లతో పోలిస్తే సుమారు 448 మార్కింగ్ మెంబర్లు సొసైటీలో ఉన్నారు. పరిశీలించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ, దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం లో కో-ఆపరేటివ్ అధికారులు ఈ రోజు వరకు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు, కావున దీనికి పూర్తి బాధ్యత కో-ఆపరేటివ్ అధికారులపై ఉందన్నారు. వందల కొద్ది అక్రమ రిజిస్ట్రేషన్లు జరగబోతున్నాయి అని కొందరు ఔత్సాహిక సొసైటీ సభ్యులు పదుల కొద్ది సంఖ్యలో లేఖలు, కి రాసినప్పటికీ ఫలితం లేకుండా చిట్టచివరికి ద్వారా గౌరవ ఉన్నత కో-ఆపరేటివ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ వారు ఏమాత్రం ఖాదర్ చేయకుండా ప్రస్తుత గవర్నర్ బాడీనే కొనసాగిస్తూ ఉండటానికి పూర్తి బాధ్యత కో-ఆపరేటివ్ అధికారులదే నని అన్నారన్నారు. ఉన్నత న్యాయస్థానం కోర్టు జడ్జిమెంట్ ద్వారా 11 మందికి 6 నెలల్లో వారు డిమాండ్ చేసిన యూనిట్లు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు సుమారు 18 నెలలు గడుస్తున్న ఏ విధమైనటువంటి చర్యాలు లేదు, దీని అర్థం కో-ఆపరేటివ్ అధికారులు కూడా గౌరవ ఉన్నత న్యాయస్థానం ఆర్డర్లను ఏమాత్రం పట్టించుకోవడం లేదు, దీనికి పూర్తి బాధ్యత కో-ఆపరేటివ్ అధికారులదే. ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఆర్బిట్రేషన్ ఉత్తర్వులు అలాగే స్టాటడరీ ఎంక్వయిరీ రిపోర్టులు మరియు అక్రమ రిజిస్ట్రేషన్లు సొసైటీ గవర్నింగ్ బాడీ కార్యకలాపాలపై ఉత్సాహవంతులైన సభ్యులు వందలకొద్దీ లేఖలు ప్రిన్సిపల్ సెక్రటరీకి ప్రభుత్వానికి మరియు కో-ఆపరేటివ్ అధికారులకు రాసిన కూడా సంబంధిత మంత్రిత్వ శాఖ ఏమాత్రం పట్టించుకోకుండా ప్రస్తుత గవర్నర్ బాడీని ఇప్పటికీ పదవిలో కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా కొలువుతీరి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్యం మేనిఫెస్టో .8 లలో ఉదహరించిన విధంగా ఈ "చిత్రపురి" పూర్తిస్థాయి ప్రక్షాళన మరియు నిజమైన సినీ కార్మికులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వాలు తక్షణమే సొసైటీ గవర్నింగ్ బాడీని రద్దుచేసి బాధ్యులను క్రిమినల్ ప్రొసీడింగ్స్ కి పంపి, ఒక నిబద్ధతగల సభ్యులతో కూడిన కమిటీ లేదా తాత్కాలిక కమిటీ) అపాయింట్ చేయడం వలన మాత్రమే పూర్తిస్థాయి ప్రక్షాళన జరుగుతుంది, అంతేకానీ కేవలం ఇంకొక కొత్త ఎక్సటెన్షన్గా ఫైవ్ మెన్ కమిటీ రావడం వలన సినీ కార్మికులకు హక్కుదారులకు కొత్తగా ఒరిగేదేమీ లేదు! కేవలం కాలయాపన తప్పక గమనించాలన్నారు.
కార్యక్రమంలో సీఐటీయూ ఈశ్వరరావు సంకూరి రవీందర్, మద్దినేని రమేష్ బాబు, కస్తూరి శ్రీనివాస్, డాక్టర్ భద్ర, రమా, వేణి, లలిత, సిహెచ్ శ్రీనివాస్, లతా శ్రీ, సత్య, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులకు అధ్యయన తరగతులు నిర్వహించడం హర్షణీయం

- టిపిటిఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి
- ముత్యాల రవీందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మరియు పారిశుధ్య కార్మికులకు ఒక రోజు అధ్యయన తరగతులు నిర్వహించడం హర్షణీయమని టిపిటిఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ పాఠశాల విద్యాశాఖను అభినందించారు. ముషీరాబాద్ మండల స్థాయి ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆయా పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, పారిశుధ్య కార్మికులకు నేడు జామై ఉస్మానియా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోఅధ్యయన తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ముత్యాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో పారిశుధ్య నిర్వహణ అరకొర నిధులతో కష్టతరంగా మారిందని, కార్మికులకు మెరుగైన భృతి చెల్లించకుండా వారి శ్రమను ఆశించడం సరికాదని అన్నారు.కొన్ని నెలలుగా వారి చెల్లింపులు సక్రమంగా జరగడం లేదని తద్వారా పాఠశాల నిర్వహణ లోపభూయిష్టంగా మారిందని అన్నారు. పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ పద్ధతిలో ప్రతి పాఠశాల లో నియమించాలని, పారిశుధ్య కార్మికలను గౌరవప్రదమైన జీతభత్యాలు సకాలంలో చెల్లించాలని, ప్రతి పాఠశాలలో ఒక స్వీపర్ ను నియమించాలని, ప్రతి పాఠశాలలో ఒక ఆఫీసు సబార్డినేట్ ను నియమించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక క్లర్క్ ను నియమించాలని, పాఠశాలల పారిశుధ్య నిర్వహణకు సంబంధించి అన్నిరకాల టూల్స్ ను, క్లీనింగ్ పదార్థాలను, హ్యాండ్వాష్ ద్రావణాలను కిట్ రూపంలో ప్రభుత్వమే సరఫరా చేయాలని. బాలికలకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీతో పాటు వాటి డిస్పోస్ చేయడానికి అవసరమైన పరికరాలు కూడా ప్రతి పాఠశాలలో అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని మండల ఉప విద్యాధికారి శ్రవణ్ కుమార్ ప్రారంభించగా, మండల విద్యా పర్యవేక్షకాధికారి శ్రీమతి జయలక్ష్మి లతో పాటు మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, స్వీపర్లు, పారిశుధ్య కార్మికులు హాజరయ్యారు.

# జూన్ 21న ఘనంగా అంతర్జాతీయ యోగా డే

- రెండు గిన్నీస్ బుక్ రికార్డులు , మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగాంధ్ర
- విశాఖ వేదికగా ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ ఏర్పాట్లు
- ప్రధాని మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు
- రౌడీయిజం , హింస ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు
- కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ చేసే హింసా నినాదాల్ని సమాజం అంగీకరించదు
- సినిమాలో డైలాగ్ చెబితే తప్పు లేదంటున్న వాళ్లు సినిమాల్లో చంపినట్టు నిజజీవితంలోనూ చంపేస్తారా
- గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలూ కలిసి వాడుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకు
- రెండు తెలుగు రాష్ట్రాలూ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా లక్ష్యం
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖ వేదికగా ఈ నెల 21 తేదీన జరిగే అంతర్జాతీయ యోగా డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగా డే కార్యక్రమాన్ని తలపెట్టామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరు కానున్న ఈ కార్యక్రమాన్ని ప్రపంచం గుర్తించుకునేలా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో యోగా డే కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియచేశారు. 25 వేల మంది గిరిజన విద్యార్థులు 108 నిముషాల పాటు సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. ఎక్కువ మంది ఒకే చోట చేయడం తో పాటు ఎక్కువ మంది ఒకే సారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నీస్ రికార్డులను సాధించడమే లక్ష్యం గా కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖ లోని రామకృఎష్ణా బీచ్ నుంచి భోగాపురం వరకూ 26 కిలోమీటర్ల మేర విస్తృఎత ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. . ఆర్కే బీచ్ వేదికగా మొత్తం 3.19 లక్షల మంది ఒకే చోటు నుంచి యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. యోగా డే రోజున విశాఖ సహా రాష్ట్రంలోనూ, దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా 8 లక్షల ప్రాంతాల్లో ఒకేసారి ప్రజలు పాల్గొంటారని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ... యోగా డే లో పాల్గొనేందుకు 2 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అనుకున్నాం. అంచనాలకు మించి 2.39 కోట్ల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మే 21 తేదీ నుంచి జూన్ 21 వరకూ నెల పాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతో పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించాం . ఈ కార్యక్రమం నిర్వహణకు 5451 మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు. నెల రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికేట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్ తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశాం. యోగా చేసేందుకు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నాం. యోగా కార్యక్రమం ప్రణాళికా ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో కంపార్ట్ మెంట్ కు వెయ్యి మంది చొప్పున ఉండేలా 326 కంపార్ట్ మెంట్ లు సిద్ధం చేశాం. యోగా డే లో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టు లు , 5 లక్షల యోగా మ్యాట్ లు సిద్ధం చేశాం. అలాగే ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్ల కు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ ఒన్ ఎర్త్ ఒన్ హెల్త్ అనే థీమ్ తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 9 తరగతి నుంచి విద్యార్థులకు యోగా సిలబస్ చేర్చేలా కార్యాచరణ చేస్తాం. పాఠశాలల్లో వారానికి ఒకటీ రెండు సార్లు యోగా తరగతులు ఉండేలా ఆలోచన చేస్తున్నాం. యోగా డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటుపైనా ఆలోచన చేస్తున్నాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21 తేదీ ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం వివరించారు.
రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ యాత్రలు సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా -జగన్ కు ఇదేం మానసికస్థితిరప్పా రప్పా నరకటం అనే పదాన్ని సినిమాల్లో డైలాగులుగా చెబుతున్న జగన్.. సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ కు ఇలాంటి మానసిక స్థితి ఏమిటని అన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు చేస్తున్నారు. పోలీసులు ఇచ్చిన పర్యటన అనుమతులన్నీ జగన్ ఉల్లంఘించారు. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు. తొక్కిసలాట జరిగింది. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు. కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు. దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్ లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది?. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే వదిలిపెట్టను. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శ చేస్తారా? కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. విగ్రహాలు పెట్టి రౌడీలు, గంజాయి స్మగ్లర్ల ను హీరోలుగా మారుస్తున్నారు. రౌడీయిజం చేయాలని అందరికీ మార్గ దర్శనం చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు రోడ్డు పైకి వస్తే భయంకర పరిస్థితులు వస్తాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల వాహనం ఢీకొని వ్యక్తి చనిపోతే పట్టించుకోరా.? అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, భవిష్యత్ ను తీర్చిదిద్దే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని సీఎం స్పష్టం చేశారు. సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదం ఎందుకుబనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై సమాధానం ఇచ్చిన ముఖ్యమంత్రి సముద్రంలో కలిసే జలాలను రెండు రాష్ట్రాలూ కలిసి వాడుకుందామని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ గోదావరి లో నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుతున్నాయి. పోలవరం తప్ప మిగతావి అనుమతి రాని ప్రాజెక్టులే. విభజన చట్టంలో భాగంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. గోదావరి ప్రవాహంలో చిట్టచివరి రాష్ట్రంగా వచ్చిన నీటిని మరో బేసిన్ కు తరలిస్తున్నాం. గతంలో కృఎష్ణా బ్యారేజ్ పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు.గవర్నర్ వద్ద కూర్చొని గతంలో సమస్య పరిష్కరించుకున్నాం. కృఎష్ణా లో తక్కువ ఉన్న నీటిపై గొడవ పడితే లాభం లేదు. ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపులను అలాగే కొనసాగిద్దాం. కొత్త ట్రిబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృఎష్టించడం ఎంతవరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాల వల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృఎష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు నెంబర్ వన్ గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# కొత్త విధానంతో ఓటర్ ఐడి కార్డుల జారి

**ఎన్నికల సంఘం కీలక ప్రకటన**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఓటర్లకు ఐడీ కార్డులు త్వరితగతిన అందించేందుకు కొత్త విధానాన్ని ప్రారంభించినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికల రిజిస్టర్లో దరఖాస్తుకు సంబంధించిన మార్పులు జరిగిన 15 రోజుల్లోపే ఓటర్ ఐడీ కార్డులు (ఈపిఐసి) ఓటర్లకు చేరేలా ఈ కొత్త విధానం తీసుకొచ్చినట్లు పేర్కొంది.కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకున్న వారితో సహా, ఇప్పటికే ఉన్న ఓటరు వివరాల్లో మార్పులు చేసిన వారికి కూడా 15 రోజుల్లోనే కార్డును డెలివరీ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం ఓటర్లకు ఓటర్ ఐడీ కార్డులు అందడానికి ఒక నెలకు పైగా సమయం పడుతోందని అధికారులు చెబుతున్నారు. అయితే, ఈ కొత్త వ్యవస్థ ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేయబోతున్నారు. ఈ కొత్త విధానంలో, ఓటర్ కార్డు తయారవడం నుంచి ఓటరుకు అందే వరకు ప్రతి దశలో పర్యవేక్షించడం కోసం రియల్ టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు ఈసీ వివరించింది. ఈ ప్రక్రియను ఎన్నికల రిజిస్ట్రేషన్ ఆఫీసర్ పర్యవేక్షిస్తారు. అంతేకాక, ప్రతి దశలో ఓటర్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా ఓటర్లు తమ ఓటర్ ఐడీ కార్డు స్థితిని తెలుసుకోవడానికి వీలవుతుంది.



## ఆరోగ్యం - ఆనందం - ఆధ్యాత్మికం

# భారతీయ యోగ

**శారీరక, మానసిక ఆరోగ్యాలను పెంపొందించడంలో యోగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారత దేశంలో కొన్ని వేల సంవత్సరాల క్రితం నుంచీ దీన్ని అభ్యసిస్తూ వస్తున్నారు. అందుకనే ఇది ప్రపంచ దేశాల్లోనూ బాగా ప్రాచుర్యం పొందుతోంది. మరి ఇలాంటి యోగాను రోజు వారీ వ్యాయామంలో భాగం చేసుకోవడం వల్ల మనకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో టాప్ ఎనిమిది ఉత్తమ ప్రయోజనాలు ఏంటనేది తెలుసుకుందాం.**

%జ% యోగా అనేది కేవలం ఒక ఫిజికల్ ఎక్సర్సైజ్ కాదు. అది మనసును ఆత్మను తనువును ఏకం చేసి మనిషిలో దివ్యత్వాన్ని నింపే మహోన్నత సాధనం..... %జ% ఏకాగ్రత పెరిగే కొద్దీ ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చు. అది జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం. అది యోగాతోనేసాధ్యం.... %జ% భారత దేశం ప్రపంచానికి అందించిన బహుమతి యోగ జ% మీ శక్తిని వ్యర్థమైన మాటల్లో వృధా చేయక ధ్యానం చేయండి మనస్సుశక్తి ని సమీకరించి ఆధ్యాత్మిక శక్తి జనకంగా అవతరించండి...

ఏ అనారోగ్యానికైనా మనసే మూల కారణం కనుక,ఏ రకమైన అనారోగ్యమైన మనసులోనే ప్రారంభమవుతుంది, యోగ సాధన ద్వారా మనసు ఎప్పుడైతే నియంత్రించబడుతుందో శరీరంలో ఉండే అనారోగ్యాలు కూడా తొలగించ బడుతుంది. మూలాధార స్థానము నుంచి కుండలిని శక్తి వృద్ధి చెంది స్వాదిష్టానం వరకు చేరుకున్నాక కలిగే సంతానం సమాజానికి ఉపయోగపడే లాగా సజ్జనులు జన్మించడానికి కారణం అవుతుంది కాబట్టి గృహస్థాశ్రమానికి ముందే యోగ సాధన ప్రారంభించిన వారికి ఉత్తమ సంతానం జన్మిస్తారు.

యోగము అనే శబ్దానికి మనసు పరమాత్మ యందు లీనమవ్వడం, అలాగే జీవా త్మ పరమాత్మలు ఒకటే అనే అనే భావన బలపడడం లాంటివి ప్రయోజనాలు. కానీ లోకములో వ్యాయామమనకు మాత్రమే యోగా అనే పేరు వస్తోంది. ఈ ఆసనాలు అనేవి అష్టాంగ యోగములో ఒక భాగము మాత్రమే. కాబట్టి వ్యాయామ, ప్రాణాయామ, ప్రత్యాహార, ఆసన, ధారణ, సమాధులు మొదలైనవి. అయితే మిగిలిన వాటికి ప్రాధాన్యత తగ్గిపోవడం వల్ల యోగం యొక్క పూర్తి ప్రయోజనాన్ని పొందలేకపోతున్నాము.

**ఎవరికైతే కుండలిని శక్తి:**

మణిపూరక చక్రాన్ని దాటినట్లయితే వారు ఆధ్యాత్మిక జ్ఞాన సంపన్నులవుతారు

అనాహత చక్రాన్ని దాటినట్లయితే విశ్వప్రేమ గల మహాత్ములవుతారు

విశుద్ధ చక్రాన్ని చేరితే సమాజానికి ఉపయోగపడే సజ్జనులై పరిశుద్ధాత్ములుగా గుర్తించబడతారు

ఆజ్ఞా చక్రాన్ని చేరితే ప్రకృతి శక్తులను స్వాధీనపరచుకొని ప్రకృతి శక్తులను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించగలవారు అవుతారు

సహస్రార చక్రాన్ని చేరిన వారు మోక్షాన్ని పొందుతారు

ఇలా కుండలిని శక్తి యొక్క ప్రయోజనాలు చాలా ఉన్నాయి

**యోగా వలన ప్రయోజనములు**

ఉద్యోగంలో ఉన్నంతవరకు పనిచేస్తే గాని తోచని వారిగా ఉండాలి అప్పుడే అన్ని పనులు సక్రమంగా చేయగలుగుతారు అలా ఉండటం వలన 40 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు ఉండే వయసులో ఏ పనికి శరీరం మనసు అలవాటు పడిపోతాయో ఆ పని చేస్తే గాని తోచని మానసిక స్థితి తర్వాత సంవత్సరాల్లో వస్తుంది అలా వచ్చినప్పుడు 60 సంవత్సరములు దాటిన తర్వాత ఉద్యోగ విరమణ తర్వాత అంతకుముందు ఏ పని చేస్తున్నారో అది చేస్తే గాని తోచదు, చేయటానికి ఏమీ ఉండదు. ఇలాంటి పరిస్థితిలో సామాన్యంగా వ్యక్తి డిప్రెషన్ కి లోనవుతాడు. దాన్ని రిటైర్మెంట్ సిక్ నెస్ అంటారు. దాని వలన వ్యక్తికి పనిచేస్తే గాని తోచని పరిస్థితి, పని లేనందు వలన మనిషి తోచకుండా తయారవుతాడు, ఆ మానసిక డిప్రెషన్ ని అధిగమించడానికి మందులు వాడకం జరుగుతుంది, దానివలన వ్యక్తి శరీర అవయవాలు పనిచేయకుండా ఉండటం మనసుతో పాటు జరుగుతుంది, దానివలన వ్యక్తి త్వరితంగా ఇబ్బందులకు గురి అవుతాడు. కాబట్టి ప్రత్యేకంగా వ్యక్తి ఎలా ఉండాలి అంటే విశ్రాంతిలో కూడా ఆనందించే మానసిక పరిస్థితి అలవర్చుకోవాలి.

కౌమార ఆచరే ప్రాజ్ఞః అంటాడు ప్రహ్లాదుడు, అంటే ఆధ్యాత్మిక ఆచరణ అంతా కూడా ఐదవ ఏటికి ముందే ప్రారంభము చేయాలి. ఎందుకంటే ఆ సమయంలో విన్నవి చదివినవి నేర్చుకున్నవి కూడా మనసుకి పూర్తిగా పడతాయి. కొన్ని అనారోగ్యాలు చేసిన వారికి చిన్నప్పటినుంచి విషయాలు గుర్తుంటాయి ఈ మధ్య కాలములో వి గుర్తుండవు. అలా కాని పక్షంలో కనీసం 30 ఏళ్ల తర్వాత అయినా సరే ఆ వ్యక్తి యోగ సాధన చేస్తూ విశ్రాంతిలో కూడా ఆనందించే మానసిక స్థితిని అభ్యసిస్తే పరవాలేదు, లేనిపక్షంలో ఆ వ్యక్తి రిటైర్మెంట్ సిగ్నెస్ అనేది వచ్చి త్వరగా ఇబ్బందులకు గురి అవుతాడు. అందువలనౌగం అనేది నిత్యావసరము. హఠయోగమనేది పతంజలి చెప్పిన విధానాలలో ఒకటి. సిబివి మాస్టర్ ఎక్కిరాల హటయోగాన్ని బాగుగా అధ్యయనం చేశారు.ప్రపంచంలోని మేధావి వర్గం అంతా యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు అనే విషయాన్ని నిర్ధారణ చేసేశారు.

మహర్షి మహేష్ యోగి ఈ సాధన ద్వారా నే దేశ విదేశాల్లో స్థావరాలు ఏర్పరచుకొని సుమారు 180 దేశాల్లో ప్రచారం చేశారు. సుమారు దీని మీద 500 పరిశోధనలు జరిగాయి. ఆధునికమైన వైద్య విధానము కూడా యోగ సాధన గొప్పతనాన్ని గుర్తించింది. ఆ కారణం గానే యోగ నేర్చుకోవడానికి కూడా ఇన్సూరెన్స్ మొదలైనవి ఇస్తున్నాయి మిగిలిన దేశాల్లో.పత్రీజీ యోగ సాధనలో భాగమైన ధ్యానాన్ని ప్రచారం చేసి ఎన్నో అనారోగ్యాల్ని తగ్గించుకునే విధానాన్ని చె ప్పా ం ం .



స్వయంగా ఎవరికి వారు తగ్గించుకునే విధానాలను రూపొందించారు. ప్రాణిక్ హీలింగ్ అనే ప్రచారం ద్వారా ఫిలిప్పైన్ దేశానికి చెందిన చావకోక్ సుయి అనే ఆయన యోగ సాధన ద్వారానే ఒక హీలిం గ్ విధానాన్ని ప్రసారం చేశారు. యోగ విధానాల్లో చిన్న చిన్న భాగాలను తీసుకుని దాన్నే సకల సమగ్రమైన హీలింగ్ విధానాలుగా ప్రచారం చేస్తున్నారు భారతదేశం లో పుట్టిన విశ్వజ నీయ ంతమైన యోగ వి వి ద ౕ దేశాలకు పా కింది. భారతీయానికి గుర్తు లయిన ఆఫ్ఘనిస్తాన్ లో శి వ లి ం గ ౕ ం , అమెరికాలో శ్రీ చక్రం, రెడ్ ఇండియన్స్ హోమం చేయడం , మయ కల్చర్ లో హోమాలు ఉ న్నా ం ౦ ౦ .

ప్రపంచవ్యాప్తంగా 5వేల గ్రామాలకు రామా అనే పదముతో పేరులు ఉన్నాయి . రాముడు పుష్పక విమానం ద్వారా దేశాలు తిరిగి జయించుకు వచ్చాడు. ఎక్కిరాల వేదవ్యాస వివిధ దేశాలలో ఉన్న హిందూ మతం చిహ్నాలు అనే పుస్తకాన్ని రాశారు.

యోగ సాధన ద్వారా కలిగే ఆరోగ్యం ఆనందం గొప్పవి. భోగాల ద్వారా వచ్చేది రోగం. ర క ర కా ల



జంక్ ఫుడ్ అని తిని రోగనిరోధక శక్తిని తగ్గించుకోవడం వల్ల ఇతర దేశాలలో మరణాల సంఖ్య పెరిగింది. భారతదేశంలో ఆ సంఖ్య తక్కువగా ఉండడానికి కారణం యోగ సాధన, ఆహార నియమాలు, సూర్యుని యొక్క కాంతి కిరణాలు అధికంగా స్వీకరించగలడం, గోత్రాలు మొదలైనవి చూసుకొని వివాహాలు చేసుకోవడం. పూర్వకాలంలో ఋషులు అనేక సంవత్సరాలు జీవించటానికి కారణం యోగ సాధన. త్రిలింగ స్వామి 300 సంవత్సరాలు బ్రతికినట్లు చెప్తారు.

**జ్యోతిష్యంలో మాత్రమే** సహస్రవర్ష జీవనం అనే యోగం ఉంది అంటే 1000 సంవత్సరాలు వ్యక్తి జీవించే యోగం. అది మిగిలిన ఏ శాస్త్రాల్లోనూ లేదు. కానీ 10 సంవత్సరాలు క్రితం పేపర్లో వెయ్యి సంవత్సరాల వ్యక్తి జీవించవచ్చు అని సైంటిస్టులు రాశారు. వ్యాయామ ప్రాణాయామాలు, ఆహార నియమాలు ద్వారా వ్యక్తి అంత కాలము జీవించవచ్చు అని వ్రాశారు.ఒక 85 సంవత్సరాల టిబెటన్ యోగి సునాయాసంగా యోగా చేస్తుంటే ఒక విలేఖరి ప్రశ్నించారు ఈ వయసులో శరీరాన్ని ఎందుకు కష్టపడుతున్నారు అని. దానికి యోగి ఆనందంగా మరణిద్దామని అని సమాధానం చెప్పాడు. అంటే సాధారణంగా మరణము అనేది ఏదైనా రోగంతోనే జరుగుతుంది ఇస్తే మరుజన్మకు కూడా అదే రోగము కంటిన్యూ అవుతుంది. ఎందుకు అంటే భగవద్గీతలో చెప్పాడు ఏ భావాన్ని అయితే కలిగి ఉంటే శరీరాన్ని విడిచి పెడతారో మరుజన్మకు అదే భావం కొనసాగుతుంది. బాధతో మరణిస్తే బాధే కొనసాగుతుంది. ఒక వ్యక్తికి నడ్డి మీద పోటు వస్తుంటే, ఎన్ని మందులు వాడుతున్న తగ్గక పోతుంటే హిప్నోథెరపిస్ట్ దగ్గరికి వెళ్లారు, పూర్వ జన్మకి తీసుకెళ్తే అతను చెప్పాడు, కత్తిపోటుతో మరణించినట్టు, ఆ కత్తి పోటు ఎక్కడైతే తగిలిందో ఆ బాధతో ఆ వ్యక్తి మరణించి అదే శరీర భాగంలో బాధ కొనసాగుతుంది ఇప్పటికీ కారణం లేకుండా మందులకి లొంగకుండా ఆ నొప్పి.రావణాసురుడు రాముడు చంపుతుంటే ఈ రాముడు విభీషణుడు కలిసి ఇంటిగుట్టు లంకకు చేటు అన్నట్టుగా విభీషణుడు చెప్పిన రహస్యాలన్నిటిని తెలుసుకొని రాముడు నా వాళ్ళందరిని చంపేశాడు, ఇప్పుడు నన్ను కూడా చంపేస్తున్నాడు అని తిట్టుకుంటూ తిట్టుకుంటూ చనిపోయాడు. ఆ కారణం వల్ల మరుజన్మలో తిట్టడం ఒక్కటే చేశాడు శిశుపాలకుడుగా. మామూలుగా రాక్షసులు చేసినట్టుగా ఋషులని చంపడం అలాంటి మొదలైన చెడ్డ పనిలేవి చేయలేదు. టిబెట్ యోగి ఏం చెప్తున్నాడంటే బాధతో మరణించడం వల్ల బాధ మయంగా ఉంటుంది కాబట్టి ఆనందంగా మరణించాలంటే ఆరోగ్యంగా ఆనందంగా మరణించాలి, దాని కోసం నేను యోగ చేస్తున్నాను అని చెప్పాడు. ఆనందముగా మరణించటము అంటే ఆనంద స్వరూపుడైన భగవంతున్ని ధ్యానిస్తూ మరణించటం అదే మోక్షము. మోక్షం అనేది సహజ స్థితి కోరికలు ఎప్పుడైతే తగ్గిపోతాయో మోక్షం పొందుతారు వ్య

దేవుడు కూడా మనిషిగా పుట్టాక సుఖదుఃఖాలు తప్పవు కాబట్టి పరిపూర్ణ ఆనంద స్థితి మోక్షంలోనే ఉంటుంది కాబట్టి ప్రతి వ్యక్తి దానికోసం కృషి చేయాలి కాబట్టి దానికి యోగసాధన తప్పదు.ప్రపంచ వ్యాప్తం గా రోగ నిరోధక శక్తిని పెంచే మందు లేదు. యోగ సాధన ద్వారానే అది సాధ్యం ప్రపంచంలోని మనుషుల అందరి మనసు లు ద్వేషరహితంగా చేసి ఒక కుటుంబం గా చేసే శక్తి యోగాకి మాత్రమే ఉంది.కాబట్టి ప్రతి ఒక్కరూ యోగ చేయండి మానసిక శారీరక ఆరోగ్యాలని పెంచుకుం టూ ఆనందాన్ని పంచుకుంటూ మోక్షమా ర్గము కొరకై ప్రయత్నాన్ని చేసి విజయాన్ని సాధించండి

**డా|| ఈడ్పుగంటి పద్మజారాణి**












● ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై చర్చ ● నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం ● ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష

## బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో లోకేష్ భేటీ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టీబీఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో మంత్రి సమావేశమయ్యారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీని లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగంపై ప్రధానంగా ప్రు గ్రిగిన్లు స్మా చారం. రాష్ట్రంలో అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్ దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టీబీఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు.

నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం కుదిరింది. అలాగే ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష నిర్వహించారు.

# వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు

● యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన ప్రధాన అంశం కావాలి ● అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు..అభివృద్ధి వికేంద్రీకరణే కూటమి ప్రభుత్వ లక్ష్యం ● పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలి ● రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు
● 7వ ఎస్ఐపీబీ సమావేశంలో 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
● పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి వివరాలు ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టాలని సూచన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు, ప్రాజెక్టులకు అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. పరిశ్రమలు ఏర్పాటు అయితే ఆయా ప్రాంతాలు కూడా అభివృద్ధి అవుతాయని.. స్థానికులకు ఉపాధి లభిస్తుందని తద్వారా అన్ని చోట్లకూ సంపద విస్తరిస్తుందని అన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 7వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలియజేసింది. ఈ పెట్టుబడుల ద్వారా 30,270 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన 7 ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 4.73,969 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి.

**అన్ని ప్రాంతాలు సమానాభివృద్ధి**

రాష్ట్రంలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ప్రాజెక్టుల్లో స్థానికులకే ఎక్కువ ఉద్యోగాలు దక్కాలని, అందుకు యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పన కూడా ప్రధాన అంశం కావాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ సమాన అభివృద్ధి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా ఏర్పాటు అయ్యేలా ప్రణాళిక చేస్తున్నట్టు వెల్లడించారు. భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశిత గడువులోగా యూనిట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. వీటిని వినియోగించుకుని ఒన్ ఫ్యామిలీ– ఒన్ ఎంటర్ ప్రెన్యూర్ కింద ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు అవకాశం కల్పించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలో ఏర్పాటు అయ్యే పరిశ్రమలు, ప్రాజెక్టులు, పెట్టుబడులు, కల్పించే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను ఆన్ లైన్ పోర్టల్ లో పొందుపర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే క్లస్టర్ల వారీగానూ ఈ పరిశ్రమల మ్యాపింగ్ జరగాలని సీఎం సూచించారు.

**ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు**

పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని వీటిని వినియోగించుకుని ఔత్సాహికులు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు పాపికొండలు వద్ద బోట్ టూరిజం లాంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే విశాఖతో పాటు రాష్ట్రంలోని ఇతర తీరప్రాంతాల్లో లగ్జరీ బోట్, క్రూజ్ షిప్ లను ఆపరేట్ చేసేలా ఆయా సంస్థలతో చర్చించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఆతిథ్య రంగంలో ఒప్పందం చేసుకున్న వివిధ సంస్థలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టుల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇక నుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు జరగాలని, ఏడాదికి కనీసం 25 సమావేశాలు జరిగేలా కార్యాచరణ ఉండాలని సీఎం సూచించారు.

**7వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు**

★ రేమండ్ రూ.1,201 కోట్లు, 6,571 మందికి ఉద్యోగాలు(వివిధ ప్రాంతాల్లో)
★ జి.ఇన్ఫ్రా ప్రెసిజియన్స్ లిమిటెడ్ రూ.1150 కోట్లు, 299 మంది ఉద్యోగాలు(అనంతపురం)
★ సంగం డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.130 కోట్లు, 400 మంది ఉద్యోగ, ఉపాధి(తిరుపతి)
★ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1583 కోట్లు, 8000 ఉద్యోగాలు - 3 దశల్లో(విశాఖపట్నం)
★ 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.224 కోట్లు, 750 మందికి ఉద్యోగాలు (తూర్పు గోదావరి)
★ ఏబీఐఎస్ ప్రొటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లు, 790 మందికి ఉద్యోగాలు (చిత్తూరు)
★ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1622 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు (ఓర్వకల్లు)
★ మెల్టాన్ లైజర్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పీ రూ.225 కోట్లు, 350 మందికి ఉద్యోగాలు (ఏలూరు)




★ పావని హోటల్స్ లెమన్ ట్రీ ప్రీమియర్ రూ.80 కోట్లు, 300 మందికి ఉద్యోగాలు ( తిరుపతి)
★ గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ రూ.145 కోట్లు, 250 మందికి ఉద్యోగాలు (అమరావతి)
★ బెర్రీ అల్లోస్ లిమిటెడ్ రూ.573 కోట్లు, 320 మందికి ఉద్యోగాలు.(శ్రీ సత్యసాయి జిల్లా)
★ చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,323 కోట్లు, 540 మందికి ఉద్యోగాలు. (కడప)
★ అదానీ రెన్యువబుల్ ఎనర్జీ ఫిఫ్టీ వన్ లిమిటెడ్ రూ.8,010 కోట్లు, 3,500 మందికి ఉద్యోగాలు(కడప)
★ చానల్ ప్లే రూ.80 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు(కొప్పర్తి)
★ అదానీ హైడ్రో ఎనర్జీ ఫోర్ లిమిటెడ్ అండ్ అదానీ హైడ్రో ఎనర్జీ వన్ లిమిటెడ్ రూ.10,900 కోట్లు, 7,000 మందికి ఉద్యోగాలు.(రాష్ట్రంలోని వివిధ జిల్లాలు)
★ బీపీసీఎల్ అండ్ కేఎస్ఎస్ఎల్, ఎల్టీ ఎలక్ట్రానిక్స్, కృష్ణపట్నం పవర్ కార్పొరేషన్‌లో అదనపు పెట్టుబడులు, మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయి.

## మహిళా కమిషన్ అండగా నిలుస్తుంది




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళల రక్షణ, హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు హెల్ప్ లైన్ / మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదారి తెలిపారు. గురువారం తిరుపతి కలెక్టరట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రాష్ట్రీయ మహిళా ఆయోగ్ ఆప్కే ద్వార్, మహిళా జన్ సున్వై అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మంజుదార్ పాల్గొన్నారు. సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు మహిళల భద్రత, వారి హక్కుల ను కాపాడట గురించి మాట్లాడుతూ.. మహిళలు రక్షణ వారి హక్కుల పరిరక్షణ కోసం మహిళా కమిషన్ కృషి చేస్తుందని, మహిళల రక్షణ కోసం 24 గంటలు మహిళా కమిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బాధితులు ఏ సమయంలోనైనా తమకు ఫిర్యాదు చేయవచ్చని తక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ సమస్యలను హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. జిల్లాలో మహిళలకు సంబంధించిన కేసును పరిష్కరించడానికి ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వరకట్నం, సైబర్ నేరాలు, లైంగిక నేరాలు, ఆర్థిక సమస్యలు వంటి సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సంబంధించిన చాలా కేసులు పెండింగ్లో ఉన్నాయని త్వరితగతిన వాటిపైన కూడా యాక్షన్ తీసుకొని తొందరగా పరిష్కారం చూపుతామని తెలిపారు. తిరుపతి జిల్లా కు సంభందించి చాలా కేసు లు వచ్చాయనీ వాటికి కూడా వెంటనే పరిష్కరిస్తాం అని అన్నారు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళ ల కు సంభందించిన సమస్యలను పరిష్కరించే దిశగా ఈరోజు జాతీయ మహిళా కమిషన్ జిల్లాకు రావడం జరిగింది తెలిపారు. 8 జిల్లాలకు గ్రీవెన్స్ కు సంబంధించిన మహిళా జన్ సున్వై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చిన ప్రతి సమస్యలను మహిళా కమిషన్ వారి సమస్యలను విని అక్కడికక్కడే విని ప్రతి కేసుకు సంబంధించిన పురోగతి వివరాలను తెలుసుకొని న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. జిల్లాలోని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మహిళా కమిషన్ అప్పటికప్పుడే స్పందిస్తుందని అన్నారు. మహిళలు తమ సమస్యలను ఏ సమయంలో అయినా హెల్ప్ లైన్/ మెయిల్ ద్వారా తెలపవచ్చుని, ఈ విషయంలో జిల్లా యంత్రాంగం తరవున అడ్మినిస్ట్రేషన్, పోలీస్ శాఖ టేక్ అప్ చేసి విచారణ చేయడం జరుగుతుందని అందరికీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల రక్షణ కోసం, మరియు వారి సమస్యలను చెప్పుకోవడానికి ఇది ఒక మంచి వేదిక అని తెలిపారు. కమిషన్ ముందే కంటే కూడా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి దృష్టికి వచ్చిన కేసులను విచారణ చేపట్టి వాటిని పరిష్కరించిన యెడల చాలా కేసులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ఇక్కడికి వచ్చిన ప్రతి మహిళ కూడా తమ సమస్యలకు సంభందించిన గ్రీవెన్స్ లను మహిళా కమిషన్ కు తెలుపవచ్చు అని తెలిపారు.

# చిత్తశుద్ధితో పని చేస్తున్నాం



● ఏపీని అభివృద్ధికి చిరునామాగా మారుస్తాం : పవన్ కల్యాణ్ ● ఏడాది సుపరిపాలనపై ప్రగతి నివేదిక విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ● సీఎం చంద్రబాబు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని వెల్లడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలి. అలా నిరంతరం పరితపించే నేను గత సంవత్సర కాలంలో చేపట్టిన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజలందరి ముందు ఉంచడం నా నైతిక బాధ్యత. అధికార బాధ్యతలు స్వీకరించి సంవత్సరం అయిన సందర్భంగా ఈరోజు మీ ముందుకు తీసుకొస్తున్నాను.. అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా; పర్యావరణ, అటవీ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రిగా పవన్‌కల్యాణ్ బాధ్యతలు చేపట్టి గురువారంతో సంవత్సరం పూర్తవ సందర్భంగా సమగ్ర అభివృద్ధి నివేదిక విడుదల చేశారు. దీనితో పాటు పవన్‌కల్యాణ్ ఓ లేఖను విడుదల చేశారు. ప్రియమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు... గత సంవత్సరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయానికి అండగా నిలబడి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్లు నుండి విముక్తి చేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. అని ఆయన పేర్కొన్నారు.

2019 నుండి 2024 వరకు ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయింది, అభివృద్ధికి దూరమైంది, శాంతిభద్రతలు క్షీణించాయి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి, మహిళలకు రక్షణ కరువైం దని తెలిపారు. రాష్ట్ర రాజధాని నిర్మాణంలో ఒక్క ఇటుక కూడా కదలకుండా నిర్మానుష్యంగా మారిన సమయంలో రాష్ట్రాన్ని రక్షించేందుకు, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిపాలనను పునరుద్ధరించేందుకు నరేంద్ర మోదీ నేతృత్వంలో, నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజల పక్షాన ఎల్లవేళలా నిలబడి పోరాడే మన సమిష్టి సహకారంతో ఎన్డీఏ కూటమి 164 అసెంబ్లీ సీట్లను గెలిచి 94% స్ట్రైక్ రేట్ తో చారిత్రాత్మక విజయం సాధించిందన్నారు. ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు, మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అహర్నిశలు కృషి చేస్తూ సంవత్సర కాలంలోనే గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని చేసి చూపిస్తూ, ప్రజల్లోనే కాకుండా, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు.

**సుపరిపాలనకు కేంద్ర సహకారం:**

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో సమిష్టి అభివృద్ధి సాధిస్తూ స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ: పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, మీరు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేయాలనే మా సంకల్పాన్ని గుర్తిస్తారని ఆశిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు.

**గత ఐదేళ్ళలో నియంతృత్వ పాలన..:**

గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై పవన్ కల్యాణ్ ప్రగతి నివేదికలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలబడిన ప్రతిఒక్కరికీ, అలానే రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన ప్రతిఒక్కరికీ పవన్ కళ్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

**పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపాం..:**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చేవారిలో విశ్వాసం నింపామని అలానే కేంద్ర ప్రభుత్వం కూడా అభివృద్ధి కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, దూరదృష్టి నాయకుని పాలనలో రాష్ట్రం ముందుకెళ్తోందని అన్నారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## యోగాంధ్ర వరల్డ్ రికార్డుకు సిద్ధం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో పాటు 175 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు తెలిపారు. బీచ్ రోడ్డు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ, అంతర్జాతీయ యోగా దినోత్సవం సదర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రపంచ రికార్డు స్థాయిలో జరుగుతుందని, విశాఖ నుంచి భీమిలి వరకూ 29.8 కి.మీ. పొడవున కార్యక్రమం నిర్వహిస్తామని, ఒక్క బీచ్ రోడ్డులోనే 3.26 లక్షల మంది పాల్గొంటారని చెప్పారు. ఇంకా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పాల్గొనే వారితో కలిపితే మొత్తం ఐదు లక్షల మంది అవుతారన్నారు. వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా సీఎం చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండని ఆయన పిలుపునిచ్చారు.

## జగన్ యోగాంధ్రలో పాల్గొని ఫస్ట్రేషన్ తగ్గించుకో : మంత్రి అనగాని



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగాలేక గంజాయి బ్యాచ్, ఉన్మాదులను, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లను కలుస్తున్నాడని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పాలొంటే జగన్ రెడ్డి ఫస్ట్రేషన్ కాస్త తగ్గతుంది. అల్లర్లు సృష్టించడం మాని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి కాస్తయినా తగ్గుతుంది. ఫస్ట్రేషన్ లో జగన్ రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నాడు. చంపేస్తాం, నరికేస్తాం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ సైకో బ్యాచ్ చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి చిరునవ్వుతో స్వాగతిస్తున్నాడు. నెలకు ఒకరోజు జనాల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్ ను పరామర్శిస్తాడు, ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు వెళ్లి పరామర్శిస్తాడు. ఏదేదో మాట్లాడుతాడు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి చనిపోతున్నా పట్టించుకోకుండా వెళ్లిపోతాడు. సరిగ్గా ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రిలో ఉండే రోగులకు ఉన్న లక్షణాలు అన్ని జగన్ లో కనిపిస్తున్నాయి.

## ప్రతిపక్షంలోనూ మారని జగన్ వైఖరి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతిపక్షంలోనూ ఏపీ వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అరాచక వైఖరి మారలేదని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మండిపడ్డారు. జగన్ శవరాజకీయాలు చేస్తున్నారన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్నారని, నాగమల్లేశ్వరరావు చనిపోయింది గతేడాది జూన్ 9న అని ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతే రాజు... రైతు సంక్షేమమే మా లక్ష్యం

● రైతుల కన్నీటికి సెలవిచ్చిన కూటమి ప్రభుత్వం ● రూ.500 కోట్లతో నల్ల బర్లీ కొనుగోలు మంత్రి అచ్చెంనాయుడు
● కంపెనీల మోసాల నుంచి రైతులకు రక్షణ ● భవిష్యత్‌కు మార్గసూచిగా ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం
● రైతుల ఇంటి వద్దకే అవగాహన కార్యక్రమాలు ● ప్రభుత్వ మాట విన్నదే కాదు న్యాయం చేసినదీ
● విదేశీ డిమాండ్‌కు తగిన నాణ్యతల కోసం సూచనలు

సూర్య ప్రతినిధి, ఒంగోలు: రైతే రాజు... రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం! రైతుల కష్టాలే మాకు ఆదేశాలుగా మారాయి. నల్ల బర్లీ పొగాకు పంట రైతుల చేతిలో మిగిలిపోయిన వేళ వారికి అండగా నిలవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజారపు అచ్చెం నాయుడు స్పష్టంగా తెలిపారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి పర్చూరు మండల వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించిన అనంతరం, మంత్రి మాట్లాడారు. ఈ ఏడాది నల్ల బర్లీ పొగాకును కొనుగోలు చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా ప్రారంభించింది. కంపెనీలు సాగుకు





ప్రోత్సహించి, దిగుబడి వచ్చిన తరువాత చేతులు దులుపుకున్న పరిస్థితుల్లో, రైతులను రక్షించేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నాం అన్నారు. హెచ్‌డీఆర్, హెచ్‌డిఎం రకాల బ్లాక్ బర్లీకి క్వింటాకు రూ.12,000, హెచ్‌డిఎక్స్ రకానికి రూ.6,000గా నిర్ణయించామన్నారు. మొత్తం 20 లక్షల క్వింటాల (దశలక్షల కేజీల) కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కొనుగోలు వ్యవస్థను పూర్తిగా వైద్యుతీకృత విధానంలో నిర్వహిస్తున్నాం. రైతులకు మొబైల్ ఫోన్‌కు సమాచారం వచ్చిన తరువాతే గోదాములకు తీసుకురావాలి. ఎవ్వరూ గోదాం ముందు బారులు తీరాల్సిన అవసరం లేదు. ముందుగానే తేదీ, సమయం, పరిమాణం అన్నీ తెలుపుతాం. రైతులు వాటిని పాటిస్తే అన్నీ సాఫీగా జరుగుతాయి అని వివరించారు. రైతులు మోసపోవద్దని, లిఖితపూర్వక ఒప్పందాలు లేని చోట కంపెనీల మాటలు నమ్మవద్దని, లేకపోతే ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి



పెట్టాలని మంత్రి అచ్చెం నాయుడు సూచించారు. రైతుల ఇంటి వద్దకే వెళ్లి వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పిస్తారని భవిష్యత్‌లో ఇలాంటి ఇబ్బందులు రాకుండా చూసేందుకు తీసుకున్న ముందుజాగ్రత్త చర్యగా ఆయన పేర్కొన్నారు.గత ఖరీఫ్, రబీ కాలాల్లో రైతుల వద్ద ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేసింది. రూ.1,650 కోట్ల బకాయిలను చెల్లించింది. మామిడి, మిర్చి, కొబ్బరి వంటి పంటలకు మద్దతు ధర కల్పించామని ఇప్పటికే రుజువు చేశాం. ఇప్పుడు నల్ల బర్లీ విషయంలోనూ అదే బాధ్యతతో వ్యవహరిస్తున్నాం అన్నారు.నాణ్యమైన పొగాకుకే ప్రభుత్వ కొనుగోలు ఉంది. తేమ శాతం 20కి మించకూడదు. నిబంధనలు పాటిస్తే ఎలాంటి ఆటంకం ఉండదు. విదేశీ మార్కెట్లలో ఈ నల్ల బర్లీకి మంచి గిరాకీ ఉంది. రైతులు నాణ్యతపై శ్రద్ధ పెట్టాలి. నమ్మకంగా సాగు చేస్తే పంట ధర భరోసా రెండూ ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బి. రాజశేఖర్, మార్క్‌ఫెడ్ సంస్థ కార్యనిర్వాహకుడు మంజీర్ జిలాని, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబటిపై ఐదు సెక్షన్ల కింద కేసులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా నిబంధనలను ఉల్లంఘించారని గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాకు చెందిన పలువురు వైసీపీ నేతలపై కేసుల నమోదుకు పోలీసులు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు అంబటి రాంబాబుపైన కేసు నమోదు చేశారు. జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా డ్యూటీలు చేస్తోన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, పోలీసుల పైన దురుసుగా ప్రవర్తించారని సత్తెనపల్లి రూరల్ పోలీసు స్టేషన్లో అంబటి రాంబాబుపైన గురువారం కేసు నమోదు చేశారు. సత్తెనపల్లి మండలం కంటేపూడి దగ్గర జగన్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను తన సోదరుడు మాజీ ఎమ్మెల్యే అంబటి మురళితో కలిసి అంబటి రాంబాబు తొలగించడంతో పాటు, పోలీసులతో వాగ్వాదానికి దిగారని, బ్యారికేడ్లను తొలగించొద్దని అడ్డుకున్న పోలీసులను తోసేసి మరి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఐపీసీ 188, 332, 253, 427 సెక్షన్ల కింద అంబటిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్ రెంటపాళ్ల పర్యటన సందర్భంగా పోలీసులు విధించిన నిబంధనలను ఉల్లంఘించారనే కారణంతో లువురి వైసీపీ నేతలపైన కేసులు నమోదు చేశారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి మ్మల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సత్తెనపల్లి వైసీపీ ఇన్చార్జి గజ్జల సుధీర్ భార్గవ్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపైన పోలీసులు కేసులు నమోదు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్.. షర్మిళకు సుబ్బారెడ్డి జవాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలంగాణలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ గురించి ఇప్పుడు జరుగుతున్న రచ్చ అంతా ఇంతా కాదు. ఎంతోమంది ఫిలిం సెలబ్రెటీలు, రాజకీయ నాయకుల ఫోన్లను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్యాప్ చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరెవరి ఫోన్లు ట్యాప్ అయ్యాయో సోషల్ మీడియాలో కనిపిస్తున్న జాబితా చూసి అందరూ షాకవుతున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న వైఎస్ షర్మిళ సైతం తన ఫోన్ ట్యాప్ అయినట్లు సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ బీఆర్ఎస్, వైసీపీ ప్రభుత్వాల జాయింట్ ఆపరేషన్ కూడా అని ఆమె అన్నారు. తన ఫోన్ ట్యాప్ అయిందనడానికి పక్కా ఆధారాలున్నాయని.. వైసీపీ అగ్ర నేతల్లో ఒకరైన వైవీ సుబ్బారెడ్డి స్వయంగా ట్యాప్ అయిన కాల్‌కు సంబంధించి తన వాయిస్‌ను స్వయంగా వినిపించినట్లు కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కాగా.. సుబ్బారెడ్డి వెంటనే దీనిపై స్పందించారు. షర్మిళ ఆరోపణలు అబద్ధమని ఆయన ఖండించారు. గత తెలంగాణ ప్రభుత్వం షర్మిలగారి ఫోన్ ట్యాప్ చేసిందని, వాటిని ఇక్కడ ముఖ్యమంత్రికి ఇచ్చారనడం చాలా హాస్యాస్పదంగా ఉంది. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉండగా, షర్మిల గారు తెలంగాణలో పార్టీ పెట్టి రాజకీయాలు నడిపారు. అప్పుడు జగన్‌గారికి, షర్మిలగారికి సంబంధాలు ఇలా లేవు. అలాంటి పరిస్థితుల్లో షర్మిలగారి ఫోన్‌ను ట్యాప్‌చేసి కేసీఆర్‌గారి ప్రభుత్వం ఇక్కడి సీఎంకు ఎందుకు ఇస్తుంది? అసలు కేసీఆర్‌గారి ప్రభుత్వం ట్యాప్‌చేసిందా? లేదా? అన్నది నాకు తెలియదు. టీడీపీకి సంబంధించిన ఎల్లో టీవీల్లో, పత్రికల్లో నాపేరు ప్రస్తావనకు వచ్చింది కాబట్టి దీనిపై స్పందిస్తున్నాను అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు సుబ్బారెడ్డి.ఐతే నిన్న ఈ ఆరోపణలు చేసేటప్పుడే సుబ్బారెడ్డి గురించి షర్మిళ మరో వ్యాఖ్య చేశారు. ఆస్తి పంపకాల వివాదానికి సంబంధించి ప్రత్యక్ష సాక్షి అయిన సుబ్బారెడ్డి.. జగన్ కోసం తర్వాత మాట మార్చిన విషయాన్ని ప్రస్తావించి, ఫోన్ ట్యాపింగ్ విషయంలో జరిగిన దానిపై ఇప్పుడొచ్చి నిజాలు మాట్లాడతారని అనుకోవడం లేదని అన్నారు. ఆమె అన్నట్లే సుబ్బారెడ్డి షర్మిళ వ్యాఖ్యలను ఖండిస్తూ పోస్టు పెట్టేశారు.



సూర్య
హైదరాబాద్
శుక్రవారం
20 జూన్ 2025


suryachitramagazine@gmail.com



# మెగా157 ముస్సోరీ షెడ్యూల్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ చమెగా157. చిరంజీవి సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. తాజాగా మేకర్స్ ముస్సోరీ షెడ్యూల్ పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో చిరంజీవి, నయనతార మీద కీలక సన్నివేశాలు షూట్ చేశారు. ఈ సన్నివేశాలు సినిమాలో హైలెట్ గా ఉండబోతున్నాయి. కమర్షియల్ ఫార్మాట్లలో హిలేరియస్ ఎంటర్ టైనర్స్ చిత్రాలను రూపొందించడంలో మాస్టర్ అయిన అనిల్ రావిపూడి ప్రమోషనల్ కంటెంట్‌ను రూపొందించడంలో స్పెషలిస్ట్. ఇప్పటివరకు చమెగా157 ప్రతి ప్రమోషనల్ వీడియోకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఇటివలే ముస్సోరీ షెడ్యూల్ నుంచి రిలీజ్ చేసిన వీడియోలో చిరంజీవి వింటేజ్ అవతార్‌లో అలరించారు.

# 'కుబేర' చేయడానికి గట్స్ కావాలి



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలవబోతోంది. శేఖర్‌కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా కింగ్ నాగార్జున విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**కుబేర లాంటి మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ చేయడానికి కారణం ?**

మంచి కథలు రావాలంటే స్టార్స్ కలిసి పనిచేయాలి. ఇంతకుముందు కూడా నేను చాలా సినిమాలు చేశాను. నాన్న(ఏఎన్ఆర్) ఎన్టీఆర్‌గారు, కృష్ణగారు, శోభన్‌బాబుగారు.. ఇలా అంత మంది కలిసి ఎన్నో సినిమాలు చేశారు. శేఖర్ కమ్ములతో వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఉండేది. ఆనంద్ దగ్గర నుంచి ఆయన సినిమాలు గురించి మనందరికీ తెలుసు. ఆయన సినిమాలు నాకు బాగా ఇష్టం. ఆయన కథల్లో సోషల్ రెలివెంట్ పాయింట్ ఉంటుంది. మిగతావన్నీ కూడా కమర్షియల్ గానే ఉంటాయి. అద్భుతమైన పాటలు ఉంటాయి.

**కుబేరలో ఉన్న యూనిక్ పాయింట్ ఏమిటి ?**

కుబేరలో చాలా మంచి యూనిక్ పాయింట్ ఉంది. ఇప్పుడున్న సొసైటీకి ఆ పాయింట్ చాలా రిలెవెంట్. శేఖర్ గారికి ఈ పాయింట్ మైండ్ లో ఎప్పటినుంచో ఉంది. ఈ సినిమాల్లో మంచోళ్ళు ఉన్నారు. చెడ్డోళ్ళు ఉన్నారు. అల్ట్రారిచ్, మిడిల్ క్లాస్, బిలో పావర్టీ లైన్.. ఇలా మూడు సొసైటీల మధ్య క్లాష్ ఈ సినిమాలో ఉంటుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

నాది మిడిల్ క్లాస్ క్యారెక్టర్. సిబిఐ ఆఫీసర్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. మంచి చేయాలా? చెడు చేయాలా? అనే సంఘర్షణ మధ్య ఆ క్యారెక్టర్ ఉంటుంది. నా క్యారెక్టర్ లో చాలా షేడ్స్ వుంటాయి. శేఖర్ నా క్యారెక్టర్ ని చాలా అద్భుతంగా రాశారు. షటిల్ పెర్ఫార్మన్స్ కి మంచి స్కోప్ ఉండే క్యారెక్టర్. ఇందులో చాలా అద్భుతమైన ఇన్సిడెంట్స్ ఉంటాయి. అవన్నీ కూడా రియల్ లైఫ్ కి రిలేటెడ్ గా ఉంటాయి. ధనుష్ తన పాత్రలో ఒదిగిపోయాడు. అద్భుతంగా చేశాడు.

**శేఖర్ మీ ఇమేజ్ కి తగ్గట్టు స్క్రిప్ట్‌లో ఏమైనా మార్పులు చేశారా ?**

లేదండి. ఆయన ఏమనుకున్నారో అదే చేశారు. నేను కూడా ఎలాంటి మార్పులు అడగలేదు. మారిస్తే చెడిపోతుంది.

**మీ ఫ్యామిలీలో దాదాపుగా అందరూ శేఖర్ కమ్ములతో చేశారు కదా.. ఆయన స్టైల్ గురించి ముందుగా ఎవరినైనా అడిగారా?**

చైతన్యని అడిగాను. 'ఆయన వర్కింగ్ స్టైల్ చాలా బాగుంటుంది. మీరు సినిమా అంతా ఎంజాయ్ చేస్తారని' చెప్పాడు

**ఇప్పుడు వరకు మీరు చేసిన క్యారెక్టర్ అన్నిటిలో కుబేరలో క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉంటుందా ?**

ఈ సినిమా కథ డిఫరెంట్. నా బాడీ లాంగ్వేజ్, మాట తీరు, రియాక్షన్... అవన్నీ కూడా కొత్తగా ఉంటాయి. శేఖర్ కమ్ముల స్టైల్‌లో ఉంటాయి. సినిమాని దాదాపుగా రియల్ లొకేషన్స్ లోనే షూట్ చేశాం. తిరుపతి, ముంబై, గోవా, బ్యాంకాక్ ఇలా అన్ని బిగ్ రియల్ లొకేషన్స్ లో వర్క్ చేసాం.

**రష్మిక మందన క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

తన క్యారెక్టర్ చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. తను చాలా అద్భుతంగా చేసింది. సినిమా చూసి నువ్వే స్టార్ అని చెప్పాను. ఆ కథలో చాలా రిప్రెషన్ క్యారెక్టర్ అది.

# మాళవిక మోహనన్ "రాజా సాబ్"తో గ్రాండ్ ఎంట్రీ



బ్యూటిఫుల్ టాలెంటెడ్ హీరోయిన్ మాళవిక మోహనన్ రెబల్ స్టార్ ప్రభాస్ "రాజా సాబ్"తో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా టీజర్‌లో మాళవిక స్టన్నింగ్ లుక్స్, బ్యూటిఫుల్ అప్పీయరెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. "రాజా సాబ్" టీజర్‌కు మాళవిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

టీజర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటున్న నేపథ్యంలో మాళవిక మోహనన్ సోషల్ మీడియా ద్వారా స్పందించింది. "రాజా సాబ్" టీజర్ కు వస్తున్న రెస్పాన్స్‌తో హ్యాపీగా ఫీలవుతున్నట్లు ఆమె తెలిపింది. ప్రభాస్ ను ఫస్ట్ టైమ్ సెట్స్‌లో కలిసిన సందర్భాన్ని స్పెషల్ మూవ్ మెంట్ గా తాను ఫీలైనట్లు మాళవిక తెలిపింది. ప్రభాస్ ఎంతో గౌరవంగా, స్నేహంగా ఉంటారని, బాగా మాట్లాడతారని ఆమె పేర్కొంది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "రాజా సాబ్" సినిమాను టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్నారు. ఈ సినిమా డిసెంబర్ 5న హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం.. ఐదు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

# 'విరాటపాలెం : పీసీ మీనా రిపోర్టింగ్' అద్భుతమైన విజయం సాధించబోతోంది



'రెక్కీ' లాంటి సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ వెబ్ సిరీస్ తరువాత 'విరాటపాలెం : పీసీ మీనా రిపోర్టింగ్' అనే ఓ ఉత్కంఠ రేపే వెబ్ సిరీస్‌తో మేకర్లు రాబోతోన్నారు. కృష్ణ పోలూరు దర్శకత్వం వహించిన 'విరాటపాలెం : PC మీనా రిపోర్టింగ్' వెబ్ సిరీస్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా రాబోతోంది. అభిజ్ఞా వూతలూరు, చరణ్ లక్కరాజు నటించిన ఈ సిరీస్ జూన్ 27న జీ5లో మాత్రమే ప్రీమియర్ కానుంది. ఈ క్రమంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. 'విరాటపాలెం : పీసీ మీనా రిపోర్టింగ్' ట్రైలర్‌ను నవీన్ చంద్ర రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో.. నవీన్ చంద్ర మాట్లాడుతూ .. "విరాటపాలెం : పీసీ మీనా రిపోర్టింగ్' పోస్టర్ నాకు చాలా నచ్చింది. అభిజ్ఞ పోలీస్ ఆఫీసర్‌గా చాలా చక్కగా కనిపిస్తున్నారు. రెక్కీ నాకు చాలా ఇష్టమైన సిరీస్. ఆ డైరెక్టర్ మళ్లీ 'విరాటపాలెం : పీసీ మీనా రిపోర్టింగ్'తో రాబోతోన్నారు. అభిజ్ఞ, చరణ్ అద్భుతంగా నటించారనిపి స్తోంది. చాయ్ బిస్కెట్ నుంచి అభిజ్ఞ నాకు తెలుసు. ఆమె అద్భుతమైన నటి. దివ్య లాంటి రైటర్లకు మంచి గుర్తింపు రావాలి. ఈ సిరీస్‌లో నాకు కూడా ఛాన్స్ ఇస్తే బాగుండు. ఈ సిరీస్ అద్భుతమైన విజయం సాధిస్తుంది.

# తెలుగు సినిమా ప్రేక్షకులకి నమస్సులు



గత కొద్ది కాలంగా విష్ణు మంచు కథానాయకుడిగా నటించిన 'కన్నప్ప' చిత్రం మీద జరుగుతున్న దుష్ప్ర చారాన్ని చూసి సినిమాకి మాటల రచయితగా పనిచేసిన నా మనసుకి ఆవేదన కలిగి, కొన్ని విషయాలు మీతో చెప్పదల్చుకున్నాను. నా పేరు ఆకెళ్ళ శివప్రసాద్, బ్రాహ్మణుడిని. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ముకేష్ కుమార్ సింగ్ గారు కూడా ఉత్తర భారత దేశానికి చెందిన బ్రాహ్మణులు. టీవీ సీరియల్గా మహాభారతాన్ని అత్యద్భుతంగా తీసిన దర్శకులు. ఈ చిత్రంలో బ్రాహ్మణులని గానీ, ఏ ఇతర కులాల వారిని గానీ కించపరచలేదు. అలాగే ఇదివరకు కన్నప్ప చరిత్ర మీద వచ్చిన చిత్రాలలో కన్నడ కంఠీరవ శ్రీ రాజ కుమార్ గారు నటించిన 'శ్రీ కాళహస్తి మహత్యం', శ్రీ కృష్ణంరాజు గారు నటించిన 'భక్త కన్నప్ప' చిత్రాలలో గుడిలో ప్రధాన పూజారి మహదేవ శాస్త్రి పాత్రను (మొదటి చిత్రంలో శ్రీ ముదిగొండ లింగమూర్తి గారు, రెండవ దాంట్లో శ్రీ రావు గోపాల రావు గారు పోషించారు) గుడిలో దేవుడి నగలు తీసుకెళ్ళి తన ఉంపుడుగత్తెకు ఇచ్చినట్టుగా చూపించారు. కానీ కన్నప్ప చిత్రంలో కథానాయకుడిగా నటించడమే గాక, కథా రచన చేసిన శ్రీ విష్ణు మంచు గారు... ధూర్జటి 16వ శతాబ్దంలో రచించిన శ్రీ కాళహస్తి మహత్యం గ్రంథం ఆధారంగా, శ్రీ మోహన్ బాబు గారు పోషించిన మహదేవ శాస్త్రి పాత్రని మహా శివ భక్తుడి పాత్రగా చాలా ఉన్నతంగా తీర్చిదిద్దారు.

# సోలో బాయ్ ట్రైలర్ లాంచ్

సెవెన్ హిల్స్ బ్యానర్ పై వేణుదారి బేబీ నేహశ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా నటిస్తుండగా పసుపులేటి రమ్య, శ్వేత అవస్తి తనతో జంటగా నటించారు. పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, షఫీ, ఆర్కే మామ, భద్రం ఆనంద్ చక్రపాణి, సూర్య, ల్యాబ్ శరత్, అరుణ్ కుమార్, రజిని వర్మ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి



త్రిలోక్ సిద్దు సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా జుడా సంధ్య చిత్రానికి సంగీతం అందించారు. జులై4వ తేదీన వెండి ధరపై ప్రేక్షకులను పలకరించనున్న సందర్భంగా చిత్ర బృందం ట్రైలర్ విడుదల చేయడం జరిగింది. అయితే ఇటీవలే భారతదేశ రక్షణాదనం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌లో అమరుడైన తెలుగు జవాన్ మురళి నాయక్ తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మురళి నాయక్ తల్లిదండ్రులు మాట్లాడుతూ... "మేము ఎంతో పేద కుటుంబం నుండి వచ్చాము. మాకు ఉన్న ఒక్క కొడుకు దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించడం మాకు ఎంతో గౌరవంగా ఉంది.

# పెద్ది నుంచి రామ్ బుజ్జిగా దివ్యేందు శర్మ స్పెషల్ బర్త్ డే పోస్టర్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మీర్జాపూర్' సిరీస్ ఫేమ్, బాలీవుడ్ స్టార్ యాక్టర్ దివ్యేందు శర్మ కీలక పాత్ర చేస్తున్నారు. మేకర్స్ ఆయనకి బర్త్ డే విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో 'రామ్ బుజ్జి' అనే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నారు దివ్యేందు శర్మ. క్రికెట్ బంతిని ఎగరేస్తూ ఇంటెన్స్ లుక్‌లో కనిపించి దివ్యేందు శర్మ పోస్టర్ అదిరిపోయింది. దివ్యేందు శర్మను 'రామ్ బుజ్జి'గా పరిచియం చేసిన పోస్టర్ కి సోషల్ మీడియాలో ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. పెద్దిలో 'రామ్ బుజ్జి' క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుండబోతోంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన మ్యాసివ్ సెట్లో హై-ఆక్టేన్, హై బడ్జెట్‌తో ఓ భారీ ట్రైన్ యాక్షన్ ఎపిసోడ్ షూట్ చేస్తున్నారు. ఈ మైండ్-బ్లోయింగ్ యాక్షన్ సీక్వెన్స్ సినిమాలో మేజర్ హైలైట్‌గా వుండబోతోంది.




# సుహాస్, కీర్తి సురేష్ ఉప్పు కప్పురంబు ట్రైలర్ లాంచ్



భారతదేశపు అత్యంత ప్రియమైన వినోదాల గమ్యస్థానం, ప్రైమ్ వీడియో ఈరోజు తన రెండవ తెలుగు ఒరిజినల్ చిత్రము, నిరంకుశాధికార ప్రభుత్వము ద్వారా మరణించినవారి సంఖ్య పెరిగిపోయిన కారణముతో శ్మశానములో చోటు తక్కువ అయిన ఒక దక్షిణభారత పల్లెటూరులో చిత్రీకరించబడిన వ్యంగ్య హాస్యభరిత చిత్రము, ఉప్పు కప్పురంబు యొక్క ట్రెయిలర్‌ను విడుదల చేసింది. ఎల్లనార్ ఫిల్మ్స్ పై లి. బ్యానర్ పై రాధిక లావూ నిర్మించిన మరియు అని. ఐ.వి. శశి,, దర్శకత్వం వహించిన వసంత్ మరింగంటి రచించిన ఈ రాబోయే చిత్రములో సుహాస్ జాతీయ అవార్డు-గెలుచుకున్న నటి కీర్తి సురేష్ ప్రధానపాత్రలు పోషించగా, బాబు మోహన్, శత్రు, మరియు తాళ్ళూరి రామే శ్వరి ఇతర కీలక పాత్రలలో నటించారు. ఉప్పు కప్పురంబు చిత్రము భారతదేశము మరియు ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలు భూభాగాలలో జులై 4న ప్రైమ్ వీడియోపై ప్రీమియర్‌గా ప్రత్యేక ప్రసారానికి సిద్ధంగా ఉంది మరియు తెలుగు భాషలో మరియు హింది, తమిళం, మళయాళం కన్నడ భాషలలో డబ్బింగ్ ఇంగ్లీష్‌తో కలిపి 12 భాష లలో సబ్?టైటిల్స్‌తో ప్రసా రం అవు తుంది. 1990 ప్రారంభములో సెట్ చేయబడిన ఈ చిత్ర కథ, చిట్టి జయపురం అనే పల్లెటూరిలో ప్రారంభం అవుతుంది. ఈ పల్లె టూరు ఒక చిత్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటూ ఉంటుంది: ఈ ఊరిలో మరణించినవారిని పూడ్చి పెట్టటా నికి చోటు లేదు. కొత్తగా నియమించబడిన, ఆదర్శవంతురాలైన గ్రామాధికారి, అపూర్వ (కీర్తి సురేష్) పదవి చేపట్టినప్పుడు ఒక మహిళ అధికారములో ఉండడం జీర్ణించుకోలేని స్థానికులు ఆమెను అపహాస్యం చేస్తూ ఉంటారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044